వివాహం ఒక పరిచర్య సిరీస్

# శారీరక సంతృప్తి

## చేతి పుస్తకం

## వాల్యూమ్ 4

“కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగాచేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించి తినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి.ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.” (మత్తయి 28:19–20)

FDM.WORLD

Craig Caster

*Physical Fulfillment* in Telugu
Marriage Is a Ministry series, Volume 4 of 5

వివాహం ఒక పరిచర్య సిరీస్ నందు
*శారీరక సంతృప్తి.* నాలుగవ వాల్యూమ్.

**వివాహం ఒక పరిచర్య సిరీస్‌నందు ఉన్న ఇతర శీర్షికలు:**

*బలమైన పునాది* (వాల్యూమ్ 1)
*ప్రేమ అంటే ఏమిటి?* (వాల్యూమ్ 2)
*అసమాన అవసరాలు* (వాల్యూమ్ 3)
*దైవిక నాయకత్వం* (వాల్యూమ్ 5)
*నాయకుని మార్గదర్శి*

**FDM.World ద్వారా ఇతర చేతి పుస్తకములు**

*క్రిస్టియన్ ఫౌండేషన్ ట్రూత్స్: ఎ స్ట్రాంగ్ ఫౌండేషన్ ఫర్ ఎ డిసైపుల్,* క్రెయిగ్ కాస్టర్
*పేరెంటింగ్ ఈస్ మినిస్ట్రీ సిరీస్,* క్రెయిగ్ కాస్టర్
*అండర్ స్టాండింగ్ టీన్స్,* క్రెయిగ్ కాస్టర్

అన్ని **FDM.World** చేతి పుస్తకములు వ్యక్తిగత అధ్యయనం కోసం, చిన్న సమూహాల కోసం, శిష్యత్వ సాధనాలుగా మరియు కౌన్సెలింగ్‌లో సిఫార్సు చేయబడ్డాయి.

దయచేసి గమనించండి: ఆరంభ చేతి పుస్తకముల నుండి అన్ని ఖాళీ పేజీలు తీసివేయబడ్డాయి.
ఈ కారణంగా కొన్ని పేజీ సంఖ్యలు దాటవేయబడవచ్చు.

# శారీరక సంతృప్తి

## వివాహం ఒక పరిచర్య సిరీస్

వాల్యూమ్ 4

### క్రెయిగ్ కాస్టర్

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను. (మత్తయి 28:19-20)

FAMILY
DISCIPLESHIP
MINISTRIES

Phone: (619) 590-1901
Email: info@FDM.world
Websites: www.FDM.world

*Physical Fulfillment*, Marriage Is a Ministry Workbook, Volume 4, by Craig Caster
ISBN 978-1-7331045-3-1
Print and Electronic Version Copyright © 2019 by Craig Caster. All rights reserved.
09012020 revision

Unless otherwise noted, all Scripture quotations are taken from the New King James Version®. Copyright © 1982 by Thomas Nelson. Used by permission. All rights reserved.

Scripture quotations marked ESV are taken from The ESV® Bible (The Holy Bible, English Standard Version®). ESV® Text Edition: 2016. Copyright © 2001 by Crossway, a publishing ministry of Good News Publishers. The ESV® text has been reproduced in cooperation with and by permission of Good News Publishers. Unauthorized reproduction of this publication is prohibited. All rights reserved.

Scripture quotations marked HCSB are taken from the Holman Christian Standard Bible®. Copyright © 1999, 2000, 2002, 2003, 2009 by Holman Bible Publishers. Used with permission by Holman Bible Publishers, Nashville, Tennessee. All rights reserved.

Scripture quotations marked NASB are taken from the NEW AMERICAN STANDARD BIBLE®, Copyright © 1960, 1962, 1963, 1968, 1971, 1972, 1973, 1975, 1977, 1995 by The Lockman Foundation. Used by permission. Scripture quotations marked NIV are taken from THE HOLY BIBLE, NEW INTERNATIONAL VERSION®, NIV® Copyright © 1973, 1978, 1984, 2011 by Biblica, Inc.® Used by permission. All rights reserved worldwide.

Without limiting the rights under copyright reserved above, no part of this publication—whether in printed or e-book format, or any other published derivation—may be reproduced, stored in or introduced into a retrieval system, or transmitted, in any form or by any means (electronic, mechanical, photocopying, recording, or otherwise), without the prior written permission.

# విషయ సూచిక


ముందుమాట .......... Vi

పరిచయం .......... Vii

పాఠం 1: సెక్స్ (లైంగిక సంభోగం) అనే బహుమతి .......... 1

పాఠం 2: బైబిలుకు విరుద్ధమైన సాధారణ దృక్పథాలు .......... 5

పాఠం 3: ఒక బహుమతి, ఆయుధం కాదు .......... 12

పాఠం 4: ఒకరియందు ఒకరు ఆనందించుట .......... 18

పాఠం 5: ఒక గొప్ప లైంగిక సంబంధ జీవితం .......... 23

అనుబంధం వనరులు .......... 28

అనుబంధం M – సాధారణ అడ్డుబండలు .......... 29

అనుబంధం N – పురుషులకు వివాహంలో శారీరక సాన్నిహిత్యం .......... 34

అనుబంధం O – సాధారణ అడ్డుబండలు .......... 38

అనుబంధం P – నమ్మకము మరియు క్షమాపణ .......... 44

అనుబంధం R – నిఘంటువు .......... 61

రచయిత గురించి .......... 67

కుటుంబ శిష్యత్వపు పరిచర్యల గురించి .......... 68

# ముందుమాట

మనం వివాహం అని పిలుస్తున్న వ్యవస్థను దేవుడు సృష్టించాడు మరియు నేడు దాని మీద తీవ్రమైన దాడి జరుగుతుంది. ఈ ప్రకటన మీకు వింతగా అనిపించవచ్చు, అయితే చాలా అర్థవంతమైన ప్రతికూల ప్రభావాలు భార్యాభర్తల మధ్య సంబందాల నుండి ఉద్భవిస్తాయి. ఒక జంట వివాహం చేసుకున్న తరువాత, ప్రతీ భాగస్వామి వారి స్వంత అవసరాలు మరియు కోరికలు తీర్చుకోడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. సమయం గడిచేకొద్దీ, సమస్యలు పరిష్కరించబడకుండా ఉంటాయి మరియు నిరాశ, చిరాకు మరియు కోపం వారిని బాధిస్తాయి, తద్వారా ఇది పగ మరియు ప్రతీకారానికి దారి తీస్తుంది. ఇద్దరు వ్యక్తులు మంచి ఆశయాలతో, మంచి ఉద్దేశాలతో వివాహ జీవితంలోనికి ప్రవేశించినప్పుడు, చాలా వివాహాలు ఎందుకు విఫలమవుతున్నాయి? ప్రత్యామ్నాయంగా, అనేక మంది దంపతుల జంటలు అసంపూర్ణ సంబంధాలతో ఎందుకు స్థిరపడుతున్నారు?

ఈ పుస్తకం దేవునికి మరియు ప్రతి దాంపత్య జంట, వివాహంలో దేవుడు ఉద్దేశించిన ఆశీర్వాదాలను అనుభవించాలనే దేవుని అభిలాషకు అంకితం చేయబడింది. ఇద్దరు వ్యక్తులు దేవుని నియమాలపై ఎటువంటి శిక్షణ లేకుండా భార్యాభర్తలుగా ఏకమైనప్పుడు మరియు తరచుగా వారి గతంలో ఎటువంటి దైవిక ఉదాహరణలు లేనప్పుడు, వారు ఒకరినొకరు సంరక్షించుకోవడం నిజంగా అజ్ఞానంగా ఉంటారు. వారు ఈ సవాలుకు జోడించే గత గాయాలను మరియు భావోద్వేగ శూన్యతలను తీసుకు రావచ్చు. ఈ సాధనం ద్వారా, దేవుడు తప్పనిసరిగా అనుసరించాల్సిన చర్చించలేని సత్యాలను వెల్లడి చేస్తున్నాడు, లేదా దాని ఫలితం నిరుత్సాహంగానూ మరియు నిస్పృహనూ ఉంటుంది. సంక్షిప్తంగా, చాలా బాధ.

క్రైస్తవుల మధ్య అనేక వివాహాలు విడాకులతో ముగుస్తున్నాయని గణాంకాలు సూచిస్తున్నాయి. దేవుని పిల్లలుగా మరియు ఆయన వాగ్దానాలన్నింటికీ వారసులుగా, విశ్వాసులు ఎందుకు విఫలమవుతున్నారు? సమస్య సమాచారం లేకపోవడం, బైబిలు నియమాలలో శిక్షణ లేకపోవడం. విచారకరంగా, అనేక మంది ని నాశనం మార్గంలోనికి నెట్టివేస్తున్న ఆటుపోట్లను మార్చడానికి సంఘం ప్రస్తుతం ఈ విషయంలో తగినంత కృషి చేయడం లేదు. వివాహిత జంటలకు దేవుని సత్యంలో ఇతరుల చేత శిక్షణ పొందియుండడానికి సరియైన బైబిలు బోధ చాలా అవసరం. విశ్వాసులు దేవుడు కోరుఉన్న దానిని నేర్చుకుని, క్రీస్తు శిష్యులుగా ఆయనను వెంబడించాలాని నిర్ణయించుకున్నప్పుడు, వారు ఎటువంటి సమస్యనైనా అధిగమించగలిగే కృపను మరియు శక్తిని పొందుకుంటారు.

దేవుడు మన తరపున తనను తాను బలంగా ప్రత్యక్ష పరచుకోవాలని కోరుకుంటున్నాడు మరియు మన వివాహాలలో మనం ఆయనను మహిమపరచాలాని కోరుకుంటున్నాడు. అయితే మనం కూడా అదే విధంగా కోరుకోవాలి. వివాహం అనేది దేవునికి చాలా ప్రాముఖ్యమైనదని మనకు తెలుసు, అయినప్పటికీ అనేక మంది క్రైస్తవులు వివాహం అయిన పది సంవత్సరాల తరువాత కూడా ఇతరులకు బోధించుటకు వారు అయోగ్యులమని భావిస్తూ ఉంటారు. పదేళ్లపాటు ఉద్యోగం చేసిన వ్యక్తిని తీసుకోండి. మరొకరికి శిక్షణ ఇవ్వడానికి వారు చాలా ఆత్మవిశ్వాసంతో ఉంటారు. మరియు మన వృత్తుల కంటే మన జీవిత భాగస్వామిని మనం ఏ విధంగా సంరక్షిస్తున్నాము అనే దాని గురించి దేవుడు చాలా ఎక్కువ శ్రద్ధ వహిస్తాడు.

మీరు ప్రార్థనాపూర్వకంగా, భార్యాభర్తలుగా ఈ వరుస అంశాలను పూర్తి చేస్తూ ఉండగా, దేవుడు మీ పట్ల తన ఉద్దేశాన్ని వెల్లడి చేస్తాడు. సమాచారం అంతా బైబిలు సత్యం మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. చేతి పుస్తకాలు మీకు లేఖనాలతో మార్గనిర్దేశం చేస్తాయి మరియు మీరు నేర్చుకుంటున్న సూత్రాలను అమలు చేయడంలో మీకు సహాయపడటానికి మీకు ఆచరణాత్మక దృష్టాంతాలను అందిస్తాయి. ఈ వరుస అంశాలు, ఇతరులను శిష్యులుగా సిద్ధపరచడానికి ఒక సాధనంగా కూడా ఉద్దేశించబడ్డాయి. దేవుడు మీ జీవితాన్ని అద్భుతమైన రీతిలో మార్చడం ద్వారా మీ కళ్ళు తెరిచినప్పుడు, ఆనేకమంది ఇతరులకు కూడా ఈ సహాయం అవసరమని మీరు చూస్తారు.

> ప్రభువైన దేవా, నీ వాక్యం ద్వారా నీ హృదయాన్ని మరియు నీ చిత్తాన్ని మాకు వెల్లడించినందుకు ధన్యవాదాలు. దయచేసి ఈ పుస్తకాన్ని చదివే వారిని ఆశీర్వదించండి. ఈ సూత్రాలను స్పష్టం చేయండి. వారిని గాయపరచిన వారిని క్షమించేందుకు వినయపూర్వకమైన హృదయాలను మరియు వారు బాధపెట్టిన వారి నుండి క్షమాపణ అడగాలనే కోరికను వారికి ఇవ్వండి. దేవా, నిన్ను వెంబడించుటకు ఇష్టపడే వారి వివాహాలలోనూ మరియు వాటి ద్వారానూ నీకు మహిమ కలుగునుగాక. ఆమెన్.

# పరిచయం

ఈ చేతిపుస్తకం మిమ్ములను శిష్యత్వపు మార్గంలోనికి తీసుకురావడానికి రూపొందించబడింది, అంటే దేవుని యొక్క నియమాలలో నడవడం. నడవడం వంటి పదాలను మనం ఉపయోగించినప్పుడు, ఈ నియమాల ప్రకారం జీవించడం నడక నేర్చుకోవడం వంటి ప్రాథమికమైనదని మీరు అర్థం చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మన చేతి పుస్తకం యొక్క లక్ష్యాలు:

1. దేవుడు వివాహానికి సూత్రాలను ఉంచాడని మీకు చూపించడం,
2. ఈ సూత్రాలను అన్వయింప చెయ్యడానికి, సాధనాలు మరియు అన్వయాలతో మిమ్ములను సన్నద్ధం చేయడానికి,
3. దేవునికి విధేయత చూపడం ద్వారా వచ్చే క్షమాపణ, స్వస్థత మరియు ఐక్యతలోనికి మీ వివాహాన్ని మరియు కుటుంబాన్ని నడిపించడం.

క్రీస్తు శరీరం యొక్క ముఖ్యమైన విభాగాలలో, అవగాహన కల్పించడంలో కుటుంబ శిష్యత్వం పరిచర్యలు సహాయపడడానికి ఉన్నాయి. ఇతరులను శిష్యులుగా చేయడంలో వైఫల్యం అనేది నేటి వివాహాలలో వైఫల్య గణాంకాలకు నేరుగా సంబంధించినదిగా ఉంది. మరియు ఇది మనకు ఏ విధంగా తెలుసు? ఈ రోజు నిరూపితమైన గణాంకాలలో మనం చూసిన, అనుభవించిన మరియు కనుగొన్న వాటి ద్వారా తెలుసుకున్నాము.

## ప్రక్రియ

ఈ అధ్యయనం ఐదు వాల్యూమ్‌లుగా విభజించబడింది. వాల్యూమ్ 1 తో ప్రారంభించి, ప్రతి వాల్యూమ్‌ని క్రమంలో కొనసాగించండి. మీ ఆసక్తిని రేకెత్తించే వాల్యూమ్‌కి లేదా విభాగానికి మీరు దాటివెళ్ళేలా మీరు శోధించబడవచ్చు. అయితే అటువంటి సూచన చెయ్యబడలేదు, ఎందుకంటే ప్రతి వాల్యుమ్ మరియు పాఠం ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు, మీరు పురుషుడు లేదా స్త్రీ యొక్క సాహచర్య అవసరాల మీద పట్టు సాధించాలనుకోవచ్చు, అయితే మీరు మీ జీవిత భాగస్వామి అవసరాలను దైవిక మార్గంలో సరిగ్గా తీర్చడానికి ముందు తప్పనిసరిగా నేర్చుకోవలసిన బైబిలు సూత్రాలు ఉన్నాయి. ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఒక పాఠాన్ని పూర్తి చేయడానికి కృషి చేయండి. పట్టుదలతో రోజువారీ అధ్యయనాన్ని నిర్మించడం ఆత్మీయ విజయానికి కీలకం.

ఈ సూత్రాలు ప్రయత్నించబడ్డాయి మరియు విజయవంతం అని నిరూపించబడ్డాయి. వాటిని నా స్వంత వివాహంలోనూ మరియు అనేక ఆలోచనలు మరియు వివాహ తరగతులలోనూ లెక్కలేనంత మంది మనుష్యుల జీవితాల ద్వారా అనుభవించాను. ఇది "వివాహానికి ఐదు సులభమైన దశలు" అనే చేతిపుస్తకం కాదు అని దయచేసి అర్థం చేసుకోండి. బైబిలుపరమైన శిష్యత్వం అనేది సవాలుతో కూడిన కార్యం. మరియు మీరు మీ వైఖరులు మరియు ప్రవర్తనలలో కొన్నింటిని మార్చుకుంటూ ఉండగా, దేవుని చిత్తానికి మీ సమర్పణను కోరుతుంది. ఈ ప్రక్రియకు మీ సమర్పణ, త్యాగం మరియు వినయం అవసరం.

## ప్రతి దినాన్ని ప్రారంభించడం

- మీ రోజువారీ అధ్యయనాన్ని మీ దేవునితో గడిపిన సమయంగా చూడండి మరియు ఆయన తన వాక్యం ద్వారా మీతో మాట్లాడాలని ఆశించండి.
- మీరు ఏ విభాగంలో మార్పు చెందాలి మరియు మీరు నేర్చుకుంటున్న వాటిని అన్వయించుకోవడానికి మీకు తగిన శక్తిని ఇవ్వమని దేవుడిని అడుగుతూ, ప్రతి రోజును ప్రార్థనతో ప్రారంభించండి.
- ఆలోచనా విధానం గల మనస్తత్వాన్ని కలిగి ఉండండి. ఈ పుస్తకాన్ని పూర్తి చేశామని చెప్పడానికి తొందర పడకండి. మీతో మాట్లాడటానికి దేవునికి సమయం ఇవ్వండి మరియు మీరు నేర్చుకున్న వాటిని ధ్యానించండి.

## గమనించవలసిన సంగతులు

- ఈ అధ్యయనం ఒక నూతన ప్రాధాన్యత గలది, మరియు ఇందుకు అంకిత భావం గల సమయం అవసరం. పాఠాలు రోజువారీ ప్రాతిపదికన పూర్తిచేయాలి. మీరు ఒక రోజును కోల్పోయినట్లయితే, దానిని దాటవేయవద్దు, అయితే అన్ని పాఠాలను క్రమంగా పూర్తి చేయడానికి కృషి చేయండి.

- వివాహము దేవునికి ముఖ్యమైనదని లేఖనము స్పష్టంగా చెపుతుంది. మీరు పాఠాలను పూర్తి చేయడంలో ఇబ్బంది పడుతున్నట్లయితే, మీ ప్రాధాన్యతలు మరియు ఇతర పనులను గురించి ప్రార్థించండి. అవసరమైతే
- ప్రార్థన కోసం జవాబుదారీ భాగస్వామి సహాయాన్ని తీసుకోండి. ఈ ప్రయత్నంలో మీ జీవిత భాగస్వామి ముఖ్యమైనవారు అని జ్ఞాపకం ఉంచుకోండి. కలిసిగా గానీ లేదా విడిగా గానీ అధ్యయనం చేయండి.
- అయితే మీరు నేర్చుకున్న వాటిని ఎల్లప్పుడూ చర్చిస్తూ ఉండండి మరియు అవసరమైన ఏవైనా మార్పులను అమలు చేయడానికి ప్రార్థనాపూర్వకంగా సమర్పించుకొని ఉండండి.
- పాఠాలలో అందించబడిన మొత్తం సమాచారంలో మార్పు ఉండవచ్చు. మీరు ప్రతిదానిని పూర్తి చేసిన తరువాత, దేవునితో మీ సమయాన్ని ప్రణాళిక చేసుకోవడానికి మరియు దాని నుండి ఎక్కువ ప్రయోజనం పొందడానికి తదుపరి పాఠం కోసం ఎదురు చూడండి.
- . చేతి పుస్తకంలోని ప్రశ్నలకు సమాధానమివ్వడానికి మరియు మీ ఆలోచనలు మరియు ప్రార్థనలను నమోదు చేయడానికి చోటు ఇవ్వబడింది. మీరు ఈ చేతి పుస్తకమును డౌన్లోడ్ చేసి, ప్రింట్ చేసి ఉంటే, మీరు దీనిని మూడు-రింగుల బైండింగ్ లో ఉంచాలనీ మరియు వ్యక్తిగత దినచర్య మరియు వివరణ కోసం అదనపు కాగితాన్ని చేర్చాలనీ మేము సూచిస్తున్నాము.

### లోతుగా తవ్వండి

ఈ విభాగం బోధించే అంశానికి సంబంధించిన లేఖనాలను చదవడానికి ఒక అవకాశాన్ని సూచిస్తుంది. బైబిలుతో మరియు వివాహానికి సంబంధించిన బైబిలు పరమైన సూత్రాలతో మరియు జీవిత భాగస్వామిగా మీ నుండి దేవుడు ఏమి ఆశిస్తున్నాడో అన్నవాటితో మీకు మరింత పరిచయం ఏర్పడుతుంది.

**వాస్తవ అంశం**

ఇలాంటి పెట్టెలు బైబిలు నుండి పదాలు లేదా పదబంధాల నిర్వచనాలను అందిస్తాయి. మేము సుప్రసిద్ధమైన, వేదాంత పరంగా మంచి బైబిలు నిఘంటువులను మరియు స్పష్టత కోసం వ్యాఖ్యానాలను ఉపయోగించడానికి గొప్ప జాగ్రత్త తీసుకున్నాము, సాధ్యమైనమేర రిఫరెన్సులు ఇచ్చాము. వీటిలో చాలా నిర్వచనాలు అనుబంధం R పదకోశంలో కనిపిస్తాయి.

### స్వీయ పరీక్ష

మీరు బైబిలు సూత్రాలను అధ్యయనం చేస్తున్నప్పుడు, స్వీయ-పరిశీలన కోసం మరియు వ్యక్తిగత మెరుగుదలకు అవసరమయ్యే రంగాలను కనుగొనుటకు ఈ విభాగం సమయాన్ని ఇస్తుంది. ఆ మార్పులు చేయడానికి బలం మరియు జ్ఞానం కోసం, అంతర్దృష్టి, ఒప్పుకోలులను, మరియు ప్రార్థనలను ఒక జాబితా చేయడానికి స్థలం కేటాయించబడింది. శిష్యత్వం ప్రక్రియ యొక్క ఒక అంశం, వ్యక్తిగత జవాబుదారీతనం. మీరు మీ జీవిత భాగస్వామికి లేదా పిల్లలకు వ్యతిరేకంగా పాపం చేసినట్లు దేవుడు వెల్లడించినట్లయితే, మీ పాపాన్ని వారితో ఒప్పుకుని, క్షమించమని వారిని అడగండి. అలా చేయాలనీ వ్రాసుకోనప్పటికీ, దీనిని క్రమం తప్పకుండా సాధన చేయండి.

### కార్యాచరణ ప్రణాళిక

మీరు బైబిలు సూత్రాలను అధ్యయనం చేసిన తరువాత, కార్యాచరణ చేయాలని మరియు మీరు నేర్చుకున్న వాటిని మీ వివాహంలో అన్వయించమని సవాలు చేస్తుంది. నిజమైన శిష్యులుగా ఉండాలంటే మనం జ్ఞానంతో ఎదగాలని దేవుడు కోరుకోవడం మాత్రమే కాదు, మనం వాటి ప్రకారం జీవించాలాని కూడా ఆయన కోరుతున్నాడని మనం అర్థం చేసుకోవాలి.

### అనుబంధ వనరులు

దయచేసి చేతిపుస్తకం చివరిలో ఉన్న అనుబంధాల యొక్క ప్రయోజనాన్ని పొందండి. అవి మీ ఎదుగుదల కోసం అక్కడ పొందుపరచబడిఉన్నాయి మరియు మేము వాటిని చేతిపుస్తకం అంతటా సూచిస్తున్నాము. మీరు ఈ అద్భుతమైన ప్రయాణాన్ని ప్రారంభించే ముందు, దయచేసి అనుబంధం A: సమర్పణ పత్రాన్ని పూరించండి.

### నాయకుని మార్గదర్శి

నాయకుని మార్గదర్శి, (FDM.World) లో ఉచిత పరిచర్యలు డౌన్‌లోడ్‌ల క్రింద అందుబాటులో ఉంది. మా వెబ్‌సైట్‌లోని అన్ని ముఖ్యమైన సంగతులు శిష్యత్వం మీద దృష్టిని నిలుపుతాయి. మరియు ఉచితంగా అందిస్తాయి.

# పాఠము 1

# సెక్స్ (లైంగిక సంభోగం) అనే బహుమతి

మనం భూమి అని పిలుస్తున్న ఈ గ్రహాన్ని, దాని నివాసులన్నిటితో పాటుగా పూర్తిగా దేవుడు సృష్టించాడు. దేవుని అద్భుతమైన సృష్టిలో, ఆయన అత్యంత ప్రశస్త సంపద మానవజాతి. దీనిని నిరూపించుటకు, మనము ఆయనతో నిత్యము జీవించగలిగేలా పాపము నుండి మనలను విమోచించుటకు యేసుక్రీస్తులో మానవ జాతిలోనికి దేవుడు తనను తాను అమర్చుకున్నాడు. కీర్తన 139:14లో, మానవులు “భయంతోనూ మరియు అద్భుతంగానూ సృష్టించబడ్డారు” అని బైబిలు చెపుతుంది, ఇది దేవుడు మన కోసం ఉద్దేశించిన ప్రతీ వివరాన్ని కలిగి ఉంది. ఆయన అత్యంత ముఖ్యమైన ఆశీర్వాదాలలో ఒకటి ఆనందాన్ని అనుభవించే సామర్థ్యం మరియు దాని యొక్క చాలా ముఖ్యమైన అంశం లైంగిక ఆనందం.

దేవుడు మన ఆనందం కోసం శృంగారాన్ని సృష్టించినట్లయితే, ఇది ఎందుకు వివాదాస్పద అంశం మరియు గొప్ప చెడుకు మూలం అయింది? దేవుడు తప్పులు చేయడు కాబట్టి, దాని యెడల సరియైన అవగాహన లేకపోవడం లేదా దాని యొక్క దుర్వినియోగం వలన ఇది మానవజాతి సమస్య అయింది.

మనము సాధారణంగా ప్రార్థనతో మన అధ్యాయాలను ముగిస్తాము, అయితే ఈ అంశం యొక్క సంక్లిష్టత కారణంగా, ఈసారి ప్రార్థనతో మొదలుపెడదాము:

> తండ్రీ, సెక్స్ అనే బహుమతి కోసం వందనాలు. అటువంటి ఉత్తేజభరితమైన ఆనందాన్ని అనుభవించే విధంగా మా శరీరాలను సృష్టించినందుకు వందనాలు. దయచేసి నీవు రూపొందించిన లైంగిక అనుభవం యొక్క అర్థాన్ని మాకు తెలియచెయ్యండి. మరియు ప్రభువా, నీవు ఉద్దేశించని విధంగా లైంగిక ఆనందాన్ని, మేము ఈ ప్రాపంచిక దృష్టికోణంతో చూచుటకు అనుమతించినందుకు మమ్ములను క్షమించు. దేవా, నీవు మా హృదయాలను మార్చాలని, ప్రేమ మరియు విశ్వాసాన్ని తీసుకురావాలని మరియు మా వైఖరి మరియు ప్రవర్తనను మార్చుకోవాలనే కోరికను మరియు సంకల్పాన్ని మాకు ఇవ్వాలని నేను ప్రార్థిస్తున్నాను. లైంగికతను నీవు ఇచ్చిన బహుమతిగా చూడడానికి మరియు నీ రూపకల్పన ప్రకారం దాన్ని ఉపయోగించుటకు మాకు సహాయం చెయ్యి. మాకు జ్ఞానాన్ని ఇవ్వడానికి దేవుని వాక్యాన్ని మరియు పరిశుద్ధాత్మను ఉపయోగించు మరియు మేము చెప్పే మరియు చేసే అన్నిటిలో నిన్ను మహిమపరచడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మమ్మల్ని మార్చు. యేసు నామములో ప్రార్థిస్తున్నాము. ఆమెన్.

సెక్స్ పట్ల దేవుని రూపకల్పనపై బైబిలు స్పష్టంగా ఉంది. మన ప్రయోజనాల కోసం, మేము సమాచారాన్ని మూడు ప్రత్యేకమైన ఆలోచనా పంక్తులుగా ఏర్పాటు చేసాము. లైంగికతను దేవుని దృక్పథంలో వీక్షించే వరకు, మనం ఈ విషయాన్ని పదే పదే మరియు నిరంతరం ధ్యానించాలి.

## బైబిలుపరమైన నియమం 1: సెక్స్ (లైంగిక సంభోగం) మరియు ఏక శరీరము

లైంగిక పరమైన ఐక్యత కోసం దేవుని మొదటి ఉద్దేశం, స్త్రీ మరియు పురుషుని యొక్క శరీరాత్మలను ఒకటిగా బంధించడం.

> కాబట్టి పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు (ఆది 2:24).
>
> లేక, వేశ్యతో కలిసికొనువాడు దానితో ఏక దేహమై యున్నాడని మీరెరుగరా? (1 కొరింథీ 6:16).

వివాహంలో లైంగిక చర్య జరగాలని దేవుడు ఉద్దేశించాడని మనం ఆదికాండము నుండి చూడవచ్చు. కొరింథీలోని వచనం ఈ కలయిక యొక్క దుర్వినియోగాన్ని చూపిస్తుంది, అయినప్పటికీ ఫలితం ఏకం కావడం అంటే ఒకే శరీరంగా మారడం అని గమనించండి, లోకం నేడు దేవుని ఉద్దేశం నుండి చాలా దూరంగా ఉంది మరియు లైంగిక సంబంధం యెడల ఆయన చిత్తాన్ని మరింత ఉల్లంఘిస్తుంది.

ఒక బైబిలు నిఘంటువు ఈ క్రింది విధంగా చెపుతుంది:

ఒక శరీరం – మొత్తం వ్యక్తి యొక్క ఉద్దేశం, భౌతిక మరియు జీవిత ఐక్యతను కలిగి ఉంటుంది: ఉద్దేశం, దీని ద్వారా, దేవుడు రూపొందించిన, సమతుల్య జీవితంలో ఇద్దరు ఏకం అవుతారు. వారు ఒకరి బలాలు మరియు బలహీనతలను మరొకరు సమతుల్యం చేసుకుంటారు. లైంగికంగా, వారి సంతానంలో ప్రతిబింబింబించేలా ఇద్దరూ భౌతికంగా "ఒకే శరీరం" అవుతారు. "ఒక శరీరము" అన్న సంబంధము యొక్క దేవుని ఆదర్శవంతమైన ప్రత్యేకత, స్వలింగసంపర్కం, బహుభార్యత్వం, వ్యభిచారం, వివాహానికి ముందు శృంగారం, ఉంపుడుగత్తెలు, అక్రమ సంభోగం, మృగత్వం, మతపరమైన వ్యభిచారం. వంటి ఏ ఇతర సంబంధాన్ని అనుమతించదు. [1]

మనము వ్యక్తిగత లైంగిక ఆనందాన్ని కూడా అనుమతించము. మనము మన హృదయాలతో దేవుని రూపకల్పనను స్వీకరించాలి. స్త్రీ పురుషుల మధ్య వివాహాన్ని ఏకశరీరంగా ఉండేలా చేశాడు.

## బైబిలుపరమైన నియమం 2: లైంగికత మరియు సంతానోత్పత్తి

లైంగిక సంభోగం పిల్లలను కనటానికి లేదా జనాభాను పెంచడానికి రూపొందించబడింది, దీనిని సంతానోత్పత్తి అంటారు.

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి, సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది 1:27–28).

ఒక వివాహంలో పిల్లలను కనడంలో విఫలమవడం పాపం కానప్పటికీ, దేవుడు మానవాళిని ఈ గ్రహం మీద జనాభాగా విస్తరించుటకు రూపొందించాడు. మన తలపై వెంట్రుకలు లెక్కించబడ్డాయని (లూకా 12:7), ప్రతి వ్యక్తి దేవుని ముందస్తు జ్ఞానంతో జన్మించాడని మరియు ప్రతి ఒక్కరూ ఆయనకు విలువైనవారని వాక్యం చెపుతుంది. ఆయన ప్రతి వ్యక్తి యొక్క పుట్టుక, జీవితం మరియు రక్షణపై వ్యక్తిగతంగా ఆసక్తి కలిగి ఉంటాడు.

"ఫలించి అభివృద్ధి చెందండి" (ఆది 9:1,7, 17:20; 28:3; 35:11; 48:4). ఈ ఇతివృత్తం ఆదికాండము అంతటా దైవిక ఆశీర్వాదంతో కలిసి పునరావృతమవుతుంది మరియు నమ్మకమైన పిల్లలను పెంచడం మానవజాతి కోసం దేవుని సృష్టి ప్రణాళికలో ఒక భాగమని బైబిలు దృష్టికోణానికి ఆధారం. భూమి అంతా తనను ఎరిగిన వారితో మరియు దానిని లోపరచికొని మరియు ఆధిపత్యం కలిగి ఉండి ఆయన ఉప-ప్రతినిధులుగా లేదా ప్రతినిధులుగా తెలివిగా సేవ చేసేవారితో నిండి ఉండాలి అన్నది దేవుని సృష్టి ప్రణాళిక. [2]

వివాహ ప్రమేయం లేకుండా పిల్లలను కనడం మరియు పెంచడం వంటి ప్రత్యామ్నాయ జీవనశైలితో మన సమాజం దేవుని ప్రణాళికను దాటిపోయింది.

### లోతుగా తవ్వండి

పిల్లలను కలిగిఉండడం గురించి దేవుడు చెప్పేది వివరించండి.

> కుమారులు (పిల్లలు) యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము,
> గర్భఫలము అయన యిచ్చు బహుమానమే.
> యవ్వనకాలమందు పుట్టిన కుమారులు బలవంతుని చేతిలోని
> బాణముల వంటివారు, వారితో తన అంబులపొదిని
> నింపుకొనినవాడు ధన్యుడు;

అట్టివాడు సిగ్గుపడక గుమ్మములో
తమ విరోధులతో వాదించుదురు (కీర్తనలు 127:3–5).

ఏశావు కన్నులెత్తి ఆ స్త్రీలను పిల్లలను చూచి వీరు నీకేమీ కావలెనని అడిగినందుకు
అతడు వీరు దేవుడు నీ సేవకునికి దయచేసిన పిల్లలే అని చెప్పెను (అది 33:5).

నీ గర్భఫలము నీ భూఫలము నీ పశువుల మందలు నీ దుక్కిటెద్దులు
నీ గొర్రె మేకల మందలు దీవించబడును (ద్వితీ 28:4).

**బైబిలుపరమైన నియమం 3: సెక్స్ (లైంగిక సంభోగం) మరియు ఆనందము**

వివాహంలో లైంగిక కార్యకలాపాలు సంపూర్ణ ఆనందం లేదా వినోదం కోసం ఆమోదయోగ్యమైనవి.

భర్త తన భార్యతో మాత్రమే లైంగికంగా సంతృప్తి చెందాలని ఈ క్రింది వాక్యంలో చాలా స్పష్టంగా ఉంది. మీరు చదువుతున్నప్పుడు, ఉపయోగించిన ప్రత్యేక పదాలు మరియు పదబంధాలను ధ్యానించండి.

నీ ఊట దీవెన నొందును, నీ యవనకాలపు
భార్యయందు సంతోషింపుము.
ఆమె అతి ప్రియమైన లేడి, అందమైన దుప్పి,
ఆమె రొమ్ముల వలన నీవు ఎల్లప్పుడూ
తృప్తినొందుచుండుము.
ఆమె ప్రేమచేత నిత్యము
బద్ధుడవై యుండుము (సామెతలు 5:18–19).

తృప్తి చెందడం మరియు పరవసించడం (లేదా మత్తు) అనే పదాలు సంతృప్తికరమైన మరియు ఫలవంతమైన లైంగిక జీవితాన్ని సూచిస్తాయి, ఇది గొప్ప ఆనందం యొక్క కలయిక. లైంగికత వాంఛనీయమైనది మరియు మత్తు కలిగించేది అని మనమందరం అర్థం చేసుకున్నాము, అయితే అది త్వరగా ఆశీర్వాదం నుండి అపరాధ ఆనందంగా మారుటకు అవకాశం వుంది.

కొంతమంది లైంగిక వ్యసనపరులు. ఇంటర్నెట్ పరిచయంతో, అశ్లీలత, విభజన మరియు వక్రబుద్ధి వంటి క్రొత్త కోణాలకు చేరుకుంది.

**వాస్తవ అంశం**

తృప్తి చెందుట – *రావహ్* (హెబ్రీ) అన్నది ఒకరికి కడుపు నిండుగా నీళ్లు ఇచ్చుట, తడుపుట అనే క్రియాపదానికి అర్థం. ఒకరికి అక్షరాలా మరియు సాదృశ్యంగా నీళ్లు ఇవ్వడము (సామెతలు 36:8; 65:10). అంటే కావలసి నంత తృప్తిగా త్రాగుటకు ఇచ్చుట (సామెతలు 5:19; 7:18).[3]

పరవసించుట – *సాగహ్* (హీబ్రూ) ఉగిసలాడుట, మెలికలు తిరుగుట, లేక తాగి తూగుటను సూచించుటకు, యెషయా ప్రవక్త ఉపయోగించిన క్రియాపదం (యెషయా 28:7). కొన్ని సమయాలలో ఇది ద్రాక్షారసము లేక సారా వలన వచ్చే మత్తు మాత్రమే కాదు గాని ప్రేమ వలన కూడా మత్తు ఏర్పడుతుందని సూచిస్తుంది (సామెతలు 5:19–20).[4]

మానవాళికి దేవుడు ఇచ్చిన బహుమతులను ఆయన ప్రణాళిక మరియు వ్యక్తీకరించబడిన మార్గదర్శకాల ప్రకారం ఉపయోగించబడనప్పుడు, ఇదే జరుగుతుంది. అయితే మీరు జాగ్రత్తగా ఉండండి మరియు లైంగికత విషయంలో ఈ ప్రపంచం యొక్క దుర్వినియోగాలు మీ వ్యక్తిగత నమ్మకం లేదా దాని పట్ల ఉన్న వైఖరిని విషపూరితం చేయనివ్వవద్దు. భార్యాభర్తలు ఒకరి పట్ల ఒకరు మత్తులో ఉన్నట్టు ఉండాలనేది దేవుని ఉద్దేశం.

లైంగిక సంబంధాన్ని స్వచ్ఛంగా మరియు ఏకాగ్రతతో ఉంచుకోవడంపై పురుషులకు సూచించడానికి ఒక రచయిత సామెతలలోని ఈ వచనాన్ని ఉపయోగిస్తాడు.

> శారీరక ఆకర్షణ యొక్క ఉత్సాహాన్ని ఎవరూ కాదనలేరు. సామెతలు ఆ ఉత్సాహాన్ని తన భార్య వైపు మళ్లించమని మనిషికి పిలుపునిస్తుంది. ఆమె మనోహరమైన ఒక జింకలాగ ఉందని ఆమె అందాన్ని ఆయన మెచ్చుకోవాలి మరియు ఆమె యొక్క శరీరం మరియు ప్రేమతో సంతృప్తి చెందాలి. అతడు ఆయన ఆమెను "ఒక్కదానినే" ప్రేమించాలి (17వ వచనం) మరియు ఎల్లప్పుడూ, ఇతరుల భార్యతో కాక, తన సొంత భార్య యొక్క ప్రేమతో ఉల్లసించాలి అన్నది దేవుని ఉద్దేశం.

ఈ మూడు కారణాల కోసం దేవుడు లైంగికతను రూపొందించాడు మరియు వివాహానికి వెలుపల లభించే ఏదైనా లైంగిక ఆనందం పాపం మరియు వికృతంగా మారుతుందని లేఖనాలలో స్పష్టంగా ఉంది. దేవుడు ఇచ్చిన బహుమతులను మనం పాపం కోసం ఉపయోగించినప్పుడు, ఆశీర్వాదాలకు బదులుగా బాధాకరమైన పరిణామాలను అనుభవిస్తాము. నేడు, ఈ రంగంలో పాపం యొక్క ప్రభావం ఎంత బలంగా మారిందంటే, దానిని వివాహంలో మాత్రమే ఉపయోగించాలని భావించే వారు కూడా కొన్నిసార్లు పాపపు అభ్యాసాలు మరియు వక్రీకృత దృక్పథాలలోనికి ఆకర్షించబడతారు.

## స్వీయ పరీక్ష

మూడు ఉద్దేశాలను దిగువ వ్రాయండి.

ఉద్దేశం 1:________________________________

ఉద్దేశం 2:________________________________

ఉద్దేశం 3:________________________________

ఈ మూడు ఉద్దేశాలను పరిగణలోనికి తీసుకుని, శృంగారం పట్ల మీ ప్రస్తుత దృక్పథాన్ని ఈ సమాచారం ఎలా మార్చిందో వివరించండి.

# పాఠము 2

## బైబిలుకు విరుద్ధమైన సాధారణ దృక్పథాలు

అనేకులు ప్రాపంచిక ఆలోచనలు, స్వార్థపూరిత అంచనాలు లేదా సాతానుచే ప్రభావితమయ్యారు, ఇవన్నీ లైంగికతను మనం తప్పుడు కోణంలో చూడడానికి దారితీస్తున్నాయి. తన అబద్ధాలు మరియు గందరగోళాన్ని పరిచయం చేయడం ద్వారా సాతాను ఇక్కడ విపరీతమైన పని చేసాడు. దేవుడు ఇచ్చిన ఏ బహుమతినైనా, సాతాను నాశనం చేయాలని కోరుకుంటాడు. వివాహంలో మన కోసం రూపొందించబడిన ఈ అందమైన బహుమతిని, ఒక రోగిష్ఠిగా మరియు వక్రీకరినుంచినట్లు లేదా తప్పుగా చిత్రీకరించుటకు, పత్రికలు, ప్రసార మాధ్యమం, వార్తలు, టీవీ, ఇంటర్నెట్ మరియు ఇతరమైన వాటితో సహా ప్రసరణను సంబంధించిన ప్రతి మార్గాన్ని వాడు ఉపయోగించుకుంటాడు.

మనం యేసుక్రీస్తులో స్వతంత్రులమయ్యే వరకు, నిజానికి మనం పాపానికి బానిసలం అని లేఖనాలు చెపుతున్నాయి. (యోహాను 8:34; రోమా 6:6-7). ఆదికాండము 3:4-5 మొదలుకొని, మానవులు దేవుని మంచితనాన్ని అపార్థం చేసుకోవటానికి మరియు ఒకదాని నుండి మానవులను దూరం చేయాలని దేవుడు అనుకుంటున్నాడని, సాతానుడు మానవులను ప్రలోభపెట్టడాన్ని మనం చూస్తాము. అది సృష్టిలోనికి ఏమి తెచ్చిందో మనకు తెలుసు.

శృంగారానికి సంబంధించి మనకు ఉన్న కొన్ని బైబిలు విరుద్ధమైన దృక్పథాలను పరిగణలోనికి తీసుకుని వాటి మూలాలను గుర్తిద్దాం.

### బైబిలుకు విరుద్ధమైన దృక్పథం 1: ఒక ప్రాపంచిక దృక్పథం

లైంగికత చుట్టూ ఉన్న ప్రాపంచిక చెడును, మీ యొక్క దృక్పథాన్ని ప్రభావితం చేయనివ్వవద్దు. ప్రతికూల లేదా పాపాత్మకమైన ప్రభావాలు శృంగారాన్ని తప్పుదారి పట్టించే అంశాలు మన చుట్టూ అన్నివేళలా ఉంటాయి. మనం దేవుని దృక్పథాన్ని హత్తుకోవాలి మరియు ఈ అంశంపై ఆయన వాక్యంతో మన మనస్సులను కాపాడుకోవాలి.

> పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు. వారి మనస్సును వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడి యున్నవి (తీతుకు 1:15).

**వాస్తవ | అంశం**

అపవిత్రపరచుట – *మియానో* (గ్రీకు). గాజు పై రంగుల మరకలు వేసినట్లు, జల్లుట, కలుషితం చేయుట, మురికిచేయుట మొ॥[6]

మొదటి నుండి, తప్పుడు బోధకులు దేవుని వాక్యాన్ని వక్రీకరిస్తున్నారు. మన ఆనందం కోసం మరియు మన మంచి కోసం ఆయన సృష్టించిన వస్తువులను అపవిత్రపరచుటకు ఈ ప్రపంచం ఏమి చేసిందో అందునుబట్టి మనం ఆశ్చర్యపోనవసరం లేదు.

అయితే మనము నిరీక్షణ కలిగియున్నాము. యేసుక్రీస్తు ద్వారా పాపంపై విజయం సాధించబడినది (రోమా 6:6-7) అన్న వాక్యము నుండి అయన వాగ్దానాన్ని పొందాము. మనము దేవుని వాక్యాన్ని మన హృదయాలలో దాచుకోవాలి మరియు క్రీస్తు శరీరంలోని ఇతర విశ్వాసులతో జవాబుదారీగా మరియు సహవాసంలో ఉండాలి.

మన శోధనలను "యుద్ధం" అని బైబిలు సూచిస్తుంది మరియు దేవుడు మన కోసం అందించిన ఉపకరణాలన్నిటిని మనం ఉపయోగించాలి. మనం తప్పించుకోవడానికి ఎల్లప్పుడూ ఒక మార్గాన్ని ఆయన అందిస్తాడు. ఆయనను వెంబడించండి మరియు దాని కోసం చూడండి.

కొంతమంది లైంగికతను ప్రతికూలంగాను, అనాగరికంగా చూసే వైఖరిని కలిగి ఉండవచ్చు. ఇది స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది. కారణాలు, అటువంటి వైఖరితో తల్లిదండ్రుల అసంపూర్ణ లైంగిక ఉదాహరణ కావచ్చు, బహుశా సంతోషంగా లేని తల్లి కావచ్చు లేదా ఆ అంశం సరియైనది కాదని మరియు చర్చించుటకు తగినది కాదని అనుకోవడం కావచ్చు. మహిళలు ఎక్కువగా అత్యాచారం మరియు లైంగిక వేధింపులకు గురవుతారు మరియు ఒక వ్యక్తి యొక్క ఆమోదం లేదా ప్రేమ పొందుటకు, సంభోగానికి ఎక్కువ మొగ్గు చూపుతారు, అయితే అది కేవలం ఒక సాధారణ వినోదంగా ఆ వ్యక్తి వారిని వదిలించుకుంటాడు, అందుకే మనం శృంగారం మరియు వివాహం కోసం దేవుని రూపకల్పన గురించి తెలుసుకోవాలి మరియు శృంగారం స్వచ్ఛమైనది మరియు సానుకూలమైనది అని గుర్తుంచుకోవాలి.

ఈ లోకం, వివాహాలలోనికి శోధనలను తీసుకువస్తుంది. ప్రతి జంట సంభాషణ మరియు ప్రయోగాల ద్వారా ఒకరినొకరు లైంగిక చర్యను ఆస్వాదించడానికి వారి స్వంత వ్యక్తిగత మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. అయితే, ఇది ఖచ్చితంగా లోకం అందించే వక్రీకరణలను కలిగి ఉండకూడదు. అశ్లీలత వక్రబుద్ధి అయితే, అది ఎప్పుడు వక్రబుద్ధి కాదు? ఈ ప్రాపంచిక చెడును ఎప్పుడూ స్వీకరించవద్దు. అనవసరమైనది మరియు అవాంఛనీయమైనదిగా ఎంచి దానికి దూరంగా ఉండండి, ఆపై మీరు మీ స్వంత సృజనాత్మకతను కొనసాగించడానికి స్వేచ్ఛగా ఉంటారు, ఇది భార్యాభర్తల మధ్య మాత్రమే ఉండే నిజమైన ఆనందం మరియు సంతృప్తికి దారి తీస్తుంది.

మీరు లైంగికత విషయంలో ప్రాపంచిక దృక్పథంలో మీరు ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తే, దానిని దేవుని వద్ద మరియు మీ జీవిత భాగస్వామివద్ద అంగీకరించి, ఆపై దేవుని వాక్యం ప్రకారం కొత్త దృక్పథం కోసం ప్రార్థించండి. లోకం నుండి వచ్చే ప్రతికూల ప్రభావాల వల్ల మీరిద్దరూ నిరంతరం దాడి చేయబడతారు. మీరు లైంగిక అంశంతో కూడిన టీవీ వాణిజ్య ప్రకటనలను చూస్తారు, ఇది స్త్రీలను కించపరచవచ్చు మరియు పురుషులను ఉత్తేజపరుస్తుంది, ఆ దుష్ప్రభావాలుగల వైఖరులను పడకగదిలోనికి తీసుకురావచ్చు. ఈ ప్రభావాలు నిజమైనవి మరియు అవి మనపై దాడి చేస్తున్నాయి. ఇది నిజమైన పోరాటం, కాబట్టి ప్రతికూల వైఖరిని ఎలా ఎదుర్కోవాలో గుర్తించండి మరియు సహాయం కోసం దేవుని వైపు చూడండి ఎందుకంటే మీరు ఆయన బహుమతులను కోల్పోవడాన్ని ఆయన కోరుకోడు.

### స్వీయ పరీక్ష 1

ఈ రంగంలో మీ దృక్పథాన్ని ప్రభావితం చేసిన ఏవైనా ప్రతికూల ప్రభావాలను గుర్తించండి.

మీరు ప్రతికూల ప్రభావాలను గుర్తించినట్లయితే, మీరు క్షమాపణ మరియు సమాధానము యొక్క బైబిలు సూత్రాలను అన్వయించారా? తదుపరి అధ్యయనం కోసం, అనుబంధం **P**: నమ్మకము మరియు క్షమాపణ పూర్తి చేయండి.

### లోతుగా తవ్వండి

మనం లోకాన్ని అనుసరించినప్పుడు మరియు మనం దేవుడిని అనుసరించినప్పుడు ఏమి జరుగుతుందో గుర్తించండి.

> ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి, ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు (1యోహాను 2:15).

> మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి. (రోమా 12:2)

## బైబిలుకు విరుద్ధమైన దృక్పథం 2: గత పాపాల కోసం ఖండించబడుట

మన లైంగిక గతంతో మన భవిష్యత్తును శాసించనివ్వకూడదు లేదా ఖండించబడి శిక్షావిధికి మనల్ని అప్పజెప్పనివ్వకూడదు. దేవునితో, క్షమాపణ మరియు నూతన జీవితం ఉంది. మనలో అనేక మందికి శృంగారం పట్ల ఆధ్యాత్మిక పరిచయం లేదు. మగవాళ్ళను అశ్లీల చిత్రాలు చూడడానికి మరియు స్వీయ–లైంగిక ఆనందంలో మునిగిపోయేలా చేసే ప్రపంచంలో మనం జీవిస్తున్నాం. హస్తప్రయోగం మరియు వివాహేతర శృంగారం పరవాలేదని మరియు వారు దాని గురించి వారి స్నేహితులతో మాట్లాడవచ్చు అని మన పిల్లలకు చెప్పబడుతుంది. స్త్రీలు మరియు యువతులు ఇప్పుడు లైంగిక అణచివేత నుండి "విముక్తి పొందారు" మరియు అశ్లీలత, హస్తప్రయోగం మరియు వస్తువులతో శృంగారంలో పాల్గొనేలా ప్రోత్సహించబడ్డారు మరియు దానికి పురుషులు అవసరంలేదని వారికి చెప్పబడింది. శృంగారం గురించి లోకం బోధించేది ఇదే. మీరు ఈ కార్యకలాపాలలో పాల్గొన్నట్లయితే, ఒప్పుకొని పశ్చాత్తాపపడండి, బైబిలు సత్యాన్ని అనుసరించండి మరియు బైబిలు సూత్రాలు మరియు కొత్త వైఖరుల ఆధారిత ప్రవర్తనను అనుసరించండి.

కొంతమంది పురుషులు శృంగారం గురించి రోజుకు వందల సార్లు ఆలోచిస్తారని చెపుతారు. మీరు నిరంతరం అశ్లీల చిత్రాలు చూస్తూ హస్తప్రయోగం చేస్తుంటే, మీరు శృంగారంలో నిమగ్నమై ఉంటారు. వారి జీవితంలోని ఇబ్బందులు, ప్రేమించని తండ్రి నుండి ఆమోదం లేకపోవడం, ప్రేమలేని లేదా ఆధిపత్యం వహించే తల్లితో సమస్యలు లేదా వివాహ సమస్యల నుండి ఉపశమనం కోసం, చాలామంది పురుషులు అశ్లీల చిత్రాలను చూస్తారు

మీరు పెళ్లికి ముందు అశ్లీల చిత్రాలులో పాల్గొంటే, ఈ విషయం మీ భార్యను సోకనివ్వకండి. మీరు త్రాగకుండా ఉండటానికి ముందు మీరు స్వచ్ఛమైన గ్లాసు నీటిలో ఎన్ని చుక్కల విషాన్ని వేస్తారు? గతాన్ని వదిలిపెట్టి, సంతృప్తి మరియు ఆశీర్వాదాలను ఆశించి, అందమైన మరియు స్వచ్ఛమైన బహుమతి అని దేవుడు చెప్పే కొత్త జీవితంలోనికి ముందుకు సాగండి.

మీరు వివాహానికి ముందు శృంగారం (సెక్స్) చేసి ఉంటే, అది వివాహం తరువాత మీ సాన్నిహిత్యాన్ని ప్రభావితం చేస్తుంది. పురుషులకు, ఇది సున్నితత్వం మరియు స్వార్థాన్ని ఉత్పత్తి చేస్తుంది. మహిళలకు, ఇది భర్త నాయకత్వాన్ని విశ్వసించడానికి మరియు సమర్పించుకోవటంలో పోరాటాన్ని పెంచుతుంది. వివాహానికి ముందు పురుషుని ఆనందం కోసం స్త్రీ శరీరం ఒక నమూనా పళ్లెం కాదు. స్త్రీలు దీనిని పొగడ్తగా భావించి మోసగించబడ్డారు, సినిమాలలో చిత్రీకరించినట్లుగా పురుషులను కామం లేదా ఆడటానికి ప్రేరేపించారు. అయితే ఇది నిజ జీవితంలో సానుకూల ప్రతిఫలాన్ని కలిగి ఉండదు.

మీరు వివాహం చేసుకోవాలని ప్రణాళిక చేసారు, మీ లైంగిక సంబంధాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు మరియు వివాహం ద్వారా దాన్ని చేసారు. అయితే కొన్ని సంవత్సరాలలో, మీ లైంగిక జీవితం విఫలమవడం మొదలైంది, ఎందుకంటే వివాహం, మీ పాపం యొక్క పరిణామాలను పరిష్కరించదు. దేవుడు క్షమిస్తాడు. మరియు మీ వివాహానికి ముందు మీరు చేసిన దానికి క్షమించమని మీరు మీ జీవిత భాగస్వామిని అడగకపోతే, మీరు ఇప్పుడు అది చేయాలి.

### కార్యాచరణ ప్రణాళిక

మీరు వివాహానికి ముందు ఇతరులతో లేదా కలిసి లైంగికంగా చేసిన దానికి మీరు దేవుడిని మరియు ఒకరినొకరు క్షమించమని అడిగారా? లేకపోతే, కొంత సమయం తీసుకొని ఇప్పుడే చేయండి.

### లోతుగా తవ్వండి

ఆయనతో మీ కొత్త సంబంధం గురించి దేవుడు ఏమి చెపుతున్నాడో మరియు ఇప్పుడు మీరు "క్రీస్తులో" ఉన్నందున వాటిని ఎలా గ్రహించాలో వివరించండి.

> కాగా ఎవడైనను క్రీస్తునందు ఉన్నయెడల వాడు నూతన సృష్టి;
> పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను (2 కొరింథీ 5:17).

కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి ఎలాగూ లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతోకూడా పాతిపెట్టబడితిమి (రోమా 6:1).

## బైబిలుకు విరుద్ధమైన దృక్పథం 3: విషాదంలో చిక్కుకొనుట

అనేకమంది పురుషులు మరియు మహిళలు వారి గతంలో లైంగిక వేధింపులకు గురయ్యారు. మీరు విడుదల పొందవచ్చు. ఈ బాధతో జీవించడాన్ని ఎంచుకోవద్దు. మనం అనుకున్న దానికంటే ఎక్కువ మంది పిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఇది మీ గతంలో ఉన్నట్లయితే, దానికి పూతపూసి కప్పడానికి ప్రయత్నించవద్దు, అది పని చేయదు. మీరు క్షమాపణ మరియు స్వస్థత యొక్క బైబిలు విరుగుడులను వర్తింపజేయకపోతే, ఈ రోజు దేవుడు మీకు ఇచ్చిన ఈ అద్భుతమైన బహుమతిని, మీ బాధ లేదా అవమానం రెండూ కలిసి విషమయం చేస్తాయి. బైబిలు మార్గంలో మీ గతాన్ని జాగ్రత్తగా చూసుకోండి. దేవుడు అందించిన ఈ అందమైన సాన్నిహిత్యం మరియు ఆనందాన్ని ఆస్వాదించే మీ వైఖరిని మరియు సామర్థ్యాన్ని మీపై మరొక వ్యక్తి చేసిన పాపం సోకడానికి మరియు నాశనం చేయడానికి అనుమతించవద్దు.

లైంగిక వక్రబుద్ధి అనేది దేవుని చిత్తం మరియు మార్గదర్శకాలకు సమయం ఉంది. మీరు మీ ఇష్టానికి విరుద్ధంగా లైంగిక చర్యకు బలవంతం చేయబడితే, మీరు ఈ బాధను ఎదుర్కోకపోతే మరియు దేవుని సహాయం కోసం అడగకపోతే దీర్ఘకాలిక నష్టం జరుగుతుంది. బైబిలు సలహాలు, కాపరితో మాట్లాడటం మరియు చదవడం మరియు ప్రార్థన ద్వారా లేఖనాలను ధ్యానించడం అన్నవి మీ ఆయుధాలు.

మీరు ఈ రంగంలో ప్రభావితమైనట్లయితే మరియు ప్రస్తుతం దేవుడు మీతో మాట్లాడుతున్నాడని తెలిస్తే, ఆగి, క్షమాపణ పాఠాలను చదవండి. మిమ్మల్ని గాయపరిచిన వ్యక్తి లేదా వ్యక్తులకు క్షమాపణను వర్తించే ప్రక్రియ ద్వారా మీకు సహాయం చేయడానికి అనుబంధం P: నమ్మకము మరియు క్షమాపణను ఉపయోగించండి.

ఈ ప్రార్థనను ప్రార్థించండి:

దేవా, వారు చేసినదానికి నేను క్షమిస్తున్నాను మరియు జ్ఞాపకం మరియు బాధ నుండి నాకు విముక్తి దయచేయమని మిమ్మల్ని అడుగుతున్నాను. గతంలో జరిగిన చెడునిబట్టి, నీవు నాకు ఇచ్చిన బహుమతిని పాడుచేయాలని నేను అనుకోవటంలేదు. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

## బైబిలుకు విరుద్ధమైన దృక్పథం 4: ప్రతీకారంతో చికిత్స

వివాహం అనేది మనలో ఎవరిలోనైనా ఉన్న చెడును బయటకు తీసుకురాగలదు, అన్నది అతిశయోక్తి కాదు. కాబట్టి మీ భాగస్వామి మిమ్మల్ని బాధపెట్టిన లేదా మిమ్మల్ని బాధపెడుతున్న వాస్తవాన్ని మీరు ఎలా ఎదుర్కోవాలి? బాధను కప్పిపుచ్చడం, సాకులు చెప్పడం లేదా తిరిగి పోరాడడం మీరు ఎలా చేస్తున్నారు? సమాధానం మిమ్మల్ని ఆశ్చర్యపరచవచ్చు. మీరు ఒకరికొకరు పరస్పరం చేసిన తప్పులను పట్టించుకోవద్దు లేదా క్షమించు. మీరు వక్రమైన లేదా అవాంఛిత లైంగిక చర్యలలో పాల్గొనివుంటే, మీ జీవిత భాగస్వామి యొక్క శరీరాన్ని లేదా లైంగిక పనితీరును విమర్శించినట్లయితే లేదా ప్రతీకారం కోసం ఒకరికొకరు లైంగిక ఆనందాన్ని నిరాకరించినట్లయితే, మీ సంబంధం బాధాకరంగా ఉంటుంది మరియు ఈ బాధలు మీ లైంగిక జీవితాన్ని విషపూరితం చేస్తాయి. ఈ ప్రవర్తన స్వార్థం నుండి వచ్చింది. అజ్ఞానంతో చేసినప్పటికీ, అది మిమ్మల్ని సంతృప్తికరంగా మరియు సంతోషంగా ఉంచడానికి దేవుడు రూపొందించిన సంబంధాన్ని కలుషితం చేస్తుంది.

మీ సమస్యలు విసుగు లేదా సృజనాత్మకత లేకపోవడం వల్ల అని పొరబడకండి. లైంగిక ఉత్సాహాన్ని కోల్పోయినప్పుడు అనేక మంది జంటలు అశ్లీల చిత్రాలు వైపు చూడాలని మాజీ చికిత్సకులు ప్రోత్సహించారు. అయితే అది ఎల్లప్పుడూ విపత్తుగా మారుతుంది. అయితే ఒక భాగస్వామి మనస్తాపం చెంది బాధపడవచ్చు, లేదా ఇద్దరూ తప్పుగా అర్థంచేసుకోవచ్చు. చాలా మటుకు, లైంగిక నిరుత్సాహం అనేది అంతర్లీనంగా ఉన్న బాధలను మరియు తప్పులను సరిగా అవలోకనం చేసుకోలేని కారణంగా ఏర్పడుతుంది.

> వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను.
> వేశ్య సాంగులకును వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును (హెబ్రీ 13:4).

ఒక వ్యాఖ్యాత, ఈ వాఖ్యానికి స్పష్టతను మరియు వివాహ పానుపు స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను తీసుకొని వస్తున్నాడు.

> "వివాహాన్ని అందరు గౌరవించాలి," అనే మొదటి ప్రకటన యొక్క నిబంధనలో ప్రత్యేక స్థానం ఇవ్వబడిన "గౌరవించదగినది" అన్న పదంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తుంది. ఈ పదానికి అత్యంత గౌరవమైనది మరియు ఘనమైనది అని అర్థం. వివాహాన్ని గౌరవించడం గురించిన ఈ సాధారణ ప్రకటన, వివాహంలో లైంగిక సంబంధం యొక్క పవిత్రతపై మరింత సంకుచితమైన దృష్టిని అనుసరిస్తుంది: "మరియు వివాహ పానుపును స్వచ్ఛమైనదిగా ఉంచాలి." ఈ పదబంధం వివాహంలో లైంగిక సంభోగాన్ని సూచిస్తుంది, అంటే భార్యాభర్తలు ఒకరికొకరు మరియు వారి వివాహ ప్రమాణాలకు లైంగిక విశ్వాసంతో ఉండాలి. "స్వచ్ఛమైనది" అని అనువదించబడిన గ్రీకు విశేషణం "నిష్కల్మషమైన," "కలుషితంకాని" "మలినములేని" అనే అర్థాన్ని తెలియజేస్తుంది. ఇది దాని నిబంధనను ఉద్ఘాటించే స్థితిలో ఉంది.[7]

మీరు చూడగలిగినట్లుగా ఇది వివాహ పానుపు యొక్క స్వచ్ఛతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుంది. మనం లోకం వైపుకు తిరగలేము మరియు లోకం శృంగారాన్ని ఉపయోగిస్తున్న విధానాన్ని ఆశ్రయించలేము, మరియు దానిని భార్యాభర్తల బంధంలోనికి తీసుకురాలేము మరియు దేవుడు దానిని ఆశీర్వదించాలని ఆశించలేము. గత బాధల కారణంగా మీరు మీ భాగస్వామి పట్ల కఠిన హృదయాన్ని కలిగి ఉన్నట్లయితే, దానిని మృదువుగా చేయడానికి అశ్లీలత కీలకం కాదు. అవును, అశ్లీల చిత్రాలు మిమ్మల్ని ఇంకా ఉత్తేజపరుస్తుంది. మనం తయారు చేయబడిన విధానం అదే, అయితే అది మన పాపపు స్వభావంలో భాగం. స్వస్థత యొక్క ప్రారంభం పడకగదిలో కాదు అయితే హృదయంలో కనుగొనబడింది. ఒప్పుకోలు మరియు పశ్చాత్తాపంతో దేవుని వద్దకు వెళ్లండి, ఆపై ప్రేమలో ఒకరికొకరు, మరియు నిజమైన సమస్యల గురించి నిజాయితీగా ఉండండి.

ద్వేషం మరియు పగ శృంగారాన్ని అసంతృప్తి పరుస్తుంది. వారు తరచుగా వివాహ పానుపుపై ఆమోదయోగ్యమైన మరియు సరదాగా ఉండే వాటి పట్ల వైఖరిని తగ్గిస్తాయి. క్రొత్త వైఖరులను తెచ్చుటకు చేసిన తప్పులు సమసిపోయిన తారువాత, ఇంతకుముందు అనవసరం లేదా "తప్పు" అని భావించిన సంతోషకరమైన కార్యకలాపాలకు ఇప్పుడు తలుపులు తెరవబడతాయి. ఆ విధంగా తెచుకున్న క్రొత్త వైఖరులలో కొన్ని ప్రాపంచిక కామముతో ముడిపడి ఉండవచ్చు, ఇది తప్పనిసరిగా నిజం కాకపోవచ్చు. లైంగిక ఆనందాన్ని అనుభవించడానికి తైలాలు, చేతులు లేదా వేర్వేరు భంగిమలను ఉపయోగించడం తప్పు అని ఒక భాగస్వామి భావించవచ్చు, ఎందుకంటే లోకం దానిని తప్పుగా ప్రదర్శించడం విన్నారు లేదా చూశారు. లోకం ఏది చెప్పినా, ఏది చేసినా, దేవుడు చెప్పేదే మంచిదని గుర్తుంచుకోవాలి.

మీ వివాహానికి దేవుని ఉత్తమమైన వాటి నుండి మిమ్మల్ని నిలువరించే బలమైన ఆటంకాలను గుర్తించడానికి మీకు సహాయం కావాలంటే, అనుబంధం **M**: సాధారణ అడ్డంకులు పూర్తి చేయండి.

## బైబిలుకు విరుద్ధమైన దృక్పథం 5: తప్పుడు విధానంలో లైంగిక చర్య

భర్త లేదా భార్య శృంగారాన్ని ఒక విగ్రహంగా మార్చినప్పుడు, ఇది పెద్ద సమస్య అవుతుంది. విగ్రహాలను సృష్టించడం ఎల్లప్పుడూ అవమానము మరియు వినాశనానికి దారితీస్తుంది. కొంతమంది క్రైస్తవ దంపతులలో, ఒకరు లేదా ఇద్దరూ లైంగిక కార్యాన్ని ఒక విగ్రహంగా మార్చుకున్నారు, ఇది వారిని జంట మార్పిడి లేదా ఇతర పాపపు అభ్యాసాలకు దారితీసింది. ఈ దంపతులు దీనిని పాపంగా గుర్తించి దాని నుండి దూరంగా ఉండగలరని ఆశిస్తున్నాము. మన జీవితంలో ఏదైనా విగ్రహం దేవునికి పోటీగా ఉంటుంది.

మనల్ని దేనినీ స్వాధీనం చేసుకోనివ్వవద్దని లేదా దానితో నిమగ్నమవ్వవద్దని దేవుడు చెప్పాడు. అనేక మంది పురుషులు మరియు మహిళలు ఆనందం కోసం ఈ లైంగిక కోరికను విగ్రహంగా మారుస్తున్నారు, దాని గురించి రోజుకు చాలాసార్లు ఆలోచిస్తున్నారు. కొంతమంది పురుషులు లైంగిక ఆలోచన లేకుండా వీధిలో నడుస్తున్న స్త్రీని చూడలేరు. అయితే అది మీ భార్యతో మీ సంబంధాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది? మీరు ఆమె శరీరాన్ని, ఆమె రూపాన్ని ఇతర స్త్రీలు, యువతులతో పోల్చుతున్నారా? ఇది పాపం.

**లోతుగా తవ్వండి**

అటువంటి విషయాలు మన జీవితాలను పాలించనివ్వవద్దు అన్న బైబిలు సూత్రాలను పౌలు వ్రాసాడు. ఆ విషయాలు ఏమిటో మరియు వాటిపై మీరు ఎలా వ్యవహరించాలో గుర్తించండి.

> అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదుగాని అన్నియు చేయదగినవి కావు, అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని నేను దేనిచేతను లోపరచుకోబడనొల్లను (1 కొరింథీ 6:12).

---

---

---

> అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటి యందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు క్షేమాభివృద్ధి కలుగజేయవు (1 కొరింథీ 10:23).

---

---

---

> ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకనిని ద్వేషించి యొకని ప్రేమించును. లేదా యొకని పక్షముగానుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు (మత్తయి 5:24).

---

---

---

జీవితం అనేది మనపై మరియు మన ఎంపికలపై నియంత్రణ కోసం ఒక పోరాటం. దేవునికి మరియు ఆయన వాక్యానికి మిమ్ములను సమర్పించుకోండి. దేవుడు కాకుండా వేరే ఏదైనా మనపై నియంత్రణ కలిగి ఉన్నప్పుడు, అది ఒక విగ్రహంగా, వ్యామోహంగా మారుతుంది మరియు మనకు మరియు దేవునికి మధ్య చీలిక తెస్తుంది అని ఈ లేఖనాలలోని హెచ్చరికలు చెప్తున్నాయి.

ఇవ్వడం లేదా నిలిపివేయడం ద్వారా తారుమారు చేయుటకు లైంగిక ఆనందాన్ని ఉపయోగించవచ్చు. ఏదో సంతోషపెట్టుటకు చేసే శృంగారంలో తప్పు ఏమీ లేదు, అయితే "నన్ను క్షమించండి" అని చెప్పడానికి లేదా చిరాకుపుట్టించే సమస్యను నివారించడానికి లైంగిక చర్యను ఉపయోగించడం తప్పు. మీరు బాధ్యత వహించాలి మరియు మీరు చెప్పిన లేదా చేసిన దానికి క్షమాపణ చెప్పాలి. అప్పుడు సంభోగించండి. అయితే లైంగిక చర్యను తప్పుగా ఉపయోగించవద్దు. లేదా ఒక జీవిత భాగస్వామి పగతీర్చుకోవటానికి లైంగిక చర్యను నిలిపివేసినట్లయితే, ఇది తారుమారు చేయడం మరియు లైంగికతను తప్పు మార్గంలో ఉపయోగించడం. సమస్యలు లైంగిక స్పందనను ప్రభావితం చేయగలవు, అయితే పరస్పర సంభాషణ అవసరం, మరియు లైంగికతను ఆయుధంగా ఉపయోగించకుండా ఒక పరిష్కారాన్ని అనుసరించాలి.

## స్వీయ పరీక్ష 2

ఇది మీరు చేస్తున్నదే అయితే, మిమ్మల్ని క్షమించమని దేవుడిని కోరుతూ ఒక ప్రార్థన రాయండి మరియు మిమ్మల్ని కూడా క్షమించమని మీ జీవిత భాగస్వామిని అడగడానికి సమయాన్ని కేటాయించండి.

# పాఠము 3

## ఒక బహుమతి, ఆయుధం కాదు

మనం పెళ్లి కాకముందు మన గతం మరియు అజ్ఞానం బాధిస్తుంది మరియు పెళ్లి అయిన తారువాత మనం చేసే తప్పులు కూడా ఈ లైంగిక కార్యం బహుమతిని కలుషితం చేయవచ్చు. ఈ పాఠం మీ హృదయాన్ని పరిశీలించడానికి మరియు ఈ రంగంలో మిమ్ములను ఆటంకపరచే ఆలోచనలు మరియు వైఖరులను ఒప్పుకోవడానికి మీకు సహాయం చేస్తుంది.

### లోతుగా తవ్వండి

మీ జీవిత భాగస్వామితో మీ లైంగిక సంబంధం గురించి మీ వైఖరి ఎలా ఉండాలో వివరించండి.

> భర్త భార్యకును ఆలాగుననే భార్య భర్తకును వారి వారి ధర్మములను నడుపవలెను. భర్తకేగాని భార్యకు తన దేహము పైని అధికారము లేదు. ఆలాగున భార్యకే గాని భర్తకు తన దేహముపైని అధికారము లేదు (1 కొరింథీ 7:4).

---

---

---

### తక్కువ లైంగిక కోరిక

కొంతమంది పురుషులు తమ భార్య నోటి నుండి వచ్చే భయంకరమైన విషయాల కారణంగా వారి భార్యలతో లైంగిక సంబంధం కలిగి ఉండరు. ఒక వ్యక్తి యెడల తక్కువ శ్రద్ధ చూపినా లేదా విమర్శించినా లేక చెడుగా మాట్లాడినా, తనతో శృంగారంలో పాల్గొనాలనే కోరికలు ఆయనకి చాలా తక్కువ లేక అసలు ఉండవని ఆయన భార్య కనుగొంటుంది. భర్త తన భార్యతో ఏమీ చేయకూడదనుకుంటే, భార్య తరచుగా కలత చెందుతుంది.

స్త్రీలారా, పురుషులకు వలే మన లైంగిక అవయవాలలో ఒకటి మన చెవులు, మనం విన్నది మన నోటి నుండి వస్తుంది, దానిని నిర్లక్ష్యం చేసి మరియు ధృవీకరించకపోతే, మన లైంగిక కోరిక ప్రభావితమవుతుంది.

### స్వీయ పరీక్ష

ఓ భార్యామణీ, ఇది నీకు ఒప్పుకోలును కలిగించినట్లయితే, ఒప్పుకోలు ప్రార్థన వ్రాయి. ఒప్పుకోవడానికి మరియు నీ భర్త నుండి క్షమాపణ అడగడానికి సమయాన్ని కేటాయించు.

---

---

---

---

---

---

ఓ భార్యామణీ, నీవు స్వార్థ ప్రయోజనాల కోసం లేదా తారుమారు చేయడం కోసం శృంగారాన్ని సాధనంగా ఉపయోగిస్తున్నావా? దీనిని స్పష్టం చేయడానికి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వు:

1. అధిక ఖర్చు చేసినందుకు మీ భర్త నుండి క్షమాపణ అడగడానికి శృంగారాన్ని ఉపయోగిస్తున్నారా?
   అవును / కాదు
2. ప్రేమ లేని లేదా సమ్మతం అయితే ఏదైనా ఆయనకి చెప్పిన తారువాత లేదా చేసిన తారువాత శృంగారాన్ని ఉపయోగిస్తున్నారా?
   అవును / కాదు
3. ఆయన సాధారణంగా వద్దు అని చెప్తాడని తెలిసి, దాని కోసం అడగడానికి శృంగారాన్ని ఉపయోగిస్తున్నారా?
   అవును / కాదు

అవును, అనేక మంది భర్తలు ఎట్టి పరిస్థితులలోనూ తమ భార్యల నుండి లైంగిక చర్యను అభినందిస్తారు, అయితే భార్య ద్వారా లైంగిక బహుమతిని తప్పుగా ఉపయోగించే అభ్యాసాలు చివరికి శారీరక సంబంధాన్ని విషపూరితం చేయడం ప్రారంభిస్తాయి.

దేవుడు మంచికో చెడుకో మనకు లైంగిక చర్య బహుమతిని అనుగ్రహించాడనే సాక్ష్యం ప్రతిరోజూ మన దగ్గర ఉంది. ఆశీర్వాదం లేదా శాపం, మనం దానిని దేవుని మార్గంలో చూస్తామా లేదా లోక దృష్టికోణం నుండి చూస్తామా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. దేవుడు సాతానును ఈ లోకపు యువరాజుగా మారువేషంలో, మానవజాతి పాపం చేసేలా స్వేచ్ఛగా శోధించుటకు అనుమతిస్తున్నాడు. అయితే మానవునికి సాధారణంగా ఉండే ప్రతి శోధన నుండి తప్పించుకోవడానికి దేవుడు ఒక మార్గాన్ని వాగ్దానం చేస్తున్నాడు (1 కొరింథీ 10:13). మనం ఈ లోకంలో ఉన్నాము, అయితే ఈ లోకం నుండి కాదు (రోమా 12:2), మనం యాత్రికులం (1 పేతురు 2:11). ఇక్కడ ప్రతిదానిలో ఆయనను మహిమపరచడానికి ఆయన రాయబారులుగా ఉండాలని దేవుడు చెప్పాడు (2 కొరింథీ 5:20; 1 కొరింథీ 10:31).

మన స్వార్థ చిత్తం మరియు కోరికలను తీర్చుకోవడానికి మనము ఇక్కడ లేము. మనము పరిగణించవలసిన భవిష్యత్తు ఉంది. మనం శాశ్వతమైన జీవులం, మనం చనిపోయిన తారువాత పరలోకంలో లేదా నరకంలో నివసించడానికి ఉద్దేశించబడ్డాము.

> ప్రియులారా మీరు పరదేశులను యాత్రికులునై యున్నారు కనుక ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించుడి (1 పేతురు 2:11).

## బహుమతితో దానిని ఇచ్చే వ్యక్తిని భర్తీ చేయడం

మనం ఇద్దరు యజమానులకు సేవ చేయలేమని దేవుని వాక్యం చెపుతుంది. మనం ఒకరిని తిరస్కరించాలి మరియు మరొకరిని ప్రేమించాలి.

> ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకనిని ద్వేషించి యొకని ప్రేమించును, లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును (మత్తయి 6:24).

స్వీయ పరీక్ష కోసం ఈ ప్రశ్నలను పరిగణించండి:

1 మీరు పడుకునేటప్పుడు మీ చివరి ఆలోచన లేదా ఉదయం మీ మొదటి ఆలోచన లైంగిక చర్య యేనా? అవును / కాదు

2. మీరు రోజంతా దాని గురించి పగటి కలలు కంటున్నారా? అవును / కాదు

3. మీరు దానిపై రహస్యంగా డబ్బు ఖర్చు చేస్తున్నారా? అవును / కాదు

4. మీరు మీ వృత్తిని మరియు వివాహాన్ని దాని కోసం పణంగా పెట్టగలరా? అవును / కాదు

5. ఇది మీ వైవాహిక జీవితంలో చాలా గొడవలకు ఇదే కారణమా? అవును / కాదు

మీరు ఈ ప్రశ్నలలో దేనికైనా అవును అని సమాధానమిస్తే, మీరు శృంగారాన్ని ఒక విగ్రహంగా మార్చారు. మీరు ఈ పాపాన్ని ప్రభువు వద్ద ఒప్పుకోవాలి. మీ ఆప్యాయత కోసం ఎదురుచూచే దేవుడు మీకు ఇచ్చిన దానిని మీరు తీసుకుని దానిని ఆయన కంటే ముఖ్యమైనదిగా చేసినప్పుడు, వచ్చే పరిణామాలను ఎదుర్కోండి. అయితే మీ జీవిత భాగస్వామితో ఫలవంతమైన మరియు సంతృప్తికరమైన లైంగిక జీవితాన్ని ఆశించవద్దు. అది జరగదు.

నింటెండో గేమ్ బాయ్ (ఒక ఆన్‌లైన్ అట) మీకు గుర్తుండవచ్చు. అనేక మంది యుక్తవయస్కులు దానిని కలిగి ఉంటారు. నా కుమారులు యుక్తవయస్సులో ఉన్నప్పుడు, వారికీ ఒక ఆట కావాలని చెప్పారు, కాబట్టి మేము చివరకు క్రిస్మస్ సమయంలో ఒక ఆటని కొన్నాము, మరియు నా కుమారులు చాలా సంతోషించారు మరియు దానితో పూర్తిగా ఆకర్షితులయ్యారు. వారు దానితో సమయం కోసం పోరాడారు, వారి పనులను ఎగవేయడానికి ప్రయత్నించారు మరియు వారి పాఠశాల చదువును ప్రక్కన పెట్టారు. అప్పుడు వారు కొత్త ఆటల కోసం అడగటం ప్రారంభించారు ఎందుకంటే వారి స్నేహితుల వద్ద ఇంకా ఎక్కువ ఆటలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. వారు ఎంతగానో కోరుకున్న ఈ అద్భుతమైన బహుమతి ఇప్పుడు హఠాత్తుగా వారిని స్వాధీనం చేసుకుంది. మాతో సరదాగా ఏదైనా చేయమని మేము వారిని తరచుగా అడిగినప్పుడు, వారు కూర్చుని నింటెండో ఆడాలని కోరుకుంటున్నారని చెపుతారు.

ఇచ్చేవారిని ప్రేమించే బదులు ఆటను ఇష్టపడుతున్నట్లు వారి చర్యలు వెల్లడించాయి. వారు ఆటను ఆరాధించారు. నేను చొరవ తీసుకొని సరిహద్దులను సృష్టించవలసి వచ్చింది, కాబట్టి ఆ ఆటను వారిని నియంత్రించనివ్వలేదు. అదే విధంగా మనం లైంగికత వంటి బహుమతులతో దేవుని పట్ల ఈ విధంగా చేయవచ్చు. మనం ఆయన బహుమతిని తీసుకోవచ్చు మరియు దానితో ఆయనని భర్తీ చేయవచ్చు. మనం ఆ బహుమతి గురించి ఆలోచించడం మరియు అనుభవించడం కోసం అధిక సమయం మరియు శ్రద్ధను ఇవ్వవచ్చు, ఆపై అది మనల్ని నియంత్రిస్తుంది. అప్పుడు మనం శృంగారాన్ని లేదా దేవుణ్ణి ఆస్వాదించలేము ఎందుకంటే అదంతా మన స్వార్థ ఆనందానికి సంబంధించినది.

## మార్పు దిశగా కృషి చేయుట

మిమ్మల్ని మీరు పరిశీలిస్తున్నప్పుడు, మీరు ఈ రంగంలో ఎలా పాపం చేస్తున్నారో అనే దాని గురించి పూర్తిగా నిజాయితీగా ఉండటమే మొదటి అడుగు. ఆయన ఇచ్చిన లైంగిక బహుమతిని మీరు ఎక్కడ దుర్వినియోగం చేసారో మరియు అది మీ వివాహాన్ని ఎలా ప్రభావితం చేసిందో వెల్లడించమని దేవుడిని అడగండి. ఆ తరువాత, మీరు ఏదైనా పాపం మరియు అవిధేయతను ఒప్పుకోవాలి, ఆపై దేవుడు మరియు మీ జీవిత భాగస్వామి నుండి క్షమాపణ అడగాలి. మీరు ఒప్పుకునే వరకు, ఏమీ మారదు. చివరగా, మీరు మీ ప్రవర్తనను మార్చుకోవడానికి క్రొత్త దృక్పథంతో ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలి,

మనం మన పాపాలను ఒప్పుకొని తిరిగి మంచిగా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని దేవుడు చెప్పాడు. అశ్లీల చిత్రాలలో దీర్ఘకాల భోగము యొక్క సమస్యను పరిశీలిద్దాం. అశ్లీల పాపపు అలవాటును బద్దలు కొట్టడం మరియు ఆరోగ్యకరమైన లైంగిక సంబంధాన్ని ఏర్పరచుకోవడం ఒక ప్రక్రియ. అశ్లీలతలో, ఒక లైంగిక భాగస్వామికి ఉన్నటువంటి ఎలాంటి సర్దుబాటు, తిరస్కరణ, వాస్తవ అంశం ఉండవు మరియు మీరు పూర్తి నియంత్రణలో ఉండే పరిస్థితి. అదంతా ఊహాలోకం.

పురుషులారా, నిజమైన స్త్రీతో సంభోగానికి ఆమె కోరికలు మరియు అవసరాలకు అనుగుణంగా ఉండాలి, ఇది ఊహలతో నియంత్రించబడే స్వార్థానికి వ్యతిరేకం. చెడు అలవాట్లను విడిచిపెట్టడం మరియు సంభోగ సమయంలో భార్యతో నిజమైన సాన్నిహిత్యాన్ని తిరిగి పొందడానికి భార్యతో కొంత సమయం పడుతుంది. ఇది ఇంత కష్టమని తెలిస్తే, మేము అశ్లీల చిత్రాలును ఎప్పటికి అనుమతించేవారము కామని కొంతమంది పురుషులు అన్నారు. “ఇది మీ మనస్సును తినేస్తుంది మరియు విషపూరితం చేస్తుంది, మిమ్మల్ని నియంత్రిస్తుంది మరియు మీరు దేవుడు, జీవిత భాగస్వామి మరియు పిల్లల నుండి వేరు చేయబడిన అనుభూతిని కలిగిస్తుంది” అని చెప్పే పత్రికలు, చలనచిత్రాలు, లేదా టీవీలో ఎటువంటి హెచ్చరికలు ఉండవు.

> దేనిని గూర్చియు చింతింపకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనలచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానములకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును (ఫిలిప్పీ 4:6–7).

"దేనిని గూర్చియు చింతింపకుడి " అంటే మీ సమస్యపై నిమగ్నమై ఉండకండి, అయితే విముక్తి కోసం దేవుణ్ణి నమ్మండి, ఇష్టపూర్వకంగా మరియు ఓపికగా పరిష్కారం కోసం కృషి చేయండి. మీ వివాహంలో లైంగిక సంబంధం సరిగ్గా లేకుంటే, చింతించటం మానేసి, లైంగిక ఆనందాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ఉండమని దేవుడు మీకు చెప్తున్నాడు.

మీ జీవిత భాగస్వామితో మీ సంబంధం నిమిత్తం ప్రార్థన చేయడం మరియు ఆయన ఆశీర్వాదం కోసం అడగడం ప్రారంభించండి. మార్పు కోసం కేవలం వేచి ఉండకండి, అయితే ఆయన వాక్యం ప్రకారం మీ ప్రవర్తన మరియు వైఖరిని చురుకుగా మార్చుకోండి.

స్త్రీలారా, మీరు కేవలం మీ భర్త ఆనందం కోసం శృంగారంలో పాల్గొంటున్నారా? మీకు నచ్చిన వాటిని ఆయనకి చెప్పడానికి మీరు సిగ్గుపడవచ్చు లేదా సూచనలను స్వీకరించడంలో ఆయనకి సమస్య ఉండవచ్చు. ఆయన వివాహంలోనికి తెచ్చిన నిరుత్సాహాలు లేదా తప్పుల కోసం మీరు ఆయన పట్ల ఆగ్రహాన్ని మరియు కోపాన్ని కలిగి ఉండవచ్చు. మీ వైఖరి ప్రతికూలంగా లేదా కలుషితంగా ఉంటె, మరియు మీరు దానిలో జీవిస్తున్నట్లయితే, మీరు పాపంలో జీవిస్తున్నారు. నిరంతరాయంగా చెడు ఆలోచనలతో మునిగితేలడం ద్వారా, అశ్లీలతను తన మనస్సును నింపుకోవడానికి అనుమతించే వ్యక్తి వలె మీరు కూడా పాపులయ్యారు. మీ హృదయాన్ని మార్చమని దేవుడిని అడగడానికి మీరు సిద్ధంగా ఉండాలి.

మీకు మరియు మీ జీవిత భాగస్వామికి ఈ లైంగిక చర్య బహుమతి పట్ల ఆయన హృదయాన్ని మరియు దృక్పథాన్ని వెల్లడించమని దేవుడిని అడగండి. మీరు ఆయన మాటకు అనుగుణంగా ఆయనను ఏదైనా అడిగితే, ఆయన దానిని చేస్తాడు.

> మనమేమి అడిగినను అయన మన మనవి ఆలకించునని మన మెరిగినయెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము (1 యోహాను 5:14-15).

## మిమ్మల్ని మీరు ఒకరిగా చూసుకోవడం

అన్నింటినీ తన వద్దకు తీసుకురావాలని దేవుడు చెప్పుచున్నాడు. ఈ సందర్భంలో, మీరు దేవుని వద్దకు, లేదా ఒక శరీరంగా వస్తారు. "ప్రార్థన మరియు విజ్ఞాపనల ద్వారా" ప్రతిదీ చేయాలని ఫిలిప్పీ 4 చెప్తుంది. (వచనం 6). దేవా, దయచేసి మా శృంగార జీవితాన్ని సరిచేయండి అని మీ భాగస్వామితో కలిసి ప్రార్థించుటకు ప్రయత్నించండి. మీరు ప్రార్థించేటప్పుడు, మీరు మీ సమస్యకు పరిష్కారంలో దేవుణ్ణి చేరుస్తున్నారు. కలిసి ప్రార్థించడం సమంజసమైనది ఎందుకంటే దేవుడు మిమ్మల్ని "ఒక శరీరము"గా చూస్తాడు మరియు వివాహిత జంటగా లైంగిక ఆనందాన్ని పొందే ఈ రంగంలో మీరు ఒకరిగా ఉంటారు.

మీ ప్రార్థన ఇలాంటిదే కావచ్చు.

> దేవా, మా మనస్సులను స్వస్థపరచుము మరియు మా లైంగిక సంబంధాన్ని స్వస్థపరచుము. ప్రభువా, ఈ అద్భుతమైన బహుమతి వైపు మా హృదయాలను మరియు మనస్సులను శుద్ధి చేయండి. మా స్వంత స్వార్థానికి కాకుండా మీ ఖచ్చితమైన సమయం మరియు లయ మరియు పద్ధతికి ఎలా లోబడాలో అర్థం చేసుకోవడానికి మాకు సహాయం చేయండి. ఆమెన్.

"మీ హృదయాలను, మనస్సులను కావలి కాయుడి" అని కూడా ఫిలిప్పీ 4 చెపుతుంది (వచనం 7). అదే పాత ప్రవర్తనలలో పడవేసేలా చేసే వాటి నుండి మీరు మీ మనస్సులను కాపాడుకోవాలి. "నేను నా కన్నులతో ఒడంబడిక చేసుకొంటిని. అలాంటప్పుడు కన్యకను నేనేలాగు చూచుదును?" అన్న యోబు 31:1 కంఠస్థం చేయండి. ఈ సూత్రం పురుషునికి లేదా స్త్రీకి వర్తించవచ్చు. "ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టండి" (2 కొరింథీ 10:5) అంటే, స్వార్థం, కామం లేదా ప్రతికూల ఆలోచనల ద్వారా లైంగిక చర్య బహుమతిని కలుషితం చేసే ఏవైనా మనసులోనికి వచ్చే ఆలోచనలు అని అర్థం.

స్వచ్ఛంగా మరియు సానుకూలంగా ఉండాలంటే చెడు ప్రభావాల నుండి మనల్ని మనం కాపాడుకోవడం అవసరం. వివాహ భాగస్వాముల మధ్య "ఏకత్వాన్ని" విచ్ఛిన్నం చేయడానికి ఇవి పని చేస్తాయి. అశ్లీలత, వెబ్‌సైట్‌లు, పుస్తకాలు, శృంగార నవలలు, టెలివిజన్, చలనచిత్రాలు, సోషల్ మీడియా మరియు మీ స్వంత శరీరం యొక్క ప్రతికూల దృక్పథంతో సహా మీరు శృంగారాన్ని తప్పుడు మార్గంలో వీక్షించేలా చేసేది చెడు ప్రభావం. అన్నిటిని వదిలిపెట్టాలి. దేవుని అద్భుతమైన బహుమతిని విషపూరితం చేయడానికి మన జీవితాలలోనికి మనం ఎన్నింటినో ఆహ్వానించవచ్చు. పాపాత్మకమైన సమాచారంతో మన మెదడును అక్షరాలా నిర్దేశించవచ్చు. ఇది లోపల చెత్త, బయట చెత్త. మనం ఈ చెత్తను ఉపయోగిస్తున్నప్పుడు, మన లైంగిక ఏకత్వం దెబ్బతింటుందని ఆశ్చర్యపోనవసరం లేదు.

**లోతుగా తవ్వండి**

లేఖనంలో హృదయం అనే పదం మీ మనస్సు, చిత్తం మరియు భావోద్వేగాలను సూచిస్తుంది. ఈ వచనాలు హృదయం గురించి ఏమి చెపుతున్నాయో, మన బాధ్యత ఏమిటి, విధేయత వల్ల కలిగే ఫలితం ఏమిటి? అన్నవాటిని గుర్తించండి.

> నీ హృదయములోనుండి జీవాధారాలు బయలుదేరును. కాబట్టి అన్నిటికంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము (సామెతలు 4:23).

> హృదయశుద్ధి గలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు (మత్తయి 5:8).

ఈ లేఖనాన్ని ధ్యానించండి. ఈ మాటల ప్రకారం జీవించడం ద్వారా మీ వివాహంలోనికి ఐక్యతను ఎలా తీసుకురాగలదు? మీ మనస్సును “కాపలా” కాయుటకు మీరు ఈ హెచ్చరికను ఎలా ఉపయోగించగలరు? మీరు మీ ఆలోచనల కోసం, దేవుని చిత్తాన్ని ఉల్లంఘిస్తున్నారా?

> మెట్టుకు సహోదరులారా, ఏ యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద ధ్యాన ముంచుకొనుడి (ఫిలిప్పీ 4:8).

**పాపపు ఆలోచనలు**

మీరు ఆగ్రహము, కోపంతో కూడిన ఆలోచనలతో జీవిస్తున్నారా? ఇది పాపం. మీరు మీ జీవిత భాగస్వామితో కాకుండా వేరొకరితో లైంగిక సంబంధాన్ని కోరుకోవడం, ఊహించుకోవడం, ధ్యానం చేయడం వంటివి మీకు అనిపిస్తే, మీరు ఏమి చేస్తున్నారు? దేవుడు దానిని వ్యభిచారం అంటాడు (మత్తయి 5:28). ఇది పాపం.

> వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట విన్నారుగదా, నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును (మత్తయి 5:27-28).

కొంతమంది పురుషులు తాము సంభోగిస్తున్నప్పుడు, వారు తమ జీవిత భాగస్వామిని కాకుండా ఇతర స్త్రీలను ఊహించుకుంటామని ఒప్పుకుంటారు. రతి సమయంలో ఏదో సరిగ్గా లేదని, ప్రేమ లేకుండా యాంత్రికంగా జరుగుతుందని,

భార్య భావించడం లేదని మీరు అనుకుంటున్నారా? ఈ పురుషులు తమ భార్యల పట్ల శ్రద్ధ లేకుండా స్వార్థపూరితంగా తమను తాము ఆనందపరుచుకుంటున్నారు. ఇది పాపం మరియు ఆపాలి. ఇది తప్పు, చెడు మరియు విషం.

పవిత్రత గురించి ధ్యానం చేయమని మనకు చెప్పబడింది, అంటే పురుషునికి మరియు భార్యకు దేవుడు ఉద్దేశించిన విధంగా, శృంగారం గురించి ధ్యానం చేయండి. ఒక భర్తగా, మీ భార్య ఆనందాన్ని ఆస్వాదించడం నేర్చుకోండి మరియు మీ మనసులో ఉన్న కొన్ని ఊహలకు బదులుగా ఆమెతో పంచుకోవడానికి మనసు తెరవండి. ఆమె ఉత్తేజపరచబడింది కాబట్టి మీరు కూడా ఉత్తేజపడండి. స్వంత స్వార్థపూరిత కోరిక కంటే ఆమె ఇష్టాయిష్టాలను మరియు ఆమె ఏమి చేస్తే ఆనందిస్తుందో తెలుసుకోండి.

మనం మన ఆలోచనలను బంధించి, దేవుని ఆత్మతో మరియు ఒకరికొకరు సహకరించుకోవడం ప్రారంభించాలి. సాతాను ఎల్లప్పుడూ మనలను మోసగించడానికి మరియు దేవుని బహుమతులను కలుషితం చేయడానికి పని చేస్తాడు, మంచిని తీసుకొని దానిని చెడుగా మార్చడానికి ప్రయత్నిస్తాడు.

> మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టెదము (2 కొరింథీ 10:5).

## లోతుగా తవ్వండి

ఈ విషయానికి సంబంధించి, మనం ఏమి చేయాలో మరియు ఎందుకు చేయాలో ఈ లేఖనాలు ఏమి చెప్పుచున్నాయో గుర్తించండి.

> మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును.......పరిశుద్ధతయందును ఘనతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకోవలెనో అని ఎరిగియుండుటయే దేవుని చిత్తము (1 థెస్స 4:3–4).

జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుషుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉంది గానీ, జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరంగా పాపమూ చేయుచున్నాడు (1 కొరింథీ 6:18).

> పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు. వారి మనస్సును వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడి యున్నవి. దేవుని యెరుగుదుమని వారు చెప్పుకుందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. (తీతుకు 1:15–16)

# పాఠము 4

# ఒకరియందు ఒకరు ఆనందించుట

వయసు పెరిగే కొద్దీ మన శరీరాలు మునుపటిలా ఉండవు. అందం ఎలా ఉండాలనే దాని గురించి అనేక ప్రకటనలతో పోటీ పడుతూ ఈ రంగంలో ప్రత్యేకంగా మహిళలు సవాలు చేయబడుతున్నారు. కొందరు తమ శారీరక రూపం గురించి ప్రతికూలంగా భావించడం ప్రారంభించవచ్చు మరియు అవమాన భావం కారణంగా వారి భర్తలకు దూరంగా ఉంటారు. ఇట్టి పరిస్థితులలో భర్త తన శరీరాన్ని నగ్నంగా చూడాలని భార్య కోరుకోకపోవచ్చు, కొన్ని సంవత్సరాల క్రితం తన శరీరం ఎలా కనిపించిందో ఆయనకి ఆదే చిత్రం మనసులో ఉంటుందని భయపడవచ్చు.

స్త్రీలారా, మీ భర్త యొక్క ఆనందం కోసం మూలంగా మీ శరీరాన్ని చూడాలనే మీ సుముఖతను ఇది ప్రభావితం చేస్తుంది. మీరు ఈ ఆలోచనలతో పోరాడాలి మరియు దుష్ట లేదా ప్రాపంచిక ప్రభావాలను మీ స్వీయ ప్రతీకను విషపూరితం చేయడానికి అనుమతించకూడదు. అనుబంధం అనేది భార్యాభర్తల లైంగిక అనుభవం యొక్క గుండెకాయ మరియు వృద్ధాప్యం ఎంతైనా దానిని మార్చలేదు. వయస్సుతో వచ్చే మార్పులకు అనుగుణంగా మరియు సర్దుబాటు చేయడం ఎలాగో తెలుసుకోండి. సృజనాత్మకంగా ఉండటం అనేది ఒకరికొకరు ఆనందాన్ని కలిగించడంలో మరియు మీ ప్రేమ మరియు భక్తి యొక్క బలాన్ని ప్రదర్శించడంలో భాగం.

అందం, వయస్సు లేదా శారీరక సామర్థ్యాల గురించి అయినా, ప్రతికూల శరీర రూపం గురించి వారి మెదడులో వచ్చే ప్రతి ఆలోచనను పురుషులు మరియు మహిళలు చురుకుగా తిరస్కరించాలి. మన ఆలోచనల నియంత్రణ కోసం యుద్ధం జరుగుతోంది – దేవుని సత్యానికి వ్యతిరేకంగా సాతాను అబద్ధాలు. మరియు మన జీవిత భాగస్వాములు మన మెదడులోనికి ప్రవేశించి దేవుని ఆత్మతో మనం సహకరించేలా చేయలేరు. మనం దేవుని యొక్క ఉత్తమమైనవాటి కోసం పోరాడాలి మరియు దేవుడు అందంగా సృష్టించిన దానిని సాతానును విషపూరితం చేయనివ్వకూడదు.

మనము సమస్యలను, పాపాలను మరియు ఇబ్బందుల మూలాలను కప్పిపుచ్చడానికి సమయం గడిపాము. ఇప్పుడు మనం మన ఆలోచనలను లైంగిక ఆనందం మరియు అనుభవం యొక్క సానుకూల అంశాల వైపు మళ్లిద్దాము.

## లైంగిక చర్య బహుమతి యొక్క సానుకూలత రూపం

పాత నిబంధనలో పరమ గీతము అనే పుస్తకాన్ని అధ్యయనం చేస్తున్నప్పుడు, "ఇది బైబిలులో ఉందని నేను నమ్మలేకపోతున్నాను" అని ప్రజలు ఎన్నిసార్లు చెప్తారో అని ఆశ్చర్యంగా ఉంది. ఈ అధ్యాయాలలో, మనము పురుషులు మరియు స్త్రీల గురించి చాలా నేర్చుకుంటాము. లైంగిక ఆనందం, శారీరక సాన్నిహిత్యం మరియు మానవ లైంగిక నిర్మాణ శాస్త్రం యొక్క కొన్ని అంశాలను కూడా వివరించే అధ్యాయం 7 నుండి మన దృష్టి సారిస్తాము.

ఈ పుస్తకానికి వ్యాఖ్యానం వ్రాసిన ఒక రచయిత ఈ క్రింది విధంగా చెప్పారు.

> మనం ఒక ధృవీకరించబడినట్టి, పాతదైనటువంటి అనువాద పద్ధతిని అనుసరిస్తాము – ఇది సాధారణ విధానం. మనం ఈ గీతాన్ని ముఖవిలువతో తీసుకుంటాము మరియు ఈ రోజు మనకు ఇది ఎలా వర్తిస్తుందో చూద్దాం. కొంతమంది రచయితలు శృంగారాన్ని సంతానోత్పతికి కాకుండా వేరే దేనికైనా దేవుడు ఉద్దేశించాడని నమ్ముటకు వెనుకాడుతున్నారు. అందువల్ల, వారు ఈ పుస్తకం యొక్క సాధారణ వివరణను అంగీకరించడానికి నిరాకరించారు. దేవుడు, లేఖనం యొక్క ప్రామాణికతలో శృంగారం (వివాహంలో కూడా) గురించిన వివరాలను ఎప్పటికీ అనుమతించడు అని వారు చెప్తారు. కాబట్టి ("ఇది ఒక రూపకం"), చేజార్చబడింది ("సరే, దాని అర్థం అది కాదు") మరియు ఉపమానంగా చెప్పబడింది. ("ఇది దేవుని మరియు ఆయన ప్రజల యొక్క చిత్రం") అని, గీతం యొక్క సాధరణ అర్థం కప్పివేయబడింది. ఈ పుస్తకం రూపకాలు మరియు ఇతర చిహ్నాలతో నిండి ఉంది, అయితే ఎప్పుడూ ఒకే ఉపమానంగా కాదు. బదులుగా, ఇది దేవుడు ఉద్దేశించిన విధంగా ఆదర్శప్రాయమైన వివాహిత ప్రేమ యొక్క చిత్రం. [8]

దయచేసి గమనించండి: ఈ వచనాలను వివరించడానికి మనం ఉపయోగించే వివరణ “సాధారణ సంస్కరణ”గా పరిగణించబడుతుంది, కొన్నిసార్లు దీనిని “అక్షర విధానం”గా సూచిస్తారు. మనం “క్రైస్తవ శాస్త్రీయ” వీక్షణను మినహాయించడం లేదు, ఇది ఈ వచనాలకు కూడా వర్తిస్తుంది.

మీరు ఈ లేఖనాల ద్వారా చదువుతున్నప్పుడు, శరీరం యొక్క వర్ణనలను మరియు లైంగిక సంబంధం యొక్క అభిరుచి మరియు ఉత్సాహాన్ని గమనించండి.

రాజవంశములో పుట్టినదానికి నువ్వు.
పాద రక్షలు ధరించిన నీ పాదాలు ఎంత అందంగా ఉన్నాయి
నీ ఊరువులు శిల్ప కళాఖండాలై ఆభరణ హారాల్లాంటివి

నీ నాభి వలయాకార కళశంలా ఉంది
మిశ్రమైన ద్రాక్షారసం అందులో ఎప్పుడూ వెలితి కాకుండా ఉంటుంది
కలువలు పరివేష్టించిన గోధుమరాశిలా ఉంది నీ నడుము

నీ స్తనద్వయం కవల జింకపిల్లల్లా ఉన్నాయి

నీ మెడ దంతం గోపురంలాంటిది
నీ కండ్లు హెష్బోనులో బత్‌రబ్బీం ద్వారా దగ్గర ఉన్న తటాకాలతో సమానంగా ఉన్నాయి
నీ ముక్కు దమస్కువైపు చూచే లెబానోను శిఖరంలాంటిది

నీ తల కర్మెలు పర్వతంలాగా ఉంది
నీ తల వెంట్రుకలు ఊదారంగు గల నూలుపోగు వంటిది
నొక్కులు తిరిగిన నీ శిరోజాలకు రాజు వశమౌతున్నాడు

నా ప్రియసఖీ! నీ అందం ఎంతో గొప్పది!
నువ్వు మనోజ్ఞ రూపిణివి!
ఎంతో ఆనందం కలిగించేదానివి!

తాటిచెట్టులాగా నీవు వంకర లేనిదానివి
నీ స్థనాలు గెలలలాగా ఉన్నాయి

తాటిచెట్టు ఎక్కుదామనుకొన్నాను
దాని కొమ్మలు పట్టుకుంటాను
నీ స్థనాలు ద్రాక్షగెలల్లా ఉంటాయి
నీ శ్వాసలోనుంచి ఆపిలు పండ్ల వాసన వస్తుంది

నీ నోరు శ్రేష్టమైన ద్రాక్షారసంలా ఉంటుంది

ఆ మేలికరం ద్రాక్షారసం నా ప్రియుడికి రుచిగల పానీయం
నిద్రపోయేటప్పుడు కూడా అది పెదవులలో మెల్లగా ప్రవిస్తుంది (పరమ 7:1-9).

1వ వచనం, “ఎంత అందంగా” అని మొదలవుతుంది, భర్త అయిన సొలొమోను తన భార్యతో మాట్లాడుతున్నాడు. “చెప్పులలో నీ పాదాలు ఎంత అందంగా ఉన్నాయి.” అది మనకు అర్థమవ్వదు, అయితే ప్రభువును స్తుతించండి. ఇక్కడ ఉపయోగించిన లైంగిక అవయవం మనిషి కళ్ళు అని గమనించండి.

ఆమె ఎంత అద్భుతంగా ఉందో మొదటి నాలుగు వచనలలో ఆయన ఉద్దేశాన్ని మీరు చూస్తున్నారా? పురుషులారా, మీరు కూడా ఈ వ్యక్తి వలె మీ భార్యను ఇలా మెచ్చుకున్నారా? ఆయన నిజంగా ఆమె గురించి అందంగా భావించే అన్ని

విషయాలతో నిమగ్నమై ఉన్నాడు మరియు మన భార్యలతో మనం ఆనందించగలగాలి అని దేవుడు చెపుతున్నాడు. భార్యలారా, మీ భర్త మిమ్మల్ని ఇలా చూడనివ్వడానికి మీరు సిద్ధంగా ఉన్నారా?

ఆ తరువాత 6–9 వచనాలు ఆమె అందాన్ని మెచ్చుకోవడం కంటే ముందుకు వెళుతున్నట్లు చూపిస్తుంది మరియు ఆయన ఆమెను శారీరకంగా అనుభవించడం ప్రారంభిస్తున్నాడు.

ఒక ప్రసిద్ధ వ్యాఖ్యానం ఈ క్రింది విధంగా చెపుతుంది.

> ప్రియురాలి యొక్క నాభిని గుండ్రని ద్రాక్షారస కలశంతో పోల్చడాన్ని ఒక దృశ్య పోలికగా తీసుకుంటే, అది వింతగా ఉంటుంది. ఆమె శరీరం ద్రాక్షారసం వలె కోరదగినది మరియు మత్తుగా ఉందని ప్రేమికుడి అర్థం. (4:10). అలాగే ఆమె నడుమును గోధుమల గుట్టతో పోల్చడాన్ని కూడా దృశ్యమానంగా తీసుకున్నట్లయితే, అది అసంబద్ధంగా ఉంటుంది. పురాతన పాలస్తీనాలో గోధుమలు ప్రధాన ఆహార వనరులలో ఒకటి (ద్వితీ 32:14; 2 సమూ 4:6; 17:28). ఆ విధంగా ఆయన భార్య ఆయన "ఆహారం" (గోధుమలు) మరియు "పానీయం" (ద్రాక్షారసము) రెండూనూ, అంటే, ఆమె ప్రేమ యొక్క శారీరక వ్యక్తీకరణలు, ఆయనని పోషించి సంతృప్తిపరిచాయి అని అర్థం.[9]

మనం ఈ అధ్యాయంలో కొనసాగుతున్నప్పుడు, సొలొమోను భార్య ఆయన ప్రశంసలకు స్పందిస్తుంది.

> ఆ సృష్ట ద్రాక్షారసము నా ప్రియునికి మధుర పానీయము అది నిద్రితుల యధరములను ఆడజేయును. నేను నా ప్రియునిదానను అతడు నాయందు ఆశాబద్ధుడు (పరమ 7:9–10).

ఆమె పాదాలు, వంపుల తొడలు, నాభి, నడుము, రొమ్ములు, మెడ, కళ్ళు, ముక్కు మరియు జుట్టును బట్టి సొలొమోను ఏమనుకుంటున్నాడో చూద్దాము. ఆపై ఆయన ఆమె శరీరం, ఆమె రొమ్ములు మరియు ఆమె నోటిని అనుభవించడం ప్రారంభిస్తాడు.

## లైంగిక చర్య యొక్క దృశ్యమాన కోణం

ఇది లైంగిక ఆనందం. ఒక మహిళ యొక్క శరీరం అందంగా ఉంటుంది, మరియు అది గొప్ప ఆనందాన్ని తెస్తుంది. దేవుడు స్త్రీలను సృష్టించినప్పుడు, ఆయన ఏమి చేస్తున్నాడో ఆయనకి తెలుసు, మరియు ఒక పురుషునికి, స్త్రీ శరీరం కంటే భూమిపై కోరదగినది మరొకటి లేదు. ఒక స్త్రీ మరొక స్త్రీ శరీరంలో అందాన్ని చూడగలదు, లైంగిక మార్గంలో కాదు, అయితే ఒక స్త్రీని సృష్టించినప్పుడు దేవుడు ప్రత్యేకమైన దానిని చేశాడని ఆమెకు తెలుసు.

పురుషులారా, మీ చుట్టుపక్కల అనేక మంది స్త్రీలు ఉంటారు, అయితే మనం మన లైంగిక సంబంధాన్ని భార్య సందర్భంలో మాత్రమే చూడాలి. మనిషి యొక్క ప్రధాన లైంగిక అవయవాలలో ఒకటి ఆయన కళ్ళు, అని సొలొమోను పురుషులకు లైంగిక ప్రేరేపణ గురించి ముఖ్యమైన విషయాన్నీ బోధించాడు. భార్యలారా, మీరు మీ భర్త నుండి లైంగిక ఆనందానికి సంబంధించిన ఈ అంశాన్ని నిలిపివేసినట్లయితే, దానిని ఒప్పుకోండి మరియు మీ సంబంధంలోనికి రావడానికి ఈ అభ్యాసాన్ని అనుమతించండి.

## శారీరిక స్పర్శ మరియు లైంగిక చర్య

సొలొమోను ఆమె శరీరాన్ని తాకాడని కూడా లేఖనం చెపుతుంది. పరస్పర ఆనందాన్ని ప్రేరేపించడానికి మన చేతులను ఉపయోగించడం మంచి మార్గం. సొలొమోను తన భార్య శరీరమంతా చేతులు కదుపుతున్నాడు. పదబంధం, "మీ నాభి మండలాకార కలశము దానిలో మిశ్రిత పానీయం లేదు" (వచనం 2), అన్న పదబంధం, ఆయన నోటి వినియోగాన్ని సూచిస్తోంది. ఆపై సొలొమోను ఆమె రొమ్ములను పట్టుకోవడాన్నిసూచుస్తున్నాడు. స్త్రీ మరియు పురుషులకు గొప్ప లైంగిక ఆనందాన్ని కలిగించే రొమ్ములను పట్టుకోవడంలో అద్భుతమైన అనుభూతి ఏదో ఉంది. వారు నిజంగా అందంగా మరియు అద్భుతంగా ఉంటాయి.. దేవుడు ఈ ప్రశంసను, కోరికను మరియు ఆనందాన్ని అనుభవించే సామర్థ్యాన్ని మనలో ఉంచాడు.

## వ్యక్తిగత పరిశుభ్రత మరియు లైంగిక చర్య

ఆమె " జల్దరుఫల శ్వాస" (వచనం 8) వ్యక్తిగత పరిశుభ్రత గురించి త్వరిత గుర్తు. ఇది పురుషులు మరియు మహిళలకు వర్తిస్తుంది. మన ఆకర్షణ గురించి, మన పరిశుభ్రత గురించి మరియు మనోభావాన్ని విచ్ఛిన్నం చేసే నోటి దుర్వాసన లేక ఇతరమైన వాటి గురించి తెలుసుకుందాం. స్నానం చేయండి, లేదా కలిసి చేయండి అది ఇంకా మంచిది. వేశ్యలు పరిమళాన్ని వారిపైనే కాకుండా పానుపు మీద కూడా జల్లుతారు, కాబట్టి అద్భుతమైన సువాసన లైంగిక అనుభవంతో ముడిపడి ఉంది (సామెతలు 7:16-17).

భార్యాభర్తలారా, మీకు అది అర్థమయిందా? ఇది ఒకరికొకరు లైంగిక ఆనందాన్ని కలిగించే ఉద్దేశ్యంతో మనకు దేవుని వాక్యం నుండి అద్భుతమైనది మరియు సూటిగా ఉంది.

## స్త్రీ మాట్లాడుతుంది

"నిద్రపోయేవారి పెదవులను మెల్లగా కదిలించడం" (వచనం 9) అని సొలొమోను భార్య చెపుతుంది. ఇక్కడ ముఖ్య పదం 'సున్నితంగా, మృదువుగా, అయితే కరుకుగా లేదా తొందరపాటు కాదు, అయితే ఓర్పు మరియు మృదుత్వంతో'' అంతే అయితే నిర్లక్ష్యంగా లేదా స్వార్థపూరితంగా మీ స్వంత సంతృప్తి లేదా ఆనందం కోసం మాత్రమే చింతించకూడదు అని సూచిస్తుంది.

కొంతమంది భార్యలు తమకు ఉన్నదంతా సంభోగమే అంటున్నారు. ఆయన సంభోగిస్తాడు అంతే అయిపోయినట్టే. ఆయన తన భావప్రాప్తికి చేరుకుంటాడు మరియు ప్రక్కకు తిరిగి పడుకుంటాడు అని చెప్తారు. ఒక భార్య తనకు రెండుసార్లు మాత్రమే భావప్రాప్తి కలిగిందని, ఈ రంగంలో సంతృప్తి చెందలేదని చెప్పింది. ఇది ఎలా కావచ్చు?

మీ గత చరిత్ర, మీ బాధలు మరియు గాయాలు ఏమైనా, దేవుడు మిమ్మల్ని స్వస్థపరచ గలడు. భర్తలారా, మీరు శ్రద్ధవహించాలి మరియు సున్నితంగా ఉండాలి. భార్యలారా, మీకు ఏమి ఎలా కావాలో ఆయనకి చెప్పాలి. బహుశా మీరు మీ భర్త చేతికి నూనె రాసి, మిమ్మల్ని ఎలా మెప్పించాలో ఆయనకి చూపించాలి. చాలామంది భర్తలు తమతో ప్రేమలో ఉన్న స్త్రీకి ఇష్టపూర్వకంగా సేవ చేస్తారు.

## సంభాషణ లేదా సమాచారం మరియు లైంగిక చర్య

మంచి లైంగిక చర్యకు సంభాషణ మరియు బహిరంగ చర్చ అవసరం. కలిసి మంచి ఆహారాన్ని ఆస్వాదించడం కంటే దేవుడు ఇచ్చిన బహుమతిగా శృంగారాన్ని ఆస్వాదించడం వివాదాస్పదమైనది కాదు. మీరు దానిని ఆలా చూడగలరా?

భార్యామణి, నీకు టీ ఇష్టమా? మీ భర్త మీకు కప్పు టీ చేస్తుంటే, అది మీకు నచ్చినట్లు కావాలా లేదా ఆయనకి నచ్చినట్లు కావాలా? మీకు ఇది ఎలా నచ్చిందో ఆయనకి ఎప్పుడూ చెప్పకపోతే మీరు కలత చెందుతారు మరియు దానిని సరిగ్గా చేయనందుకు ఆయనని బాధ్యులుగా చేస్తారా? మీకు ఎంత చక్కెర, ఎన్ని పాలు ఇష్టమో మీరు ఇప్పటికీ ఆయనకి చూపించగలరా? మీకు ఏ కప్ బాగా నచ్చుతుందో ఆయనకి చెప్పడంలో మీకు సమస్య ఉందా?

అవును, లైంగిక చర్య కంటే టీ గురించి మాట్లాడటం సులభం, అయితే లైంగిక చర్య చాలా ముఖ్యమైనది. మీ జీవిత భాగస్వామిని సంతోషపెట్టే వాటి గురించి ముఖ్యంగా లైంగిక ఆనందంలో శ్రద్ధ వహించడం నేర్చుకోండి. మరియు ఇష్టపడని వాటి గురించి తెలుసుకోండి, ఎందుకంటే వాటిని అంటిపెట్టుకుని ఉండటం స్వార్థం. అది మీ సంబంధాన్ని దెబ్బతీస్తుంది.

ఈ రంగంలో ఒక దంపతుల జంట నిజమైన ప్రేరణ. ఈ ఇద్దరు వ్యక్తులు, వారి యాభై సంవత్సరాల మధ్య వయస్సులో, అత్యంత ముచ్చటైన, అత్యంత సంతోషకరమైన జంట, మరియు వారు సంతృప్తికరమైన లైంగిక జీవితాన్ని గడిపారు. వారిద్దరికీ ఇంతకుముందు వివాహాలు అయ్యాయి, అవి క్రైస్తవులు కాకముందే విఫలమయ్యాయి. వారు కలుసుకున్నప్పుడు, వారు వివాహానికి ముందు మరియు వివాహం తరువాత లైంగిక సంబంధాలలో చేసిన అవే తప్పులను ఇక చేయకూడదని దేవునికి మరియు ఒకరికొకరికి ఒప్పందం చేసుకున్నారు. వారు సమస్యలను ఎదుర్కొన్నారు మరియు వారి లైంగిక జీవితం సంతృప్తిగా ఉంటుందని నిర్ణయించుకున్నారు. మరియు వారు వారి ఇరవైలలో ఉన్న అనేకమంది వ్యక్తుల కంటే మెరుగైన లైంగిక సంబంధ జీవితాన్ని కలిగి ఉన్నారు. అది నిజమైన ప్రణాళిక.

మీరు చిక్కుకుపోయారని భావిస్తే, మరియు తదుపరి ఏమి చేయాలో తెలియకపోతే లేదా ఈ రంగాన్ని మరింత లోతుగా అన్వేషించడంలో మీకు సహాయపడటానికి కొన్ని ఆచరణాత్మక చర్యలు తీసుకోవడంలో మీకు సహాయపడే వనరుల జాబితా క్రింద ఉంది. ఇది పూర్తి జాబితా కాదు, మేము ఈ వనరులలో అందించిన ప్రతిదానిని అంగీకరించడం లేదా తిరస్కరించడం లేదు. ఇది ఈ ప్రయాణంలో మీకు సహాయం చేయడానికి విషయాలు వ్రాసిన క్రైస్తవ రచయితల నమూనా.

**దంపతుల కోసం పుస్తకాలు**

*What the Bible says about Love, Marriage, and Sex* by David Jeremiah
Solomon on Sex by Joseph C. Dillow

*Intimacy Ignited: Conversations Couple to Couple: Fire Up Your Sex Life with the Song of Solomon by*

Dr. Joseph and Linda Dillow and Dr. Peter and Lorraine Pintus

*The Gift of Sex: A Guide to Sexual Fulfillment* by Clifford and Joyce Penner

*Intended for Pleasure: Sex Technique and Sexual Fulfillment in Christian Marriage* by Ed Wheat MD and Gaye Wheat

*Sex and the Supremacy of Christ* by John Piper and Justin Taylor

**స్త్రీల కోసం**

*No More Headaches: Enjoying Sex & Intimacy in Marriage* by Dr. Juli Slattery

# పాఠము 5

# ఒక గొప్ప లైంగిక సంబంధ జీవితం

## ఒక గొప్ప లైంగిక సంబంధ జీవితం

సగటున, ఒక స్త్రీ భావప్రాప్తి పొందాలని కోరుకోనప్పుడు తన భర్తతో ఎంత తరచుగా లైంగిక చర్యలో పాల్గొంటుంది? తరచుగా. స్త్రీకి భావప్రాప్తి పొందుటకు సుముఖంగా లేకపోయినా, లేక తనకు భావప్రాప్తి కలగకపోయినా తన భర్తను సంతోషపెట్టడం సర్వసాధారణం. భావప్రాప్తి తరచుగా అనుభవించడానికి స్త్రీ యొక్క కోరిక సాధారణంగా పురుషుడి వలె బలంగా ఉండదు. నెలలో అండము విడుదలయ్యే సమయంలో ఆమె కోరిక గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. కాబట్టి భర్తలు ఈ లేఖనం నుండి ప్రయోజనం పొందవచ్చు.

> కక్షచేతనైనను వృధాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయంగా మనస్సు గలవారై యొకనినొకడు తనకంటే యోగ్యుడని యెంచుచుచు, మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమేగాక ఇతురుల కార్యములను కూడా చూడవలెను (ఫిలిప్పీ 2:3–4).

ఇతరులను మనకంటే ఉన్నతంగా చూడాలని, వారి గురించి ఎక్కువ శ్రద్ధ వహించాలని దేవుడు చెపుతున్నాడు. ఈ ప్రేమ మరొకరి వ్యయప్రయాసలతో స్వీయ–ఆసక్తితో ఆక్రమించబడలేదు. ఈ వైఖరి మంచి, పరస్పర సంతృప్తికరమైన లైంగిక జీవితం ద్వారా ఏర్పడుతుంది .

స్త్రీలు లైంగిక ప్రేరేపణకు, శరీరంలోని అనేక మంచి భాగాలను కలిగి ఉంటారు, అయితే సంభోగం ద్వారా భావప్రాప్తికి చేరుకోవడానికి చాలా కష్టపడే మహిళలు కూడా ఉన్నారు. మరియు అనేక మంది పురుషులు, వారి లైంగిక సాంకేతిక నిర్మాణము మరియు అజ్ఞానం కారణంగా, సంభోగం అనేది లైంగిక అనుభవానికి నిర్వచనం అని వారి మెదడులో స్థిరపడిపోతారు. మిమ్మల్ని మీరు ఎందుకు పరిమితం చేసుకోవాలి? మీ భార్య సంభోగంలో లైంగిక ఆనందాన్ని పొందలేకపోతే, మీరు ఇతర మార్గాలలో లైంగిక ఆనందాన్ని అనువర్తించుటకు మరియు జోడించడానికి సిద్ధంగా ఉన్నారా?

## సంభాషించడం తప్పనిసరి

ప్రశాంతత మరియు సంతృప్తికరమైన శారీరక సంబంధానికి దారితీసే తరచుదనం, సృజనాత్మకత మరియు సంభాషణను స్థాపించుటను తెలుసుకోవడానికి, అన్వయించడానికి  మరియు సహకరించడానికి సిద్ధంగా ఉండండి. చర్చ కోసం తెరవబడిన అంశాలలో శైలి, తరచుదనం, సాంకేతికత, ఆనందం యొక్క మౌఖిక వ్యక్తీకరణలు మరియు మరిన్ని ఉన్నాయి. అంటే అవతలి వ్యక్తిని సంతృప్తి పరచడానికి మీరు మీ ప్రయత్నాన్ని వేగవంతం చేయాల్సి రావచ్చు. ఉదాహరణకు, ఒక జంట వారానికి ఒకటి లేదా రెండుసార్లు శృంగార లక్ష్యం అని నిర్ణయించుకుంటే, అది పరస్పర నిర్ణయం అయి ఉండాలి మరియు ఇద్దరూ ఆ లయను కొనసాగించడంలో పని చేయాలి. కొన్నిసార్లు ఒకరినొకరు గౌరవించుకోవడానికి త్యాగం అవసరం.

పురుషులారా, మీరు సంభోగం లేకుండానే భావప్రాప్తికి చేరుకోవచ్చు. కొందరు జంటలు నూనెలు లేదా తైలాలు ఉపయోగిస్తారు. ఈ సూచనతో, అప్పుడప్పుడు పురుషులు, "నా భార్య వేశ్య కాదు" అని చెప్పేవారు. ఇది బైబిలు స్పందన కాదు. లైంగిక పరాకాష్టకు చేరుకోవడానికి ఔషధం వాడినందుకు ఆమెను వేశ్యతో ఎందుకు పోలుస్తారు? ప్రాపంచిక ప్రభావాలు శృంగారాన్ని తారుమారు చేయగలవు మరియు ఆనందంతో ప్రయోగాలు చేయడంలో మనల్ని గొర్రెలవంటి వారముగా చేస్తాయి.

సంభోగం లేకుండా లైంగిక ఆనందం గురించి మీకు సమాచారం కావాలంటే, సహాయం చేయడానికి సలహాదారులు మరియు పుస్తకాలు ఉన్నాయి. మొదట, సంభాషించడం ఇబ్బందికరంగా అనిపించవచ్చు, అయితే అభ్యాసంతో ఇది సులభం అవుతుంది. ఫిర్యాదు చేయడం లేదా విమర్శించడం మానుకోండి, అయితే, "హనీ, మనం కొంచెం నెమ్మదించగలమా," లేదా "నేను ప్రస్తుతం సిద్ధంగా లేను, అయితే నేను మిమ్మల్ని సంతోషపెట్టాలనుకుంటున్నాను, కాబట్టి ఈసారికి ఇలా సరిపెడదాము సరేనా?" అన్నటువంటి సానుకూల సూచనలు మరియు వ్యాఖ్యలకు కట్టుబడి ఉండండి.

## మన మధ్య వ్యత్యాసాలు

అనేక వివరాలు శృంగారం కోసం స్త్రీ యొక్క మానసిక స్థితిని ప్రభావితం చేస్తాయి. పురుషుడు కొంత చర్మ సౌందర్యాన్ని చూసి, కొంత తైలాన్ని వాడవచ్చు మరియు పాల్గొనవచ్చు. చాలామంది మహిళలకు, ఇది అలా వర్తించదు. కొంతమంది పిల్లలు, ఉద్యోగం, శారీరక అలసట, ఋతు చక్రం, ఆర్థిక ఇబ్బందులు మరియు కొన్ని వివాహ సవాళ్ల వలన, మంచి ఉత్సాహంలోనికి రావటానికి ఎక్కువ భారం ఉన్నట్టు అనిపిస్తుంది. పురుషులు తమ మగసిరిని నిరూపించుకోవడానికి ఆమెను ప్రేరేపించాలని అనుకోవచ్చు లేదా ఇకపై ఆమెను ఉత్తేజపరచలేకపోతున్నామని అనుకోవచ్చు. అయితే మీ భార్యను భావప్రాప్తి చెందమని బలవంతం చేయడం ఆమెను నిరాశపరుస్తుంది మరియు శృంగారం యెడల ప్రతికూల వైఖరిని ఉత్పత్తి చేస్తుంది. ఒక మంచి భార్య భావప్రాప్తిని పొందాలన్న కోరిక లేనప్పుడు కూడా తన భర్తతో లైంగికంగా పాల్గొనవచ్చు, ఆనందించవచ్చు. పురుషులారా, మన భార్యలతో అవగాహనతో జీవించాల్సిన బాధ్యత మనపై ఉంది (1 పేతురు 3:7).

లైంగిక కోరిక సాధారణంగా మహిళల కంటే పురుషులకు ఎక్కువగా వస్తుంది. ఇది స్వార్థం కాదు, అది కేవలం పురుషుడు తయారుచేయబడిన విధానం. అయితే, ఒక జంటపరంగా తరచుదనం గురించి చర్చిస్తున్నప్పుడు, “నేను ప్రతిరోజూ శృంగారాన్ని కోరుకుంటాను కాబట్టి, ఇందుకు నేను అర్హుడిని అని ఆయన చెప్పడము సరికాదు, లేదా “నాకు నెలకు ఒకసారి మాత్రమే కావాలి, కాబట్టి ఆవిధంగా ప్రణాళిక చేద్దాము” అని ఆమె చెప్పడము సరికాదు. అనేక మంది దంపతులు ఆయన అవసరాల నుండి ఆమె అవసరాలతో పోటీపడతారు కాబట్టి ఇద్దరూ ఎక్కువ సమయం ఒత్తిడికి లోనవుతారు. బదులుగా, అనేక సంవత్సరాలు నిరాశకు గురైనప్పటికీ, ఇద్దరు కలిసి ఒక ఆమోదయోగ్యమైన గమనాన్ని స్థాపించండి. లైంగికంగా కలిసి ఆనందించడానికి తరచుదనాన్ని అంగీకరించడం ముఖ్యం. మరియు, ఖచ్చితంగా, ఒకరు స్వీకరించవలసిన సందర్భాలు ఉంటాయి, అయితే అది ప్రేమ.

## కలిసి ప్రయోగించాలి

పంచుకునే ప్రతి విషయం గురించి సంభాషించాలి. మీరు ప్రయోగాలు చేయడం ప్రారంభించినప్పుడు, మీ నోళ్లు, వేళ్లు, చేతులు మరియు కళ్ళు ఉపయోగించి భౌతికంగా ఏకమగుట ద్వారా, ఇద్దరికీ ఏది నచ్చుతుందో తెలుసుకోవడమే మీ లక్ష్యం. ఒక మంచి భార్య, లైంగికంగా తన భర్త అసౌకర్యమైనది ఏదైనా చేస్తుంటే ఆయనతో మాట్లాడతుంది మరియు భర్త విని సర్దుకోవాలి..

కొంతమంది దంపతులు ప్రతి ఒక్కరికి ఏది ఆమోదయోగ్యమైనదో ఆలోచించడానికి సిగ్గుపడతారు. ప్రతిదీ పరవాలేదా? అంగ సంపర్కము పరవాలేదా? “నేను చేస్తాను” అని చెప్పే ముందు దీని గురించి చర్చించడం ముఖ్యం. భార్యకు ఇది ఇష్టం లేక పోవచ్చు లేదా ఆమెకు ఏది ఇష్టమో తెలియకపోవచ్చు. అనేక మంది యువకులకు వారి తల్లిదండ్రులు శృంగారంలో విజయం ఎలా సాధించాలో చెప్పుటకు బదులు దానికి దూరంగా ఉండాలని చెప్పారు. దంపతులు తప్పనిసరిగా వారి హద్దుల గురించి, వారి హృదయాలను మరియు మనస్సులను కాపాడుకోవడం గురించి మరియు ఒకరికొకరు వ్యక్తిగత అభిప్రాయం ఇవ్వడం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడుకోవాలి (సామెతలు 4:23). వారు తమ లైంగిక సంబంధాన్ని సాతాను నుండి కాపాడుకోవాలి, వాడు దానిని విషపూరితం చేయడానికి తాను చేయగలిగినదంతా చేస్తాడు.

## ఆమె అవసరాలను తీర్చడం

సొలొమోను యొక్క పరమ గీతం, “నేను నా ప్రియునిదానను, అతడు నాయందు ఆశా బద్ధుడు” (7:10) అని చెపుతుంది. పెద్దమనుషులారా, స్త్రీ సురక్షితంగా ఉండాలంటే ఏమి అవసరమో మనం చాలా నేర్చుకున్నాము. మీరు ఆమెను ప్రేమిస్తున్నారని మరియు దేవుని తారువాత ఆమె మీ మొదటి ప్రాధాన్యత అని చూపించి, ఆమెను పోషించాలి మరియు ఆదరించాలి. మీరు వీటన్నింటిని విశ్వసించకపోతే మరియు స్థిరంగా అన్వయించుటకు మీ వంతు కృషి చేయకపోతే, మీ భార్య సహకారం పొందడంలో గొప్ప విజయాన్ని ఆశించవద్దు. తన భర్త తనను దేవుడిచ్చిన అమూల్యమైన బహుమతిగా పరిగణిస్తున్నాడని మరియు ఆయన తనకు ముఖ్యమైన మరియు కావాల్సిన అనుభూతిని కలిగిస్తున్నాడని సొలొమోను భార్య ప్రపంచానికి చెపుతుంది.

మీ కోరిక ఆమెపై ఉందని, మీరు ఆమెకు అవసరమైనది మీకు తెలుసని మరియు ఆమె సాంగత్య అవసరాలను తీర్చడానికి కృషి చేస్తున్నారని మీ భార్యకు తెలుసా? ఆమె మీ అవసరాలకు కూడా స్పందించాలనుకునేంత ఆశీర్వాదం పొందిందా?

అవును / కాదు

> పురుషులారా, మీరును మీ భార్యను ప్రేమించుడి. అటువలె క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి – తన్ను తాను అప్పగించుకొనెను (ఎఫెసీ 5:25).

## ఒక స్త్రీ యొక్క చొరవ

నా ప్రియుడా, లెమ్ము రమ్ము మనము పల్లెలకు పోదము గ్రామసీమలలో నివసింతము" (7:11) అని సొలొమోను భార్య చెప్పినప్పుడు, స్త్రీలు పరిగణించవలసిన ముఖ్యమైన విషయాన్ని సొలొమోను పరమ గీతము వెల్లడిస్తుంది. తనను తాను ఆయనకి ఎలా అప్పగించాలనుకుంటున్నదో ఆమె వివరిస్తుంది. ఇది ఒక సంబంధంలో లైంగిక చర్యను ప్రారంభించడానికి సంబంధించినది. మీ వివాహంలో ఎక్కువగా శృంగారాన్ని ఎవరు ప్రారంభిస్తారో మీకు తెలుసా? మీకు ఖచ్చితంగా తెలుసు. అది మీరే అయితే, మీ పురుషుడు మీ పట్ల లైంగిక కోరికను వ్యక్తపరుస్తున్నప్పుడు, అవును, కాదు, బహుశా, తరువాత, రేపు లేదా మరేదైనా చెప్తారా.

"స్త్రీలారా, సొలొమోను భార్య ఆయనతో ద్రాక్షతోట గురించి మరియు ఆయనని అన్ని విధాలా సంతోషపరచే అన్ని విషయాల గురించి మాట్లాడుతున్న దృశ్యాన్ని మీరు చూస్తున్నప్పుడు, ఆమె ముఖకవళికలు, వైఖరి, మరియు శరీర భంగిమను ఊహించడానికి ప్రయత్నించండి. "ఈ రాత్రి నీకు శృంగారం కావాలా? రా అయితే దీనిని తీసుకుందాం" అని ఆమె చెప్పడం లేదు.

మీరు చివరిసారిగా బొమ్మలాగా సిద్ధపడి, ఆయన నీ ప్రేమికుడని మరియు నీవు అతనితో పాటు అనుభవించడానికి సిద్ధంగా ఉన్నావని ఆయనకి తెలియజేసే విధంగా ఆయన వద్దకు వెళ్లింది ఎప్పుడు? ఆలా చేస్తే భర్త ఎంత సంతోషిస్తాడో తెలుసా?

స్త్రీలు స్థిరంగా ఉపక్రమించాల్సిన అవసరం లేదు, అయితే అప్పుడప్పుడు వైఖరిని తనిఖీ చేయండి. తరచుదనాన్ని అంగీకరించడం ఒక ప్రారంభ మెట్టు. మీ భర్త ఉపక్రమిస్తాడని ఎల్లప్పుడూ వేచి ఉండకండి లేదా దానిని వైద్యునితో ఒక అపాయింట్‌మెంట్ లాగా పరిగణించకండి. మీరు కొన్నిసార్లు ఉపక్రమించండి మరియు దానిని ప్రత్యేక సమయంగా చేసుకోండి.

## ఒకరినొకరు ఆశీర్వదించుకోవడం (సంతోషపెట్టుకోవడం)

లైంగిక చర్య అనేది దేవుని నుండి వచ్చినది. ఆయన వాక్యంలో, పురుషులు మరియు స్త్రీలకు అది ఒక సందేశం. భార్యాభర్తల కోసం లైంగికంగా సృష్టించిన అందాన్ని దేవుడు బయలు పరుస్తున్నాడు మరియు నిజంగా దానితో మనల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాడు. మనం ఆనందించే మరియు ఒకరినొకరు సంతోషపరచే తన పద్ధతుల యొక్క రహస్యాలను మనకు ఇస్తున్నాడు.

> భర్త భార్యకును ఆలాగుననే భార్య భర్తకును వారి వారి ధర్మములు నడుపవలెను. భర్తకేగాని భార్యకు తన దేహముపైని అధికారములేదు; ఆలాగుననే భార్యకే గాని భర్తకు తన దేహముపైని అధికారము లేదు. ప్రార్థన చేయుటకు మీకు సావకాశము కలుగునట్టు కొంత కాలము వరకు ఉభయులు సమ్మతి చొప్పుననే తప్ప, ఒకరినొకరు ఎడబాయకుడి. మీరు మనస్సు నిలపలేకపోయినప్పుడు సాతాను మిమ్మును శోధింపకుండునట్టు తిరిగి కలిసికొనుడి (1 కొరింథీ 7:3–5).

భార్యాభర్తలిద్దరికీ ఒకరి శరీరంపై ఒకరికి అధికారం ఉందని దేవుడు చెపుతున్నాడు, మరియు ఇది నేడు ప్రజాదరణ పొందని సవాలు. దీనిని మిగిలిన వచనంతో కలపండి. ప్రతి ఒక్కరు, మనం చూపవలసిన ఆప్యాయతలు అంటే, ఎదుటి వారు అర్హులని మనం భావించే ఆప్యాయతలు లేక మనకు ఇవ్వాలనిపించే ఆప్యాయతలు కాకుండా, ఒకరికొకరు భార్యాభర్తలవలె ఆప్యాయతలను పంచుకోవాలని చెప్పబడ్డారు, ఇది దేవుని సూచన, మరియు మనం ఒకరినొకరు ఈ విధంగా చూసుకోవాలి, దీని గురించి మాట్లాడుకోవాలి మరియు స్వార్థం నాశనం చేయగలదని గ్రహించాలి.

లైంగిక చర్యను ఒక బహుమతిగా లేదా పనితీరు ఆధారిత కార్యకలాపముగా పరిగణిస్తే అది తీవ్రమైన సమస్య. తన భారాన్ని మోయటంలేదని లేక ఏదో ఒక విధంగా విఫలమవుతున్నారని లేదా వారి అంచనాలకు తగ్గట్టుగా లేరని భావిస్తే, "నేను పాల్గొనను, మిమ్మల్ని సంతోషపెట్టను" అన్నటువంటి ఆలోచనలకు వారు లోనవుతారు, అది పాపం. దేవుడు మన శరీరాలు మన స్వంతం కాదని చెప్పాడు. ఒకరినొకరు ఆశీర్వదించుకునే పాత్రలుగా మనం ఇక్కడ ఉన్నాము. లైంగిక చర్య మనకు అద్భుతమైన ఆనందాన్ని, మన ఆత్మల బంధాన్ని తెస్తుందని దేవుడు చెప్పాడు. మనము ఈ రంగంలో ఒకరినొకరిని నిరాకరించకూడదు ఎందుకంటే ఇతర రంగాలలో పనితీరు మన ప్రమాణాలకు అనుగుణంగా లేదని మనము భావిస్తున్నాము. మనము ఏ రంగంలోనూ సంబంధాన్ని దుర్వినియోగం చేయలేము మరియు మంచి సాన్నిహిత్యాన్ని ఆశించలేము. వివాహం యొక్క అన్ని రంగాలలో సంభాషణ, సహకారం తప్పనిసరిగా ఉండాలి మరియు పెరుగుతూ ఉండాలి.

## లక్ష్యం

వివాహిత దంపతులుగా మన లక్ష్యం ఏమిటంటే, మనము గొప్ప లైంగిక సంబంధ జీవితాన్ని అనుభవిస్తున్నాము, నేర్చుకుంటున్నాము, సహకరిస్తున్నాము మరియు సంభాషిస్తున్నాము అని చెప్పగలగాలి. మనము శృంగారానికి ముందు మాట్లాడగలుగుతాము మరియు తరువాత పంచుకోగలుగుతాము. మనము సూచనలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము. మంచి సంభాషణ కారణంగా సంభోగం వెలుపల ఒకరినొకరు సంతోషపెట్టడం నేర్చుకున్నాము. మీరు అలా చెప్పలేకపోతే, మీరు దాని గురించి ఏదైనా చేయాలి.

క్రైస్తవులలో కూడా, ఇది ప్రజలు చర్చించడానికి ఇష్టపడని అంశం. మనకు సమస్యలు ఉన్నాయని ప్రజలు తెలుసుకోవాలనుకోవడం మనకు ఇష్టంలేదు. ఈ విషయాలు మనకు మార్గనిర్దేశం చేయగలవు, సంభాషించడంలో సహాయపడతాయి మరియు బైబిలు ప్రకారం మనం ఎక్కడ దారి తప్పామో మరియు దేవుని బహుమతిని పాపంతో ఎలా కలుషితం చేశామో చూపిస్తాయి. మనము తప్పక ఒప్పుకోలు మరియు క్షమాపణపై సమాచారాన్ని స్వీకరించాలి మరియు అనుసరించాలి మరియు ఈ హక్కును పొందడానికి మనము పునః ప్రారంభించగలమని విశ్వసించాలి. మనలో ప్రతి ఒక్కరి కోసం దేవుని గొప్ప ఆశీర్వాదాలు వేచి ఉన్నాయి.

భార్యాభర్తలారా, మీరు మీ స్వంతంగా హస్తప్రయోగం చేసుకుంటూ మరియు మీ స్వంతంగా లైంగిక ఆనందాన్ని పొందుతున్నట్లయితే, మీరు బహుశా మీ జీవిత భాగస్వామి కాని వ్యక్తిని చూస్తున్నారు లేదా ఆలోచిస్తున్నారు. శృంగారం అనేది ఆత్మ సంతృప్తి కోసం ఇవ్వబడలేదు. మీ లైంగిక కోరిక మీ జీవిత భాగస్వామితో మీ సంబంధానికి అనుగుణంగా ఉండాలి. ఆశా నిగ్రహము పాటించమని దేవుడు చెప్పాడు (గలతీ 5:23; 2 పేతురు 1:6). మీరు మీ జీవిత భాగస్వామితో మంచి లైంగిక జీవితాన్ని గడుపుతున్నప్పుడు, మీరు దానివలన పొందే సంతృప్తి, స్వయం సంతృప్తి కంటే ఉత్తమంగా ఉంటుంది. .

మీకు మీరు స్వయం సంతృప్తి పొందడాన్ని, పాపపు అభ్యాసంగా చూడాలి మరియు అందమైనది, అద్భుతమైనది మరియు స్వచ్ఛమైనది అని దేవుడు చెప్పినదాన్ని తీసుకొని దానిని కలుషితం చేస్తుంది. దీనిని ఆపండి. ఇది అలవాటు అయితే లేదా విగ్రహంగా మారినట్లయితే, మీ కాపరి, జీవిత భాగస్వామి లేదా క్రైస్తవ సలహాదారునితో (సాధారణంగా ఒకే లింగమైన పురుషుడితో పురుషుడు, స్త్రీతో స్త్రీగా) మాట్లాడండి మరియు సహాయం పొందండి. సహాయం కోరిన మొదటి క్రైస్తవుడవు నువ్వు కాదు. అనేక మంది ఈ అభ్యాసాన్ని యుక్తవయసులో ప్రారంభించారు, వారు వివాహానికి ముందే రహస్య లైంగిక జీవితంలో సంవత్సరాలు గడిపారు. మరియు దానిని వారు తమ వివాహములోనికి తీసుకువెళ్లారు మరియు దానిని కొనసాగించడంలో సమస్య లేదని భావించారు. అయితే అది ఒక సమస్య. ఆగి, సహాయం కోరండి మరియు దేవుణ్ణి మీ మనస్సును మరియు మీ జీవిత భాగస్వామితో మీ సంబంధాన్ని స్వస్థపరచనివ్వండి.

ఒక జంటగా, ముందుగా మీ హృదయాలతో వ్యక్తిగతంగా మాట్లాడమని దేవుణ్ణి అడగండి, ఆపై ఒకచోట చేరి, ప్రభువు మిమ్ములను మారమని కోరిన వాటిని పంచుకోవడానికి సిద్ధంగా ఉండండి. క్షమాపణ అవసరమైతే, దానిని అడగండి మరియు అవసరమైతే ఇవ్వండి.

### మీరు ఇలా ప్రార్థించవచ్చు:

దేవా, మేము నీ సహాయం కోసం అడుగుతున్నాము. మేము ఇక్కడ ఆశీర్వదించబడాలని కోరుకుంటున్నాము మరియు ఈ సంబంధంలో మేము నిన్ను మహిమపరచాలని అనుకుంటున్నాము. మేము పునఃప్రారంభించుటకు, మీరు మాకు ఇచ్చిన బహుమతిని విషపూరితం చేసే, మా మనసులలోనికి మరియు హృదయాలలోనికి అనుమతించే పాపాత్మక,పైశాచిక, చెడ్డ వైఖరులు మరియు ఆలోచనలను అన్నింటిని ఆపడానికి మాకు సహాయం చేయండి. మేము ఇప్పుడే అధ్యయనం చేసిన ఈ విషయాల గురించి మాట్లాడటానికి మాకు సహాయం చేయండి. మేము నీ వాక్యమునకు విధేయులమై యుందుము. ఎప్పుడైనా వికృత శృంగారం యొక్క మా పాపాత్మకమైన మార్గాలలోనికి తిరిగి పడిపోతే, ప్రభువా, దిశను మార్చుట ద్వారా, దానిని మీకు మరియు ఒకరికొకరు ఒప్పుకునేలా మరియు పశ్చాత్తాపపడేలా మాకు సహాయం చేయండి. ఆమెన్.

### తదుపరి పునరాలోచన కోసం

క్షమాపణ యొక్క అదనపు సహాయం కోసం, అనుబంధం P: 'నమ్మకము మరియు క్షమాపణ' చూడండి.

సంభావ్య సమస్యలతో సహా శారీరక సాన్నిహిత్యం యొక్క లోతైన అవగాహన కోసం, అనుబంధం N : పురుషుల కోసం వివాహంలో శారీరక సాన్నిహిత్యం మరియు అనుబంధం O: మహిళల కోసం వివాహంలో శారీరక సాన్నిహిత్యం పూర్తిచేయండి ప్రారంభించడానికి, ఒక పురుషుడు లేదా స్త్రీగా మీ కోసం ఉద్దేశించిన పాఠ్యభాగంతో ఉండండి మరియు మీ కోసం ఉద్దేశింపబడని విషయాలను చదవకుండా నిరోధించండి. ఇది వివాహ బంధంలో మీ పాత్ర గురించి మంచి అవగాహనకు దారి తీస్తుంది. మీ అధ్యయనాన్ని వ్యక్తిగతంగా పూర్తి చేసిన తారువాత, మీ జీవిత భాగస్వామితో విషయాలను చర్చించండి.

# అనుబంధం వనరులు

ఈ అనుబంధాలు అదనపు వనరులుగా చేర్చబడ్డాయి. అవి మొత్తం ఐదు వాల్యూమ్‌లలోనూ కనిపిస్తాయి, అయితే ప్రతి వాల్యూమ్‌లో అన్ని అనుబంధాలు చేర్చబడలేదు. మీరు నిర్దిష్ట అనుబంధాన్ని సమీక్షించాలనుకుంటే, దిగువ జాబితాలో అది ఎక్కడ ఉందో కనుగొనండి.

| | |
|---|---|
| అనుబంధం A: తీర్మానపు లేఖ | వాల్యూమ్ 1 |
| అనుబంధం B: మీ జీవితాన్ని క్రీస్తుకు అప్పగించడం | వాల్యూమ్ 1 |
| అనుబంధం C: దేవునితో దైనందిన సాన్నిహిత్యాన్ని పెంపొందించుకోవడం | వాల్యూమ్ 1 |
| అనుబంధం D: సిఫార్సు చేయబడిన పుస్తకాలు | వాల్యూమ్ 1 |
| అనుబంధం E: సమర్థవంతంగా వినడం, సమర్థవంతమైన స్వీయ-మూల్యాంకనం | వాల్యూమ్ 2 |
| అనుబంధం F: మీ ప్రేమపూర్వక సంభాషణను మెరుగుపరచడం | వాల్యూమ్ 2 |
| అనుబంధం G: చక్రాన్ని విచ్ఛిన్నం చేయడం | వాల్యూమ్ 2 & 3 |
| అనుబంధం H: భర్త అవసరాలు | వాల్యూమ్ 3 |
| అనుబంధం I: వ్యతిరేకతకు భర్త యొక్క బైబిలుపరమైన ప్రతిస్పందన | వాల్యూమ్ 3 |
| అనుబంధం J: భర్త తన భార్యను పరిశుద్ధపరచడానికి చేసే బైబిలు మార్గాలు | వాల్యూమ్ 3 |
| అనుబంధం K: భార్య అవసరాలు | వాల్యూమ్ 3 |
| అనుబంధం L: సహచర అవసరాలు | వాల్యూమ్ 3 |
| అనుబంధం M: సాధారణ అడ్డంకులు | వాల్యూమ్ 3–5 |
| అనుబంధం N: పురుషుల కోసం వివాహంలో శారీరక సాన్నిహిత్యం | వాల్యూమ్ 4 |
| అనుబంధం O: మహిళలకు వివాహంలో శారీరక సాన్నిహిత్యం | వాల్యూమ్ 4 |
| అనుబంధం P: నమ్మకం మరియు క్షమాపణ | వాల్యూమ్ 2–5 |
| అనుబంధం Q: వివాహం స్వీయ-మూల్యాంకనం | వాల్యూమ్ 5 |
| అనుబంధం R: పదకోశం | వాల్యూమ్ 1–5 |

# అనుబంధం M

# సాధారణ అడ్డుబండలు

దేవుడు కోరుకున్నట్లు పురుషులు నడిపించకపోవడానికి మరియు స్త్రీలు తమ భర్తలను ఎందుకు ధృవీకరించకూడదని బైబిలు కొన్ని సాధారణ కారణాలను వెల్లడిస్తుంది. ఒక అవరోధం, లేదా బలమైన, దిగువ జాబితా చేయబడిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సమస్యలు కావచ్చు. ఈ ప్రాంతాలలో దేనిలోనైనా ప్రభువు మీతో మాట్లాడినట్లయితే, దానిని అంగీకరించి, ఆయన చిత్తానికి విధేయత చూపేలా మిమ్మల్ని బలపరచమని ఆయనను అడగండి. ప్రతి ప్రాంతానికి అందించిన స్థలంలో మీ ఒప్పుకోలు మరియు ప్రార్థనలను వ్రాయండి.

**కారణం 1: క్షమించకపోవడం**

మీరు క్షమించవలసిన వ్యక్తిని దేవుడు గుర్తుకు తెచ్చాడా?

> మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు (మత్తయి 6:14–15).

క్షమించడం అంటే ఇది కాదు:

- నేరస్థుడు తాము చేసిన తప్పును అంగీకరిస్తాడు,
- నేరస్థుడు మీ క్షమాపణ కోరతాడు,
- అపరాధి మీ క్షమాపణను అంగీకరిస్తాడు, లేదా
- సంబంధం ఉండాలి లేదా పునరుద్ధరించబడుతుంది.

**కారణం 2: మోసం**

సాతాను క్రీస్తుకు అవిధేయత చూపి, ఆయనలో మనమెవరో అనుమానించమని మనలను శోధిస్తాడు.

> మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలము కలవైయున్నవి. మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి మీరు సంపూర్ణ విధేయతను కనుపరచినప్పుడు సమస్తమైన అవిధేయతకు ప్రతిదండనచేయ సిద్ధపడియున్నాము (2 కొరింథీ 10:4–5).

సాతాను మనకు వ్యతిరేకంగా మూడు సాధారణ వ్యూహాలను ఉపయోగిస్తాడు.

**1. అబద్ధాలు, కాబట్టి మేము దేవుని వాగ్దానాలను అనుమానిస్తాము**

> మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు. మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడై యుండి సత్యమందు నిలిచినవాడు కాదు; వానియందు సత్యమే లేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును. వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడు (యోహాను 8:44)

**2. ఇతరులపై లేదా మనకు వ్యతిరేకంగా ఖండించడం లేదా ఆరోపణలు చేయడం**

> కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాది యనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడ ద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి. మరియు ఒక గొప్ప స్వరము పరలోక మందు ఈలాగు చెప్పుట వింటిని. రాత్రింబగళ్లు మన దేవుని యెదుట మన సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడి యున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవుని వాయెను. ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను (ప్రకటన 12:9–10).

**3. మన గతాన్ని తీసుకురావడం, క్రీస్తులో మనం ఎవరో మరుగున పెట్టడం**

> కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను. సమస్తమును దేవుని వలననైనవి. ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను. కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము. ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను (2 కొరింథీ 5:17–21).

**కారణం 3: హింస**

ఈ మార్పులు చేయడానికి మీరు మరియు మీ జీవిత భాగస్వామి కృషి చేస్తున్నప్పుడు, మీ జీవితానికి సంబంధించిన దేవుని పరిపూర్ణ ప్రణాళికలో భాగంగా బాధలను అంగీకరించడానికి మీరు సిద్ధంగా ఉన్నారా మరియు సిద్ధంగా ఉన్నారా?

> మరియు ఆయన ద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణనుబట్టి అతిశయపడుచున్నాము. అంతేకాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయ పడుదము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది (రోమా 5:2–5).

తప్పిదమునకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించినయెడల మీకేమి ఘనము? మేలుచేసి బాధపడునప్పుడు మీరు సహించినయెడల అది దేవునికి హితమగును. ఇందుకు మీరు పిలువబడితిరి. క్రీస్తుకూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను (1పేతురు 2:20-21).

## కారణం 4: స్వార్థం

ఇది మన మార్గం కాదు అని జ్ఞాపకం ఉంచుకోండి, అయితే ఇది ఆయన మార్గం, మన సమయం కాదు, ఆయన సమయం.

ప్రేమ స్వప్రయోజనమును విచారించుకొనదు (1 కొరింథీ 13:5).

మరియు ఆయన అందరితో ఇట్లనెను ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్నుతాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను (లూకా 9:23).

ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్న దమ్ములను అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు (లూకా 14:26).

సాతాను మీ దృష్టిని దేవుని ప్రాధాన్యతల నుండి దేవునికి చెందని విషయాలపై-గత వైఫల్యాలు, లోక శోధనలు లేదా మీ స్వార్థపూరిత కోరికల వైపు మళ్లించాలని కోరుకుంటున్నాడు.

## దేవుడు మనలను పరీక్షించి శుద్ధి చేస్తాడు

సువార్తను మాకు అప్పగించుటకు యోగ్యులమని దేవుని వలన ఎంచబడినవారమై, మనుష్యులను సంతోష పెట్టువారము కాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోషపెట్టు వారమై బోధించుచున్నాము (1 థెస్స 2:4).

వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చునియుండును.
లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు
చేయునట్లు వెండి బంగారములను నిర్మలము చేయు రీతిని
ఆయన వారిని నిర్మలులను చేయును (మలాకీ 3:3).

దేవుడు మన హృదయాలను పరీక్షిస్తాడని మరియు శుద్ధి చేయడం ద్వారా మనలను మెరుగు పరుస్తాడని చెప్పాడు. ఇది ఒక ప్రక్రియ, ఒక్కసారి జరిగే సంఘటన కాదు. ఆయన పరీక్ష మనలోని పాపాన్ని బహిర్గతం చేస్తున్నందున, మనం ఆయనతో ఒప్పుకోవాలని మరియు మన పాపపు మార్గాలను తిరస్కరించి, ఆయనను అనుసరించడానికి ప్రతిరోజూ ఆయనలో నివసించడానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరుకుంటాడు.

మన భాగము ఆయన వాక్యములో ఉండుట, మరియు వినయముగా ప్రార్థనలో వచ్చి, క్రీస్తు యొక్క స్వరూపముగా రూపాంతరం చెందమని కోరుట. మనం విధేయతతో నడుచుకున్నప్పుడు, మనం ఆయనను మహిమపరచగలిగేలా ఆయన తన కార్యాన్ని చేస్తాడు. మనం ప్రతిదీ పరిపూర్ణంగా చేయడం వల్ల మనం పరిపూర్ణులమని దేవుడు చెప్పడు, కానీ మనము పరిపూర్ణ హృదయంతో నడుచుకున్నప్పుడు మనం పరిపూర్ణంగా ఉంటాము.

> నిర్దోష మార్గమున వివేకముతో ప్రవర్తించెదను. నీవు ఎప్పుడు నాయొద్దకు వచ్చెదవు? నా యింట యథార్థహృదయముతో నడుచుకొందును (కీర్తన 101:2).

"పరిపూర్ణ హృదయం" అనేది దేవుని వైపు దృఢంగా నిర్దేశించబడిన హృదయం మరియు మన మార్గాలన్నింటిలో ఆయనకు నచ్చే విధంగా నడవడానికి ప్రేమ ద్వారా ప్రేరేపించబడుతుంది. ఇందులో మనం ఆయనను మహిమపరుస్తాము. ఆయన కోరుకున్నట్లు మీ గృహంలో నడవడానికి "పరిపూర్ణ హృదయం" కోసం ప్రభువును కోరుతూ ఒక ప్రార్థన రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

దిగువ వచనాలను చదివి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి

> తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించునుగాక.
>
> ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్య ములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణజాగ్రత్త గలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును,సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనము నందు భక్తిని, భక్తియందు సహోదరప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి.
>
> ఇవి మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండ చేయును. ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచి పోయి, గ్రుడ్డివాడును దూరదృష్టి లేనివాడునగును. అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి.మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు.. ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును (2 పేతురు 1:2-11).

ఈ అదనపు వచనాలను పరిశీలించండి: కీర్తనలు 73:23–24; 91:1–2; 103:8–18; సామెతలు 3:5–6; మత్తయి 11:28–30; రోమా 8:28–39; 1 కొరింథీ 10:13; 2 కొరింథీ 5:17; 9:8; ఎఫెసీ 6:10–12; ఫిలిప్పీ 4:6–7; తీతు 3:4–6; యాకోబు 1:2–4; 1 పేతురు 5:6–7.

దేవుడు మీకు "అత్యంత గొప్ప మరియు విలువైన వాగ్దానాలు" ఇచ్చాడని మీరు నమ్ముతున్నారా? వాటిని జాబితా చేయండి.

ఆయన దైవిక స్వభావం ద్వారా, మనం ధైర్యంగా, విజయం సాధించాము మరియు ఆయన చిత్తాన్ని చేయగలము. ఆయన మనల్ని పిలిచిన నాయకులు, భర్తలు, తండ్రులు, భార్యలు మరియు తల్లులుగా మనం మారవచ్చు.

> నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను (ఫిలిప్పీ 4:13).

ఇది మన శక్తితో కాదు, ఎందుకంటే మనలో మంచి ఏమీ లేదు.

> ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించునుబీ నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు (యోహాను 15:5).

ఆయన కృపతో మాత్రమే మనం విజయం సాధిస్తాం.

> అప్పుడు యేసు మరల – మీకు సమాధానము కలుగును గాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను (యోహాను 20:21).

మన బలాన్ని మనం ఎక్కడ పొందుతాము, ఆ బలాన్ని మనం ఎలా సముచితం చేస్తామో మరియు దాని ఫలితాన్ని గుర్తించండి. దేవుడు మనకు కావలసినవన్నీ ఇస్తే, దానితో మనం ఏమి చేయాలని ఆయన కోరుకుంటున్నాడు?

ఓపికపట్టండి. నిరుత్సాహపడకండి. దేవుని వాక్యము మరియు అతని ఆత్మ ద్వారా క్రీస్తు యొక్క స్వరూపముగా రూపాంతరం చెందడానికి ప్రతిరోజూ మిమ్మల్ని మీరు అంకితం చేసుకోండి. మీరు విఫలమైనప్పుడు బాధ్యత వహించండి. అప్పుడు ఆయన చిత్తంలో స్థిరంగా నిలబడండి మరియు దేవుడు మీ జీవితంలో ఏమి చేస్తాడో చూడండి.

# అనుబంధం N

# పురుషులకు వివాహంలో శారీరక సాన్నిహిత్యం

వివాహంలో మానవ లైంగిక కార్యకలాపాల కోసం బైబిలు రెండు నిర్దిష్ట ఉద్దేశాలను బోధిస్తుంది: సంతానోత్పత్తి (ఆది 1:28; ద్వితీ 7:13–14) మరియు ఆనందం (పరమ 4:10–12; సామెతలు 5:18–19). మనం ఒకరితో ఒకరుగా ఏకమగుటకు దేవుని ప్రణాళికలో లైంగిక సాన్నిహిత్యం కూడా ఒక భాగం. మీరు శృంగారాన్ని మీ జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందించడానికి దేవుడు ఇచ్చిన బహుమతిగా చూస్తున్నారా?

లైంగిక చర్య అనేది మానవాళికి దేవుడు ఇచ్చిన బహుమతి, ఇది వివాహం యొక్క కలయికలో మాత్రమే ఆనందించడానికి ఆయనచే సృష్టించబడింది. ఆయన మగ మరియు ఆడ, ఇద్దరికీ పిల్లలను పుట్టించే సామర్థ్యంతో మరియు లైంగిక సంభోగం సమయంలో శారీరక మరియు మానసిక ఆనందాన్ని అనుభవించే సామర్థ్యంతో మనలను రూపించాడు. లైంగిక సంబంధం ద్వారా, భార్యాభర్తలుగా, మనం మన శరీరాలను పంచుకుంటున్నప్పుడు దేవుడు "ఒకరు" అని పిలిచే వ్యక్తిగా సన్నిహితంగా మారడానికి పరస్పరం మనల్ని మనం ఒకరికొకరు బహుమతిగా సమర్పించుకునే అవకాశం ఉంది.

ఇది లైంగిక చర్య కోసం దేవుని ప్రణాళిక, అయితే మనిషి యొక్క పాపం మరియు సాతాను యొక్క మోసం, మనకు అయన ఇచ్చిన బహుమతిని కలుషితం చేశాయి. అనేక మంది ప్రాపంచిక ప్రభావాలకు లోనయ్యారు, ఇది లైంగిక చర్య యొక్క స్వచ్ఛతను వక్రీకరించి, దానిని పాపభరితంగా మార్చింది, కొన్నిసార్లు ఏదో మురికిగా లేదా అలసట కలిగించే విధిగా కూడా భావించబడుతుంది. లైంగిక చర్య పట్ల వైఖరులు మన తల్లిదండ్రుల బోధన లేదా వ్యక్తిగత అనుభవం ద్వారా కూడా ప్రభావితమవుతాయి, ఇది చిన్ననాటి ఉత్సుకత మరియు స్నేహితుల నుండి పొందిన సమాచారం నుండి అశ్లీలత, వేధింపులు, అత్యాచారం మరియు ప్రయోగాత్మక లైంగిక ఎంపికల వరకు ఉంటుంది. లైంగిక చర్యతో సహా మంచి కోసం దేవుడు సృష్టించిన వాటన్నిటినీ నాశనం చేయడం లేదా పాడు చేయడం సాతాను ప్రణాళిక అని గుర్తుంచుకోండి.

ఇద్దరు వ్యక్తులు వివాహ బంధంలో చేరి, దేవుని చిత్తం ఏమిటో తెలుసుకోనప్పుడు, స్వార్థపూరితమైన అంచనాలను కలిగి ఉన్న యెడల లేదా లైంగిక చర్య పట్ల ప్రతికూల దృక్పథాన్ని కలిగి ఉన్నయెడల, వారు లైంగిక సంబంధాన్ని ఏర్పరచుకోవడం మరియు కొనసాగించడం కష్టం.

ఆరోగ్యకరమైన లైంగిక సంబంధం వీటిపై ఆధారపడి ఉంటుంది:

- లైంగిక చర్య అనేది వివాహంలో మాత్రమే ఆనందించడానికి మరియు ఆచరించడానికి దేవుడు ఇచ్చిన బహుమతి అన్న నమ్మకం.
- బైబిలుపరమైన ప్రేమ యొక్క సందర్భంలో లైంగిక చర్యలో ఇచ్చిపుచ్చుకునే ఒక నిబద్ధత, ఇది నిస్వార్థమైనది, స్వార్థమైనది కాదు.
- భర్త మరియు భార్య మధ్య బహిరంగ మరియు నిజాయితీతో కూడిన సంభాషణ యొక్క అభ్యాసం, ఒకరికొకరు శారీరక ఆనందాన్ని ఎలా తీసుకురావాలో నేర్చుకోవడం.
- లైంగిక ఆనందానికి సంబంధించిన మానవ లైంగిక శరీర నిర్మాణ శాస్త్రం యొక్క ప్రాథమిక అవగాహన.

విచారకరంగా, అనేక మంది క్రైస్తవ దంపతులు వివాహం యొక్క ఈ రంగంలో సంతృప్తి చెందలేదు. మరియు దానిని ఎలా మెరుగుపరుచుకోవాలో తెలియదు. మీరు లైంగిక చర్య పట్ల లేదా మీ జీవిత భాగస్వామితో లైంగిక సంబంధం పట్ల ప్రతికూల వైఖరిని కలిగి ఉన్నట్లయితే, ఆలా ఏందుకు జరుగుతుందో నిర్ణయించుకోవాలి. దేవుడు మన కోసం తన చిత్తాన్ని వెల్లడి చేసినప్పుడు, అది మంచిదని మనం చూడాలి. పురుషులు మరియు మహిళలు లైంగిక చర్యలో ఇబ్బందిని ఎదుర్కొనే వైద్యపరమైన లేదా శారీరక కారణాలు ఉండవచ్చు. చాలా సందర్భాలలో, అజ్ఞానం, స్వార్థం లేదా పగ కారణం కావచ్చు. ఏదైనా వైవాహిక జీవితంలో, గర్భధారణలు, శస్త్రచికిత్సలు, తాత్కాలిక మరియు ప్రాణాంతక అనారోగ్యాలు, జీవిత గాయాలు మరియు మరిన్నింటి కారణంగా మనం ఈ రంగంలో మనల్ని మనం ఉపేక్షించుకోవాల్సిన సమయాలు ఉంటాయి. అయితే, సాధ్యమైనప్పుడల్లా, మనము మన లైంగిక సంబంధాన్ని సంతృప్తికరం చేసుకోవాలి.

## పురుషులకు పరీక్ష

మీ పెళ్లి రోజున, మీరు ఎదురుచూచే లైంగిక చర్యను మీ భార్య నిరాకరించే సమయం వస్తుందని మీరు ఎప్పుడూ ఊహించివుండరు. నేడు, కొంతమంది కంటే ఎక్కువ మంది పురుషులు, సాతాను అబద్ధాలకు, ప్రలోభాలకు గందరగోళానికి తలుపులు తెరచి యుంచడం ద్వారా ఈ సమస్యతో పోరాడుతున్నారు. భార్య యొక్క లైంగిక చొరవను భర్త నిరాకరించినప్పుడు, తాను అవాంఛనీయమైనదిగానూ, ఆకర్షణ లేనిదానిగానూ మరియు ప్రేమింపబడని దానిగా ఉన్నట్టు ఆమె భావిస్తుంది. తరచుగా లైంగిక చర్యకు చొరవ చూపని భర్త అలా ఎందుకు చేస్తున్నాడో తెలుసుకోవాలి మరియు దాని నుండి బయటపడే దిశగా ప్రయత్నించాలి. అత్యంత సాధారణ కారణాలు వైద్యపరమైనవి కావు. అయితే హృదయం యొక్క పరిస్థితి నుండి వస్తాయి.

## మీ హృదయాన్ని పరీక్షించుకోండి

1. మీ వివాహంలో మీ భార్య దేవునికి మొదటి స్థానం, మీకు రెండవ స్థానం ఇస్తుందని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
2. మిమ్మల్ని ఎలా సన్మానించాలో మరియు మీతో గౌరవంగా మరియు ప్రామాణికంగా ఎలా మాట్లాడాలో మీ భార్యకు తెలుసని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
3. మీ భార్య మిమ్మల్ని పిల్లలలో ఒకరిలా చూస్తుందని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
4. మీ భార్య కుటుంబం కోసం మీ నాయకత్వాన్ని విశ్వసిస్తుందని మరియు మీ నిర్ణయాలను ఆహ్వానిస్తుందని మీరు అనుకుంటున్నారా?
   అవును / కాదు
5. మీ భార్య మిమ్మల్ని ప్రేమించడం లేదా ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల మీ లైంగిక చొరవను తిరస్కరిస్తుందని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
6. మీ భార్య లైంగిక చర్య గురించి మాట్లాడటానికి ఇష్టపడటం లేదని మరియు దానిని మెరుగుపరిచేందుకు కృషి చేయటంలేదని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
7. పైన పేర్కొన్న కారణాల వల్ల మీరు మీ భార్య పట్ల కోపంగా లేదా ద్వేషంతో ఉన్నారా? అవును / కాదు

ఈ సమస్యలలో ఏవైనా మీ హృదయ వైఖరిని మరియు మీ భార్యతో లైంగిక సంపర్కం చేయాలనే మీ కోరికను ప్రభావితం చేయవచ్చు. క్షమాపణ మరియు భాగస్వాములిద్దరూ సమాధానపడుటకు సుముఖత చూపుట ద్వారా, మీ శారీరక సాన్నిహిత్యం పునరుద్ధరించబడుతుంది.

## పాపాత్మకమైన స్పందనలను పరిగణించండి

1. మీరు మీ భార్య యొక్క లైంగిక చొరవను తిరస్కరిస్తున్నారా లేదా ఆమెను బాధపెట్టడానికి లేదా గత తిరస్కరణలకు మరియు ఆమె మీతో ప్రవర్తించిన తీరుకు ప్రతీకారం తీర్చుకోవడానికి శృంగారం పట్ల ఆసక్తి చూపడం లేదా? అవును / కాదు

2. మీరు మీ లైంగిక సాన్నిహిత్యాన్ని మెరుగుపరచే ప్రయాతాన్ని మనుకున్నారా? అవును / కాదు

   నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను అయన ఎదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యంతో ఉదక స్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికోసం తన్ను తాను అప్పయించుకొనెను అని ఎఫిసీ 5:27 చెప్తుంది. ఇది, మీ వివాహంలో మీరు దేవుని యొక్క పరిశుద్ధ చిత్తమునకు ఏమాత్రము తక్కువ కాకుండా ఉండుటకు ఉపదేశింపబడినది. అయన చిత్తాన్ని మనము అనుసరించనప్పుడు, అది పాపము. లైంగిక సాన్నిహిత్యాన్ని విడిచిపెట్టిన వ్యక్తి, తనను మరియు తన భార్యను, వ్యభిచారము లేక అశ్లీల చిత్రాలు వంటి పాపపు కార్యాలకు దారితీసే అవకాశం ఇస్తున్నాడు. ఇంకొక సాధారణ పాపం ఏంటంటే, వృత్తి, అభిరుచులు, స్వచ్ఛంద సేవ మరియు పరిచర్య వంటి కార్యక్రమాలకు కూడా అమితమైన సమయాన్ని వెచ్చించడం. తాను చేసినదానికి అంగీకారాన్ని పొందకపోతే, అది సాధారణ సమస్య అవుతుంది. మీరు ఒప్పుకోవాలి, పశ్చాత్తాపపడాలి మరియు పరిస్థితులను సరిచేసే దిశగా కృషి చేయాలి.

3. మీరు అశ్లీల చిత్రాలు వైపు మళ్లారా? అవును / కాదు

   మీరు అశ్లీలత మరియు హస్తప్రయోగం వైపు మళ్లినట్లయితే, ఇది విధ్వంసక మరియు పాపాత్మకమైన విరుగుడు. మీరు దీనిని రోజూ అలవాటుగా చేయడం ప్రారంభించినట్లయితే, ఇది లైంగిక ఆనందాన్ని పొందేందుకు ఇష్టపడే మార్గంగా మారవచ్చు, ఎందుకంటే తిరస్కరణ మరియు ప్రతికూల వైఖరి యొక్క ఒత్తిడి ఉండదు, అయితే అది పాపం. మీరు పశ్చాత్తాపపడాలి, సహాయం కోరుకోవాలి మరియు అన్ని రంగాలలో మీ వివాహాన్ని పునరుద్ధరించడానికి కృషి చేయాలి.

4. మీరు ఆమెతో ప్రేమగా లైంగిక చర్యలో పాల్గొనడానికి మీ భార్య యొక్క శారీరక రూపం లేదా కొన్ని లైంగిక కార్యాలపై స్వార్థపూరిత అంచనాలను ఉంచారా? అవును / కాదు

   మన జీవితంలోని ఏ రంగంలోనైనా దేవుని చిత్తాన్ని చేయకూడదనుటకు ఎట్టి సాకు లేదు, అందులో మీ భార్య యొక్క లైంగిక అవసరాలను తీర్చడం కూడా ఉంటుంది. "కక్షచేతనైనను వృధాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సు గలవారై యొకనినొకడు తనకంటే యోగ్యుడని ఎంచమని" ఫిలిప్పీ 2:3 చెపుతుంది. శృంగారం అనేది వివాహంలో స్వార్థం కాదు. ఇది ప్రేమ యొక్క వ్యక్తీకరణ మరియు మీ వివాహంలో ఆయన ఇష్టాన్ని నెరవేర్చడానికి దేవునికి మరియు మీ జీవిత భాగస్వామికి కట్టుబడి ఉండుట.

## శారీరక సమస్యలు

మనిషి తన లైంగిక కోరికను మరియు పనితీరును అకాలంగా కోల్పోవడానికి శారీరిక కారణాలు ఉన్నాయి.

1. సగటు కంటే తక్కువ టెస్టోస్టెరాన్ (వృషణముల స్రావం) స్థాయి. ఇది వైద్యుని పరీక్ష మరియు సాధారణ రక్త పరీక్ష ద్వారా నిర్ణయించబడుతుంది. టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.

2. మీరు యాంటి డిప్రెసెంట్స్ (వ్యాకులతకు విరుగుడు) తీసుకుంటున్నారా? ఇవి పురుషుడు తన లైంగిక కోరికను కోల్పోయేలా చేస్తాయి. మీ వైద్యునితో మాట్లాడండి మరియు ఇతర ఎంపికలను వెదకండి. కొన్ని మంచి బైబిలు సలహాలను పొందండి. ఎన్నటికీ క్షమింపబడని బాధలు, క్షమాపణ ద్వారా ఎప్పటికీ పరిష్కరించబడని గత పాపాలు లేదా తప్పుల నుండి అపరాధ భావం, ఒప్పుకోని పాపపు అభ్యాసాలు, మీ గురించి నిజమని మీరు అంగీకరించిన భూతవైద్యుల అబద్ధాలు మరియు మీ పట్ల దేవుని ఉద్దేశం లేదా మీరు ఏమి దేవుడు అంగీకరిస్తాడు అనే గందర గోళం వలన నిరాశ లేదా ఆందోళన ఏర్పడవచ్చు.

3. మీరు రక్తపోటు మందులు తీసుకుంటున్నారా? ఇది లైంగిక కోరికను మరియు అంగస్తంభనను పొందగల సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది – ఇది మనిషికి చాలా దీనంగా మరియు ఇబ్బందికరంగా ఉంటుంది. భార్యాభర్తలిద్దరూ రక్తపోటు మందులు తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలుసుకోవాలి మరియు కలిసి ఈ సవాలును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. మందులను మార్చడం వలన సమస్యను పరిష్కరించవచ్చు లేదా అంగస్తంభన సమస్యను పరిష్కరించడానికి వయాగ్రా, లెవిట్రా లేదా సియాలిస్ వంటి మందులను ఉపయోగించమని వైద్యుడు సలహా ఇవ్వవచ్చు.

నిజమేమిటంటే, ఒక పురుషుడు తను భావప్రాప్తి చెందకముందు భార్యను శారీరకంగా ఎలా సంతోషపెట్టాలో నేర్చుకోవాలి. అనేక మంది భార్యలు క్లైమాక్స్ లేదా భావప్రాప్తి పొందకుండానే చాలాసార్లు రతిలో పాల్గొంటారు. భార్యకు భావప్రాప్తి కలుగకుండా పురుషుడు ముందుగా త్వరగా భావప్రాప్తి చెందడము ఎలా ఆమోదయోగ్యమౌతుంది? అయితే, వ్యతిరేక పరిస్థితి సాధారణమైనది కాదు, అయితే నిషిద్ధం మరియు ఆమోదయోగ్యం కాదు. అవును, ఒక మంచి భార్య తనకు లైంగిక కోరిక లేనప్పుడు కూడా భర్తతో రతిలో పాల్గొనడానికి సిద్ధంగా ఉండాలి, అయితే ఒక మంచి భర్త తన భార్య యొక్క లైంగిక కోరికలను తన కోరికలకు పైగా తీర్చడానికి సిద్ధంగా ఉండాలి.

తన భార్యను ప్రేమించి, ఆమెను లైంగికంగా సంతోషపెట్టాలనుకున్న భర్త తనకు భావప్రాప్తి పొందే సామర్థ్యం లేదా కోరిక లేకుండానే చేయగలడు. ఇది లైగిక పద్ధతుల గురించి నిజాయితీతో కూడిన సంభాషణను మరియు బహుశా ద్రవ్యాలు, తైలం, చేతులు, నోరు మరియు వివిధ భంగిమలను ఉపయోగించడం వంటి క్రొత్త లైంగిక పద్ధతులను అన్వేషించే పరస్పర అంగీకారం అవసరం ఉంటుంది.

అనుబంధం P చూడండి: మీ వివాహంలో క్షమాపణను అర్థం చేసుకోవడంలో మరియు ఆచరించడంలో మీకు నమ్మకం మరియు క్షమాపణ సహాయం చేస్తాయి. దేవుణ్ణి మరియు ఆయన మార్గాలను విశ్వసించండి మరియు ఆయన స్వస్థత చేసి మీ విధేయతను ఆశీర్వదించాలని ప్రార్థించండి.

## సాన్నిహిత్యం గురించి ఒక నిజాయితీ ప్రార్థన

ప్రభువా, మీరు శృంగారాన్ని ఎందుకు సృష్టించారు అనే విషయంలో నిన్ను విశ్వసించడానికి నాకు సహాయం చేయండి. అది నిన్ను మహిమపరచుటకేగాని నన్ను హింసించడానికి లేదా వశం చేసుకోవడానికి కాదని నాకు తెలుసు. ఈ రంగంలో నా జీవిత భాగస్వామి చేసిన తప్పులను నేను క్షమించుటకు నాకు సహాయం చేయండి మరియు నీకు వ్యతిరేకంగా నేను చేసిన ప్రతిదానికీ క్షమాపణ అడగడానికి కృపను దయచేయండి. ఎంతో అనురాగంతో, దాక్షిణ్యముతో మరియు నిస్వార్థతతో మీరు రూపొందించినట్టి నా శరీరాన్ని ఎలా చూడాలో మరియు నా శరీరం నా స్వంతం కాదని, నా జీవిత భాగస్వామిని ఆశీర్వదించడానికి మరియు శారీరక సంతృప్తిని కలిగించడానికి ఆమెకు బహుమతిగా ఇచ్చారని నాకు బోధించండి.

నా నగ్నత్వం దాచబడనిదిగా లేదా అవమానకరమైనదిగా ఉండకూడదు. కాబట్టి నా శరీరం గురించి నా భయాలు మరియు ప్రత్యేకింపులను తొలగించండి. శారీరకంగా నాకు నచ్చిన వాటిని బహిరంగంగా పంచుకోవడానికి మరియు నా జీవిత భాగస్వామిని ఎలా సంతోషపెట్టాలో తెలుసుకోవడానికి నాకు సహాయం చేయండి. మీరు రూపించిన బహుమతిని చాలా తక్కువగా అంచనా వేసిన నా స్వార్థపూరిత ప్రయోజాలను మరియు భయాలను తొలగించండి. ప్రభువా, మీరు చేసినది ఏదైనా మంచిదే, అందులో శృంగారం కూడా ఉంటుంది.

నీ నుండి వచ్చిన ఈ స్వచ్ఛమైన బహుమతిని కలుషితం చేసే స్వార్థపూరితమైన లేదా ఈ ఊహాప్రపంచం నుండి నా మనస్సును కాపాడండి. లైంగిక చర్య పట్ల నా హృదయం నిజంగా కృతజ్ఞతతో ఉండేలా చేయండి మరియు మీరు సృష్టించిన ఆనందాలను నేను అనుభవించడానికి ఇష్టపడేలా నన్ను తాయారు చేయండి.

ప్రభువా, నా వివాహంలో లైంగిక సంతృప్తిని ఇచ్చిపుచ్చుకోగలిగే లైంగిక జీవిగా నన్ను సృష్టించారు, మరియు అందుకు నేను మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. దయచేసి, ప్రభువా, నా జీవితంలోని అన్ని రంగాలలో మరియు మా వివాహంలో నీ స్వంత చిత్తాన్ని కలిగి ఉండండి. దేవా, లైంగిక చర్య కోసం వందనాలు. ఆమెన్.

# అనుబంధం O

# సాధారణ అడ్డుబండలు

## స్త్రీలకు వివాహంలో శారీరక సాన్నిహిత్యం

వివాహంలో మానవ లైంగిక కార్యకలాపాల కోసం బైబిలు రెండు నిర్దిష్ట ఉద్దేశాలను బోధిస్తుంది: సంతానోత్పత్తి (ఆదికాండము 1:28; ద్వితీ 7:13-14) మరియు ఆనందం/వినోదం (పరమ 4:10-12; సామెతలు 5:18-19). మనం ఒకరితో ఒకరుగా ఏకమగుటకు దేవుని ప్రణాళికలో లైంగిక సాన్నిహిత్యం కూడా ఒక భాగం. మీరు శృంగారాన్ని మీ జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందించడానికి దేవుడు ఇచ్చిన బహుమతిగా చూస్తున్నారా?

లైంగిక చర్య అనేది మానవాళికి దేవుడు ఇచ్చిన బహుమతి, ఇది వివాహం యొక్క కలయికలో మాత్రమే ఆనందించడానికి ఆయనచే సృష్టించబడింది. ఆయన మగ మరియు ఆడ, ఇద్దరికీ పిల్లలను పుట్టించే సామర్థ్యంతో మరియు లైంగిక సంభోగం సమయంలో శారీరక మరియు మానసిక ఆనందాన్ని అనుభవించే సామర్థ్యంతో మనలను రూపించాడు. లైంగిక సంబంధం ద్వారా, భార్యాభర్తలుగా, మనం మన శరీరాలను పంచుకుంటున్నప్పుడు దేవుడు “ఒకరు” అని పిలిచే వ్యక్తిగా సన్నిహితంగా మారడానికి పరస్పరం మనల్ని మనం ఒకరికొకరు బహుమతిగా సమర్పించుకునే అవకాశం ఉంది.

ఇది లైంగిక చర్య కోసం దేవుని ప్రణాళిక, అయితే మనిషి యొక్క పాపం మరియు సాతాను యొక్క మోసం, మనకు అయన ఇచ్చిన బహుమతిని కలుషితం చేశాయి. అనేక మంది ప్రాపంచిక ప్రభావాలకు లోనయ్యారు, ఇది లైంగిక చర్య యొక్క స్వచ్ఛతను వక్రీకరించి, దానిని పాపభరితంగా మార్చింది, కొన్నిసార్లు ఏదో మురికిగా లేదా అలసట కలిగించే విధిగా కూడా భావించబడుతుంది. లైంగిక చర్య పట్ల వైఖరులు మన తల్లిదండ్రుల బోధన లేదా వ్యక్తిగత అనుభవం ద్వారా కూడా ప్రభావితమవుతాయి, ఇది చిన్ననాటి ఉత్సుకత మరియు స్నేహితుల నుండి పొందిన సమాచారం నుండి అశ్లీలత, వేధింపులు, అత్యాచారం మరియు ప్రయోగాత్మక లైంగిక ఎంపికల వరకు ఉంటుంది. లైంగిక చర్యతో సహా మంచి కోసం దేవుడు సృష్టించిన వాటన్నిటినీ నాశనం చేయడం లేదా పాడు చేయడం సాతాను ప్రణాళిక అని గుర్తుంచుకోండి.

ఇద్దరు వ్యక్తులు వివాహ బంధంలో చేరి, దేవుని చిత్తం ఏమిటో తెలుసుకోనప్పుడు, స్వార్థపూరితమైన అంచనాలను కలిగి ఉన్నయెడల లేదా లైంగిక చర్య పట్ల ప్రతికూల దృక్పథాన్ని కలిగి ఉన్నయెడల, వారు లైంగిక సంబంధాన్ని ఏర్పరచుకోవడం మరియు కొనసాగించడం కష్టం.

- లైంగిక చర్య అనేది వివాహంలో మాత్రమే ఆనందించడానికి మరియు ఆచరించడానికి దేవుడు ఇచ్చిన బహుమతి అన్న నమ్మకం.
- బైబిలు పరమైన ప్రేమ యొక్క సందర్భంలో లైంగిక చర్యలో ఇచ్చిపుచ్చుకునే ఒక నిబద్ధత, ఇది నిస్వార్థమైనది, స్వార్థమైనది కాదు.
- భర్త మరియు భార్య మధ్య బహిరంగ మరియు నిజాయితీతో కూడిన సంభాషణ యొక్క అభ్యాసం, ఒకరికొకరు శారీరక ఆనందాన్ని ఎలా తీసుకురావాలో నేర్చుకోవడం.
- లైంగిక ఆనందానికి సంబంధించిన మానవ లైంగిక శరీర నిర్మాణశాస్త్రం యొక్క ప్రాథమిక అవగాహన.

### మహిళలకు పరీక్ష

మీకు లైంగికతపై బైబిలు పరమైన దృక్పథాన్ని బోధించిన ప్రేమగల తల్లిదండ్రులు ఉండి ఉంటే, మీరు మంచి అంచనాలను మరియు మీ భర్తతో లైంగిక సంబంధం గురించి ఉత్సాహంగా ఉండగలరని భావించవచ్చు. ఆలా కానప్పటికీ, కొద్దీ అవగాహనతో వధువు సాధారణంగా వివాహంలో పరస్పర లైంగిక సంతృప్తి, మరియు ఆనందంతో కూడిన జీవితం కోసం ఎదురుచూస్తుంది. అయితే, సమయం గడిచేకొద్దీ, వివిధ కారణాల వల్ల ఆశలు మరియు అంచనాలు మారవచ్చు. బహుశా మీ భర్తతో తరచుగా అసంతృప్త లైంగిక అనుభవాలు, మీ నుండి ఏదైనా సూచనలను స్వీకరించడానికి ఆయన ఇష్టపడకపోవడం, గర్భం ధరించడాలు, పిల్లల పెంపకం మరియు ఇతర సవాళ్లు మీ లైంగిక ఆనందాన్ని చల్లార్చి ఉండవచ్చు మరియు మీ వైఖరిని నిరుత్సాహానికి గురిచేసి ఉండవచ్చు మరియు లైంగిక చర్య వద్దు అనుకునేలా చేసి ఉండవచ్చు.

మీరు లైంగిక చర్య పట్ల లేదా మీ జీవిత భాగస్వామితో లైంగిక సంబంధం పట్ల ప్రతికూల వైఖరిని కలిగి ఉన్నట్లయితే, మీరు అలా ఎందుకు జరుగుతుందో నిర్ణయించుకోవాలి. దేవుడు దేనినైనా సృష్టించి, అది మన వివాహ బంధంలో భాగం కావాలని చెపితే, మనం దానిని మంచిగా చూడాలి మరియు దానిని ఉత్తమ మార్గంలో ఎలా ఇవ్వాలో నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి. సంభాషణ లేదా ఏ ఇతర సాంగత్యం అవసరాలకు ప్రాముఖ్యత ఇచ్చినట్టే, అదే ప్రాముఖ్యతతో దీనిని పరిగణించాలి.

విచారకరంగా, అనేక మంది క్రైస్తవ దంపతులు వివాహం యొక్క ఈ రంగంలో సంతృప్తి చెందలేదు. మరియు దానిని ఎలా మెరుగుపరుచుకోవాలో తెలియదు. మీరు లైంగిక చర్య పట్ల లేదా మీ జీవిత భాగస్వామితో లైంగిక సంబంధం పట్ల ప్రతికూల వైఖరిని కలిగి ఉన్నట్లయితే, ఆలా ఏందుకు జరుగుతుందో నిర్ణయించుకోవాలి. దేవుడు మన కోసం తన చిత్తాన్ని వెల్లడి చేసినప్పుడు, అది మంచిదని మనం చూడాలి. పురుషులు మరియు మహిళలు లైంగిక చర్యలో ఇబ్బందిని ఎదుర్కొనే వైద్యపరమైన లేదా శారీరక కారణాలు ఉండవచ్చు. చాలా సందర్భాలలో, అజ్ఞానం, స్వార్థం లేదా పగ కారణం కావచ్చు. ఏదైనా వైవాహిక జీవితంలో, గర్భధారణలు, శస్త్రచికిత్సలు, తాత్కాలిక మరియు ప్రాణాంతక అనారోగ్యాలు, జీవిత గాయాలు మరియు మరిన్నింటి కారణంగా మనం ఈ రంగంలో మనల్ని మనం ఉపేక్షించుకోవాల్సిన సమయాలు ఉంటాయి. అయితే, సాధ్యమైనప్పుడల్లా, మనము మన లైంగిక సంబంధాన్ని సంతృప్తికరం చేసుకోవాలి.

భార్యగా, మీరు తరచుగా లైంగిక చర్యలో పాల్గొనడం లేక ఉపక్రమించడం వంటివి చేయకపోతే, ఎందుకు ఈ విధంగా అవుతుంది అని తెలుసుకుని మార్పు కోసం ప్రయత్నించాలి. స్త్రీలు శృంగారాన్ని కోరుకోకపోవడానికి లేదా ఉపక్రమించకపోవడానికి అత్యంత సాధారణ కారణం శారీరకమైనది కాదు, అయితే అది మానసిక సమస్య కావచ్చు. సాధారణంగా, లైంగిక సంపర్కం యొక్క తరచుదనం మరియు ప్రతిసారీ భావప్రాప్తి పొందవలసిన అవసరం, స్త్రీలకు మరియు పురుషులకు సమానంగా ఉండవు. పురుషులకు సాధారణంగా రెండింటిలోనూ ఎక్కువ తరచుదనం అవసరం. కాబట్టి లైంగిక సాన్నిహిత్యాన్ని నిర్ణయించే అంశం ఏ లైంగిక కోరిక? రెండూ కావు, ఎందుకంటే త్యాగం మరియు స్వయం ఉపేక్షణ సమతుల్యంగా మరియు పరస్పరం ప్రేమించే సంబంధాన్ని కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ వేర్వేరు సమయాలలో తప్పనిసరిగా పాటించాలి. క్రింది సమస్యలను పరిశీలించడం ద్వారా స్త్రీ తన భర్తతో లైంగిక సంబంధాన్ని ప్రభావితం చేసే సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది.

## మీ హృదయాన్ని పరిశీలించండి

1. ఒక దైవభక్తిగల భర్త పద్ధతిలో మిమ్మల్ని ఎలా ప్రేమించాలో మరియు ప్రాధాన్యత ఇవ్వాలో నేర్చుకోవడంలో మీ జీవిత భాగస్వామి ఆసక్తి చూపుతున్నారా? అవును / కాదు
2. ఆయన మీతో కఠినంగా మాట్లాడినప్పుడు, ఆయన విశ్వసనీయతతో బాధ్యత తీసుకుంటాడని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
3. ఆయన మిమ్మల్ని పోషించడం మరియు ఆదరించడం ఎలాగో నేర్చుకోవడానికి ఇష్టపడుతున్నాడని మరియు ఆసక్తిగా ఉన్నాడని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
4. ఆయన ఇంటిలో తన సమయానికి మరియు తన వైఖరికి ప్రాధాన్యత ఇచ్చే విధానం ద్వారా మీ కుటుంబం ఆయన గొప్ప భూసంబంధమైన ఆస్తిగా ఉంది అని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
5. పిల్లలను పెంచడంలో ప్రేమతో నాయకత్వం వహించడానికి ఆయన ఇష్టపడుతున్నాడని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
6. ఆయన పిల్లల పట్ల కోపం మరియు కఠినమైన క్రమశిక్షణను ఉపయోగించినప్పుడు ఆయన సాకులు చెపుతున్నాడని లేదా క్షమాపణ చెప్పడానికి ఇష్టపడడు అని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
7. కుటుంబాన్ని పోషించే బాధ్యతను ఆయన శ్రద్ధాపూర్వకంగా పరిగణిస్తున్నాడని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
8. మీరిద్దరు ఎలా, ఎంత తరచుగా లైంగిక చర్యలో పాల్గొనాలనే దానిపై ప్రేమతో చర్చించి, మీరిచ్చే సలహాలను స్వీకరించడానికి ఇష్టపడుతున్నాడని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
9. ఆయన మీ పట్ల ఆకర్షితుడయ్యాడని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు
10. ఆయన ఇంటిలో ఆత్మీయ నాయకత్వాన్ని చూపించాడని మీరు అనుకుంటున్నారా? అవును / కాదు

లైంగిక చర్య పట్ల మీ హృదయ వైఖిరిని ప్రభావితం చేసేవిగా మీకు ఉన్నటువంటి బాధలు మరియు గాయాలను ఈ ప్రశ్నలు పరిష్కరిస్తాయి. క్షమాపణ ద్వారా ఈ బాధలన్నీ నయం అవుతాయి. భార్యాభర్తలు క్షమాపణ అడగడానికి, దానిని ఇవ్వడానికి మరియు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, బైబిలు ప్రకారం ఒకరికొకరు ఎలా సంరక్షించుకోవాలో నేర్చుకున్నప్పుడు, ఇది బాధలను స్పష్టపరుస్తుంది మరియు సంబంధం యొక్క అన్ని రంగాలలో సమాధానాన్ని తెస్తుంది.

## పాపాత్మకమైన ప్రతిస్పందనలను పరిగణించండి

1. ప్రతీకారం తీర్చుకోవడానికి, ఆయనని బాధపెట్టడానికి లేదా ఆయనని నియంత్రించడానికి మీరు మీ భర్తతో లైంగిక చర్యను నిరాకరిస్తున్నారా? అవును / కాదు
2. లైంగిక చర్య పట్ల మీ దృక్పథాన్ని కలుషితం చేయడానికి మీరు లోక శక్తుల, చెడ్డ ఊహాచిత్రాన్ని అనుమతించారా? అవును / కాదు
3. మీ భర్త మీ శరీరాన్ని అనుభవించకుండా నిరోధించడానికి మీరు ప్రతికూల స్వీయ-చిత్రాన్ని అనుమతించారా? అవును / కాదు
4. మీ భర్తను, ఒక తండ్రిగా లేదా ఒక ఆత్మీయ నాయకుడిగా మీరు చూడాలనుకున్నదానికి అనుగుణంగా జీవించనందున మీరు ఆయన నుండి లైంగిక చర్యను నిలిపివేస్తున్నారా? అవును / కాదు
5. మీ భర్త మిమ్మల్ని లైంగికంగా ఎలా సంతోషపెట్టగలరో వ్యక్తపరచడంలో మీరు ఆయనతో సహకరించడానికి సిద్ధంగా ఉన్నారా మరియు ఆయనని ఎలా సంతోషపెట్టాలో తెలుసుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? అవును / కాదు
6. మీరు మీ భర్తతో సంబంధాన్ని మెరుగుపరచుకోవడం కంటే మీ భావోద్వేగ అవసరాలను తీర్చుకోవడానికి శృంగార సంబంధమైన నవలలు లేదా టీవీ కార్యక్రమాలను ఆశ్రయించారా? అవును / కాదు
7. లైంగిక చర్యను మెరుగుపరిచే ప్రయత్నాన్ని ఇంక విరమించుకున్నారా? అవును / కాదు

ఈ సమాధానాలలో ఏదైనా అవును అయితే, మీరు భావోద్వేగ మరియు శారీరక అవిశ్వాసంతో సమస్యలకు గురవుతారు. ఈ సమస్యలు భార్యాభర్తల మధ్య చిచ్చుపెడతాయి, ఫలితంగా సంతోషకరమైన సహజీవనం దేవుని చిత్తానికి మరియు వివాహ ప్రణాళికకు దూరంగా ఉంటుంది.

భర్తల కంటే భార్యలు భావప్రాప్తి లేకుండా వైవాహిక లైంగిక చర్యలో ఎక్కువగా పాల్గొంటారనేది వాస్తవం. తన భార్యకు తక్కువ లేదా ఎటువంటి ఆనందం లేకుండా లైంగికంగా పురుషుడు సంతోషించడం ఎందుకు అంగీకరించబడుతుంది? అయితే అది తిరగబడినప్పుడు, ఫలితం అసాధారణమైనది, నిషేధం లేదా ఆమోదయోగ్యం కాదని మీ ఎప్పుడైనా ఆలోచించారా? ఒక మంచి భార్య తనకు "కోరిక" లేనప్పుడు కూడా తన భర్తతో లైంగికంగా పాల్గొనడానికి సిద్ధంగా ఉండాలి, అయితే అదే విధంగా మంచి భర్త కూడా తాను భావప్రాప్తి పొందకుండానే తన భార్యను సంతోషపెట్టాలని కోరుకోవాలి. సాన్నిహిత్యం ఈ స్థాయి చేరుకోవడానికి ఒకరినొకరు ఎలా మెప్పించుకోవాలనే దాని గురించి బహిరంగంగా మరియు నిజాయితీతో కూడిన సంభాషణ అవసరం మరియు ఆనందం కోసం, బహుశా తైలాలు, నూనె, చేతులు, నోరు మరియు భంగిమలు మొదలగు నూతన పద్ధతులను పరస్పరం అన్వేషించడానికి సిద్ధంగా ఉండాలి.

అనుబంధం పి చూడండి: మీ వివాహంలో క్షమాపణను అర్థం చేసుకొనుటకు మరియు ఆచరించుటకు మీకు సహాయం చేయడానికి నమ్మకం మరియు క్షమాపణ. దేవుణ్ణి మరియు ఆయన మార్గాలను విశ్వసించండి మరియు ఆయన మీ విధేయతను నయం చేసి ఆశీర్వదించాలని ప్రార్థించండి.

## శారీరక సమస్యలు

పురుషులు మరియు స్త్రీల మధ్య శారీరక వ్యత్యాసాలు లైంగిక సంపర్కానికి సంబంధించి వైద్యపరమైన విషయాలను ప్రత్యేకంగా పరిగణనలోనికి తీసుకుంటాయి. కాథరిన్ ఓ'కానెల్, MD. మాట్లాడుతూ, "మూడింట రెండు వంతుల స్త్రీలకు, ఏదో ఒక సమయంలో సంభోగం బాధాకరంగా ఉంటుంది."సంభోగం సమయంలో మహిళలు ఎందుకు అసౌకర్యాన్ని అనుభవిస్తారో బాగా అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి, ఆమె మహిళల ఆరోగ్య సమస్యలపై విస్తృతమైన పరిశోధనలు చేసింది.

స్త్రీలు తరచుగా మౌనంగా బాధపడుతారని ఎందుకంటే వారు మాట్లాడటానికి చాలా సిగ్గుపడతారు లేదా ఎటువంటి నివారణ లేదని వారు భావిస్తారు అని డాక్టరు ఒకానెల్ వివరించారు. అయితే సంభోగం బాధిస్తే, ఎందుకు బాధిస్తుందో అర్థం చేసుకోవడం మరియు దానిని పరిష్కరించడం ముఖ్యం. ఆన్‌లైన్‌లో అందుబాటులో లేని కథనంలోని అత్యంత సాధారణ కారణాలను ఆమె గుర్తించింది. ఆమె ఆలోచనలు క్రింద పేరాలలో చెప్పబడ్డాయి.

## యోని సంబంధ తడిలేమి

కేవలం తగినంతగా మెత్తపరచకుండా ఉండడం సంభోగ సమయంలో నొప్పికి మొదటి కారణం. ముందస్తు అవయవాల స్పర్శకు శరీరంలో రెండు భాగాలు స్పందిస్తాయి. మొదటిది రక్తముతో కిక్కిరిసిన కణజాలములు, యోని గోడలను విస్తరింప జేసేలా యోనిలోనికి రక్తం వేగంగా ప్రవహించడం– దీనిని స్త్రీల సంబంధమైన అంగ స్థంభన అనవచ్చు. రెండవది మెత్తపరచబడడం, యోని ద్వారం చుట్టూ ఉన్న గ్రంథుల నుండి తేమను విడుదల చేయడం. ఈ రెండు చర్యలు సంభోగం కోసం సంసిద్ధతను సూచిస్తాయి, కాబట్టి అవి జరగడానికి ముందే ఉపక్రమించడం హాని కలిగించవచ్చు. ఆస్ట్రోగ్లైడ్ లేదా K-Y వంటి జారుడు పదార్థాలను ఉపయోగించడం వల్ల అసౌకర్యం నుండి ఉపశమనం పొందవచ్చు.

యాంటి హిస్టామైన్లు (అలెర్జీ లక్షణాల కోసం వాడే మందు), యోని తడి ఆరిపోవడానికి దారితీసే అనేక మందులలో ఒకటి. ఇతరులు మనోవ్యాకులతకు వాడే మందులు మరియు జనన నియంత్రణ మందులు కూడా ఇందులో ఉన్నాయి. అవసరమైతే మీ వైద్యునితో మాట్లాడండి. సంభాషించండి మరియు సంభోగానికి దారితీసే ముందస్తు అవయవాల స్పర్శ తమకు ఎలా సహాయపడగలదో ఒకరికొకరు భావ ప్రకటన చేయడానికి మరియు స్వీకరించడానికి సిద్ధంగా ఉండండి.

## వల్వోడినియా (యోని పెదవుల నొప్పి)

ఈ పదానికి ప్రాథమికంగా "యోని పెదవుల నొప్పి" అని అర్థం. 16 శాతం మంది స్త్రీలు ఈ పరిస్థితిని కలిగి ఉన్నారని డాక్టర్ ఓ'కానెల్ చెప్పారు, దీనికి గల కారణాన్ని వైద్యరంగం ఇప్పటికీ అర్థం చేసుకోలేదు. మహిళలు తరచుగా తమ యోని పెదవులలో మంట, కుట్టినట్టు ఉండడం, దురద, చిరాకు లేదా పచ్చిగా ఉందని వర్ణిస్తారు. కొన్నిసార్లు వారు కూర్చున్నప్పుడు లేదా నడుస్తున్నప్పుడు కూడా ఇది బాధిస్తుంది. స్త్రీ జననేంద్రియ నిపుణులు (మీ డాక్టర్ nva.org లో కనుగొనవచ్చు) లేదా మీ స్త్రీ జననేంద్రియ నిపుణినితో మాట్లాడాలని ఒకానెల్ సిఫార్సు చేసారు. సంబంధిత క్రీములు మరియు నోటి ద్వారా మందులు (మనో వ్యాకులత విరుగుడు మందులు సహా) కూడా సహాయపడతాయి.

## హెర్పెస్ (పొక్కులు)

దీనిని జననేంద్రియ పొక్కులు అని పిలిస్తారు. ఎర్రటి స్పష్టమైన పొక్కులుగా కనిపించే మొటిమల లాంటి గడ్డలను గమనించండి. ఈ విధంగా ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే, మీ జననేంద్రియ నిపుణుని సంప్రదించండి. హెర్పెస్ చిత్రాలను గూగుల్ లో చూడవద్దు, అది మిమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తుంది.

## యోనిలో ఈస్ట్ (బాక్టీరియా సంబంధిత) సంక్రమణ

సూక్ష్మ తెగులు యొక్క ఈ పెరుగుదల తరచుగా యోని క్రింది పెదవులను మరియు యోని ద్వారాన్ని, గర్భాశయాన్ని చికాకు పరుస్తుంది, ఎర్రబడినట్లుగా మరియు చాలా సున్నితంగా మారుస్తుంది, సంభోగ సమయంలో గరుకుగా ఉన్న అనుభూతి కలుగుతుందని కొందరు ఫిర్యాదు చేశారు. సున్నితత్వం, దురద మరియు చిక్కని యోని స్రావము దీని లక్షణాలు. మందుల ద్వారా యోని సూక్ష్మ తెగులు సంక్రమణ చికిత్స కొన్ని రోజుల నుండి ఒక వారం మధ్య దీని శుద్ధి చేస్తుంది. లైంగికంగా సంక్రమించే వ్యాధులు (యస్.టి.డి.లు) మరియు యోనిలో బాక్టీరియా సంబంధిత సంక్రమణ (బి.వి.) వంటి ఇతర సంక్రమణలు లేకుండా ఉండేలా మీ జననేంద్రియ నిపుణుని చూడండి.

## గర్భాశయ ముఖద్వార ఒత్తిడి

డాక్టర్ ఓ'కానెల్ మాట్లాడుతూ, 20 శాతం మంది స్త్రీలు ఒక తిరోగమన గర్భాశయాన్ని కలిగి ఉన్నారు, అంటే అవయవ చిగుళ్లు మూత్రాశయం వైపుకు బదులుగా తోక ఎముక వైపు తిరిగి ఉంటాయి. దీనివల్ల పురుషాంగం గర్భాశయ ముఖద్వారానికి వ్యతిరేకంగా రాపిడి చేస్తుంది. అయితే సంభోగ సమయంలో పురుషాంగం లోతుగా చొచ్చుకుపోయే భంగిమలలో స్త్రీలలో ప్రమాదం జరగవచ్చు. "మీ గర్భాశయం మీ కడుపులోనికి నెట్టివేస్తున్నట్లు అనిపిస్తే," వేరే భంగిమను ప్రయత్నించండి.

మీరు ప్రక్కగా పడుకోవడం లేదా పైనుండి సంభోగించడము వలన మీ జీవిత భాగస్వామి ఎంత లోతుగా మరియు త్వరగా సంభోగం చేసినా, దాని ఒత్తిడిని బాగా నియంత్రించవచ్చు.

### అండాశయ తిత్తి

నొప్పి ఒక వైపు మాత్రమే ఉంటే, అది అండాశయతిత్తి కావచ్చు. అండాశయాలు ప్రతి నెలా తిత్తులను తయారు చేస్తాయి. అభివృద్ధి చెందుతున్న అండం చుట్టూ ఒక చిన్న పొర ఏర్పడుతుంది మరియు అండోత్సర్గము సమయంలో దానిని విడుదల చేయడానికి పగిలిపోతుంది. అయితే తిత్తి సాధారణ రీతిలో త్వరగా తిరిగి కరగకపోతే, అది ద్రవం లేదా రక్తంతో ఉబ్బుతుంది మరియు ముఖ్యంగా రతి సమయంలో చాలా అసౌకర్యంగా ఉంటుంది. చాలా తిత్తులు కొన్ని వారాలు లేదా నెలలలోనే స్వయంగా కరిగిపోతాయి, అయితే అరుదైన సందర్భాలలో, నిరంతర తిత్తులకు శస్త్రచికిత్స అవసరం కావచ్చు. మీ అండాశయాలను తనిఖీ చేయడానికి అల్ట్రాసౌండ్ కోసం మీ డాక్టరుని అడగండి. ఇబుప్రోఫెన్ దీని నొప్పిని తగ్గించగలదు మరియు హార్మోన్ల జనన నియంత్రణ భవిష్యత్తులో తిత్తులను దూరం చేస్తుంది.

### యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (యు.టి.ఐ) (మూత్ర నాళ సంక్రమణ)

పొత్తికడుపు మధ్యలో నొప్పి ఎక్కువగా ఉంటే–ముఖ్యంగా మూత్రవిసర్జన సమయంలో మంటగా ఉన్న లేదా మీరు తరచుగా మూత్రవిసర్జన చేయాల్సి వస్తే– యాంటీబయాటిక్స్ కోసం మీ వైద్యుడిని చూడండి. (సీమ వాక్కాయ రసం దానిని నయం చేయదు.)

### ఎండోమెట్రియోసిస్ (గర్భాశయ లోపలి పొర)

ఇది గర్భాశయం యొక్క లోపలి పొర వలే కనిపించే మరియు పనిచేసే కణజాలం. అది గర్భాశయంలో కాకుండా. దానికి వెలుపల ఉన్న అండాశయాలు, ఫెలోపియన్ ట్యూబ్‌లు (అండాశయమ నుండి గర్భాశయమునకు వెళ్లే నాళ మార్గము) లేదా ఉదరం గోడపై కూడా పెరిగే పరిస్థితి. అసౌకర్య సంభోగమే కాకుండా, ఇది స్థిరమైన పెల్విక్ (వెన్నెముక చివరి భాగము) నొప్పి మరియు బాధాకరమైన ఋతుక్రమాన్ని కూడా కలిగిస్తుంది. దీనికి హార్మోన్ జనన నియంత్రణ ఉత్తమమైన చికిత్స.

### పెల్విక్ ఇన్ఫ్లమేటరీ డిసీజ్ (పి.ఐ.డి) (స్త్రీ పునరుత్పత్తి అవయవాల వాపు)

అసౌకర్యానికి మరొక సంభావ్య అపరాధి స్త్రీల పునరుత్పత్తి అవయవాల వాపు. ఇది సాధారణంగా క్లామిడియా లేదా గోనేరియా వంటి చికిత్స చేయని సంక్రమణం, గర్భాశయం మరియు అండాశయ నాళాలలోనికి ప్రయాణించడం వల్ల వస్తుంది. ఈ అధునాతన దశకు చేరుకునే వరకు, (లైంగిక సంక్రమణ వ్యాధులు), హెర్పెస్‌లను తప్పించి, దాదాపు ఎప్పుడూ వాటంతట అవే బాధాకరమైన సంభోగానికి కారణంగా ఉండదు. దీని యొక్క ఇతర లక్షణాలు కడుపు నొప్పి, జ్వరం మరియు దుర్వాసనతో కూడిన స్రావం కావచ్చు. వీలైనంత త్వరగా మీ వైద్యుడిని చూడండి. ఇది సాధారణంగా యాంటీబయాటిక్స్‌తో నయమవుతుంది, అయితే చికిత్స చేయకుండా విడిచి పెట్టినట్లయితే అది సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

### ఇంటర్‌స్టీషియల్ సిస్టిటిస్ (ఐ.సి) (మూత్రాశయ వాపు)

మూత్రాశయం యొక్క ఈ వాపు మూత్రవిసర్జన సమయంలో కుట్టినట్టు అనుభూతిని కలిగిస్తుంది మరియు తరచుగా, అత్యవసరంగా వెళ్ళవలసి ఉంటుంది. సారూప్య లక్షణాల కారణంగా ఇది తరచుగా దీర్ఘకాలిక (మూత్ర నాళ సంక్రమణ) అని తప్పుగా నిర్ధారణ చేయబడుతుంది. మీరు ప్రతి గంటకు మూత్ర విసర్జన చెయ్యవలసి వస్తుంటే మరియు రతి సమయంలో లేదా తరువాత నొప్పిగా ఉన్నట్లయితే, నిర్ధారణ కోసం మీ వైద్యుడిని చూడండి మరియు వాపు గురించి అడగండి.

### పెల్విక్ కాంజషన్ (ఉదరంలో రద్దీ)

ముందస్తు అవయవాల స్పర్శ మరియు ఉద్రేకం సమయంలో, రక్తం ఉదరంలోనికి ప్రవహిస్తుంది. సంభోగం తారువాత, రక్తం శరీరంలోని మిగిలిన భాగాలకు తిరిగి చేరేలా కండరాలు మరియు రక్త నాళాలు విశ్రాంతి తీసుకుంటాయి. అయితే కండరాలు సడలకపోతే, మరియు రక్తం చెదరకపోతే, అది నిస్తేజమైన నొప్పిని కలిగిస్తుంది. ఇది ప్రమాదకరమైనది కాదు,

అయితే ఇది అసౌకర్యంగా ఉంటుంది. ఉత్తమ నివారణ భావప్రాప్తి. అది అసౌకర్యాన్ని తగ్గించకపోతే, నొప్పికి చికిత్స చేయడానికి సంభోగానికి ముందు 600–800 మిల్లీగ్రాముల ఇబుప్రోఫెన్‌ను తీసుకోమని డాక్టర్ ఓ'కానెల్ సూచిస్తున్నారు.

## సాన్నిహిత్యం గురించి ఒక నిజాయితీ ప్రార్థన

ప్రభువా, నీవు లైంగికతను ఎందుకు సృష్టించారు అనే విషయంలో నిన్ను విశ్వసించడానికి నాకు సహాయం చేయండి. అది నిన్ను మహిమపరచుటకేగాని నన్ను హింసించడానికి లేదా వశం చేసుకోవడానికి కాదని నాకు తెలుసు. ఈ రంగంలో నా జీవిత భాగస్వామి చేసిన తప్పులను నేను క్షమించుటకు నాకు సహాయం చేయండి మరియు నీకు వ్యతిరేకంగా నేను చేసిన ప్రతిదానికీ క్షమాపణ అడగడానికి కృపను దయచేయండి. ఎంతో అనురాగంతో, దాక్షిణ్యముతో మరియు నిస్వార్థతతో మీరు రూపొందించినట్టి నా శరీరాన్ని ఎలా చూడాలో మరియు నా శరీరం నా స్వంతం కాదని, నా జీవిత భాగస్వామిని ఆశీర్వదించడానికి మరియు శారీరక సంతృప్తిని కలిగించడానికి బహుమతిగా ఇచ్చారని నాకు బోధించండి.

నా నగ్నత్వం దాచబడనిదిగా లేదా అవమానకరమైనదిగా ఉండకూడదు కాబట్టి నా శరీరం గురించి నా భయాలు మరియు ప్రత్యేకింపులను తొలగించండి. శారీరకంగా నాకు నచ్చిన వాటిని బహిరంగంగా పంచుకోవడానికి మరియు నా జీవిత భాగస్వామిని ఎలా సంతోషపెట్టాలో తెలుసుకోవడానికి నాకు సహాయం చేయండి. నీవు రూపించిన బహుమతిని చాలా తక్కువగా అంచనా వేసిన నా స్వార్థపూరిత ప్రయోజనాలను మరియు భయాలను తొలగించండి. ప్రభువా, మీరు చేసినది ఏదైనా మంచిదే, అందులో లైంగిక చర్య కూడా ఉంటుంది.

నీ నుండి వచ్చిన ఈ స్వచ్ఛమైన బహుమతిని కలుషితం చేసే స్వార్థపూరితమైన లేదా ఈ ఊహాప్రపంచం నుండి నా మనస్సును కాపాడండి. లైంగిక చర్య పట్ల నా హృదయం నిజంగా కృతజ్ఞతతో ఉండేలా చేయండి మరియు నీవు సృష్టించిన ఆనందాలను నేను అనుభవించడానికి ఇష్టపడేలా నన్ను తయారు చేయండి.

ప్రభువా, నా వివాహంలో లైంగిక సంతృప్తిని ఇచ్చిపుచ్చుకోగలిగే లైంగిక జీవిగా నన్ను సృష్టించారు, మరియు అందుకు నేను మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. దయచేసి ప్రభువా, నా జీవితంలోని అన్ని రంగాలలో మరియు మా వివాహంలో నీ స్వంత చిత్తాన్ని కలిగి ఉండండి. దేవా, లైంగికత కోసం వందనాలు. ఆమెన్.

# అనుబంధం P
# నమ్మకము మరియు క్షమాపణ

కీర్తన 139 దేవుడు మనలో ప్రతి ఒక్కరికి సన్నిహితంగా తెలుసని బోధిస్తుంది, మన క్రియలు మరియు ఆలోచనలు మనకు తెలియక ముందే అవి ఆయనకు తెలుసు. మీరు దేవునికి మీ హృదయాన్ని తెరవడానికి ముందు, యేసును ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించడం ద్వారా, మీరు ఆయన చెంతకు వస్తారని ఆయనకు తెలుసు. దేవుడు ఏ ఒక్కరూ నశించిపోవడానికి ఇష్టపడడు. అయినప్పటికీ, స్వేచ్ఛా సంకల్ప సాధన ద్వారా, ఆయన ప్రతి వ్యక్తికి తనను తిరస్కరించే స్వేచ్ఛను ఇచ్చాడు.

**మన గతం మరియు శ్రమలతో దేవుణ్ణి విశ్వసించడం**

> భూనివాసులందరు ఆయన దృష్టికి ఎన్నికకు రానివారు; ఆయన పరలోక సేన యెడలను భూనివాసుల యెడలను తన చిత్తము చొప్పున జరిగించువాడు, ఆయన చేయి పట్టుకొని నీవేమి చేయుచున్నావని ఆయనతో చెప్పుటకు ఎవడును సమర్థుడుకాడు. (దానియేలు 4:35)

> యెహోవా, నీవు నన్ను పరిశోధించి తెలిసికొని యున్నావు. నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును; నాకు తలంపు పుట్టక మునుపే నీవు నా మనస్సు గ్రహించుచున్నావు. నా నడకను నా పడకను నీవు పరిశీలన చేసియున్నావు, నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొని యున్నావు. యెహోవా, మాట నా నాలుకకు రాకమునుపే అది నీకు పూర్తిగా తెలిసియున్నది (కీర్తనలు 139:1–4).

**వాస్తవ | అంశం**

*సార్వభౌమత్వం* – సర్వోన్నతమైన శక్తిని కలిగి యుండడం, అపరిమితమైన జ్ఞానం, మరియు పరిపూర్ణమైన అధికారం.

దేవుడు ఆదాము మరియు హవ్వలను సృష్టించాడు మరియు ఆయన ఒకే ఒక పరిమితిని ఇచ్చాడు: మంచి మరియు చెడుల జ్ఞానం యొక్క చెట్టు ఫలమును తినవద్దు. అయితే వారు సాతాను చేత మోసగించబడి, అవిధేయతతో, ఆ చెట్టు ఫలాలను తినడానికి ఎంచుకున్నారు. ఇది సమస్త మానవాళికి పాప శాపాన్ని తెచ్చిపెట్టింది. ఆదాములో, దేవుడు మానవాళికి మంచిని ఎంచుకునే స్వేచ్ఛను ఇచ్చాడు, అయితే అతడు చెడు వైపు మళ్లాడు. కాబట్టి క్రీస్తు మీద విశ్వాసం ద్వారా ఇప్పుడు దేవుని పిల్లలుగా పునర్జన్మను ఎంచుకునే వారందరూ ఇప్పటికీ పడిపోయిన లోకములో నివసిస్తున్నారు మరియు వారి చుట్టూ ఉన్న చెడుచేత వారు తాకబడ్డారు. దేవుడు తన పిల్లలను అన్ని కష్టాలు మరియు చెడుల నుండి రక్షించినట్లయితే, మనుష్యులు సులభమైన జీవితానికి నిస్చయతను పొందడానికి మాత్రమే ఆయనను ఆశ్రయించటానికి ప్రేరేపించబడతారు. ఇదే వాదన యోబు జీవితానికి సంబంధించి దేవునికి మరియు సాతానుకు మధ్య పరలోకంలో చారిత్రాత్మక ప్రదర్శనను ప్రారంభించింది.

> అపవాది– యోబు ఊరకయే దేవునియందు భయభక్తులు కలవాడాయెనా? నీవు అతనికిని అతని యింటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివి గదా? నీవు అతని చేతి పనిని దీవించుచుండుట చేత అతని ఆస్తి దేశములో బహుగా విస్తరించియున్నది. అయినను నీవు ఇప్పుడు నీ చేయి చాపి అతనికి కలిగిన సమస్తమును మొత్తినయెడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచిపోవును
> (యోబు 1:9–11)

యోబు తన ఆస్తులను, అతని పిల్లలను, చివరకు అతని ఆరోగ్యాన్ని కోల్పోవడం ద్వారా అతని విశ్వాసాన్ని పరీక్షించడానికి దేవుడు సాతానును అనుమతించాడు. దేవుడు ప్రేమగల తండ్రి మరియు మన జీవితాలలోనికి చెడును తీసుకురాడు అయినప్పటికీ, ఆయన ఉద్దేశ్యం కోసం మరియు మన అంతిమ మేలు కోసం, ఆయన మనల్ని పరీక్షల ద్వారా తాకడానికి అనుమతిస్తాడు. యోబు తన బాధ అంతటా దేవుణ్ణి విశ్వసించడం కొనసాగించాడు, ఇది చివరికి అతని సృష్టికర్తతో లోతైన, మరింత సన్నిహిత సంబంధానికి దారితీసింది మరియు ఆశీర్వాదం యొక్క సంపూర్ణ పునరుద్ధరణకు దారితీసింది.

దేవుడు తనను బాధపెట్టడానికి ఎందుకు అనుమతిస్తున్నాడని యోబు ప్రశ్నించాడు. దేవుడు యోబు 2:3లో యోబును నీతిమంతునిగా ప్రకటించాడు, ఆ కారణంగా ఎందుకు అని అడిగాడు. అనేక అధ్యాయాలు, అతడు తన శ్రమలకు కారణం గురించి బాధపడ్డాడు. దేవుడు ఎన్నడూ సూటిగా సమాధానం చెప్పలేదు అయితే యోబు దృష్టిని సృష్టిలో ప్రదర్శించబడే ఆయన శక్తి మరియు మహిమ వైపు మళ్లించాడు. దేవుని గొప్పతనాన్ని లోతుగా అర్థం చేసుకోవడం ద్వారా యోబు అన్వేషణ చివరికి సంతృప్తి చెందింది. యోబు లాగానే, మనం శ్రమలు ఎదుర్కొన్నప్పుడు, మనము వివరణ కోసం చూస్తాము. అలాగే మన వివాహాలు మరియు శ్రమలు చాలా ఎక్కువగా కనిపిస్తాయి. యోబు నుండి మనం నేర్చుకోగల అనేక పాఠాలలో ఒకటి, ఎందుకు అనేది తప్పు ప్రశ్న. బదులుగా మనం దేవుణ్ణి ఏమి అడగాలి?

### మీరు నాకు ఏమి బోధించడానికి ప్రయత్నిస్తున్నారు?

ఈ శ్రమల కాలంలో నా పట్ల నీ చిత్తం ఏమిటి?

> దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు, ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు –నేను దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులు కొల్పబడినవాడై శోధింపబడును (యాకోబు 1:13–14).

> అప్పుడు యోబు యెహోవాతో ఈలాగు ప్రత్యుత్తరమిచ్చెను –
> నీవు సమస్తక్రియలను చేయగలవనియు నీవు ఉద్దేశించినది ఏదియు
> నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని. వినికిడిచేత నిన్ను
> గూర్చిన వార్త నేను వింటిని అయితే ఇప్పుడు నేను
> కన్నులార నిన్ను చూచుచున్నాను (యోబు 42:1–2,5).

మీ జీవితంలో ఏదైనా భాగం దేవుని శక్తికి, జ్ఞానానికి లేదా అధికారానికి అతీతంగా ఉందా? ఎందుకు లేదా ఎందుకు కాదు?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

మీ జీవితంలో ఎలాంటి పరిస్థితిని మీరు ఎదుర్కొంటారని దేవునికి ముందుగా తెలియదు?

______________________________________________

> మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తి కలుగజేయవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయస స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయము చొప్పున సమస్త కార్యములను జరిగించుచున్నాడు (ఎఫెసీ 1:11).

______________________________________________

______________________________________________

______________________________________________

నిరాశలు, ఇబ్బందులు, శ్రమలు మరియు పరీక్షలకు మీరు ఏవిధంగా స్పందించాలి?

మనం పుట్టకముందే జరిగేదంతా దేవునికి తెలిస్తే, ఆయన ముందస్తు జ్ఞానం ద్వారా, మనకు ఇచ్చిన జీవితాన్ని జీవించడానికి ఆయన కృప ద్వారా మనం ముందుగా నిర్ణయించబడ్డాము. దేవుడు మనల్ని తాకకుండా శ్రమలు లేదా చెడును ఉంచడు, లేదా మన చెడు ఎంపికలను నిరోధించడు, అయితే తనకు కట్టుబడి ఉన్నవారి జీవితంలో మంచి కోసం పని చేస్తానని వాగ్దానం చేస్తాడు.

> దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునను విధముగా, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను (రోమా 8:28–29).

మిమ్మల్ని నిరుత్సాహపరిచిన తల్లిదండ్రులు, మిమ్మల్ని విడిచిపెట్టిన జీవిత భాగస్వామి, మిమ్మల్ని విఫలముచేసిన స్నేహితులు లేదా ప్రియమైన వ్యక్తిని చంపిన త్రాగుబోతు దొంగపట్ల మీరు ద్వేషాన్ని కలిగి ఉండడాన్ని ఎంచుకోవచ్చు. లేదా సార్వభౌమాధికారం గల దేవుని మీద మన విశ్వాసాన్ని ఉంచవచ్చు.

మనము క్రీస్తు వద్దకు వచ్చినప్పుడు, మన శాశ్వతమైన విధితో దేవుణ్ణి విశ్వసిస్తాము. మన గత మరియు ప్రస్తుత పరిస్థితులతో కూడా మనం ఆయనను విశ్వసించాలి. క్రీస్తు మన శ్రమలలో మరియు వాటి ద్వారా మనలను ఓదార్చి, బలపరచగలడు మరియు చెడు నుండి మంచిని తీసుకురాగలడు. మన విశ్వాసం మరియు విధేయత ద్వారా మాత్రమే దేవుడు మనకు సమాధానమును ఇవ్వగలడు మరియు మన ప్రభువైన యేసు క్రీస్తుకు స్తుతి, ఘనత మరియు మహిమను తీసుకురాగలడు.

ఈ వచనాల అర్థం ఏమిటో మరియు మీ వ్యక్తిగత పరిస్థితులకు వాటిని ఏవిధంగా అన్వయించవచ్చో వివరించండి.

> ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరమునుబట్టి నానావిధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది. నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును (1 పేతురు 1:6–7).

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## మన శోధనలు మరియు శ్రమలు

శోధనలు మరియు శ్రమలు క్రైస్తవ జీవితంలో భాగమని దేవుని వాక్యం బోధిస్తుంది.

> నాయందు మీకు సమాధానము కలుగు విధముగా ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాననెను (యోహాను 16:33).

మనం సమాధానమును కలిగి ఉండగలమని మరియు ఆయన లోకాన్ని జయించాడని యేసు చెపుతున్నాడు, అయితే శోధనల మధ్య మనం ఇలా అడుగుతాము, "ఎందుకు? దేవుని ఉద్దేశ్యం ఏమిటి?" శుద్ధి చేసేవాడు ముడి బంగారాన్ని మూసలో ఉంచి, మస్టును (మలినాన్ని) మీదకి తీసుకురావడానికి వేడిని ఇచ్చినట్లే, దేవుడు తన ప్రియమైన పిల్లలను శ్రమల మూసలో శుద్ధి చేసి, మన విమోచకుడైన యేసు క్రీస్తు రూపంలోనికి మార్చడానికి అనుమతిస్తాడు.

> వెండిని శోధించి నిర్మలము చేయువాడైన విధముగా కూర్చునియుండును. లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు చేయున విధముగా వెండి బంగారములను నిర్మలము చేయురీతిని ఆయన వారిని నిర్మలులను చేయును (మలాకీ 3:3).

దేవుని మంచితనం మరియు ఉద్దేశం మీద మనల్ని మనం విశ్వసిస్తే, మన హృదయాలు యేసు క్రీస్తు ప్రేమ, నిరీక్షణ మరియు విశ్వాసంతో నిండిపోతాయి. యేసు క్రీస్తు నీతి మనలో పని చేయడాన్ని ఇతరులు చూస్తారు.

రోమా 8:28-29 జ్ఞాపకం చేసుకోండి. కొన్ని విషయాలు మంచి కోసం కలిసి జరుగుతాయి అని దేవుడు చెప్పడు, అయితే సమస్తమూ . ప్రధానమైనది విశ్వాసం. మనం దేవుని వాగ్దానాలను విశ్వసించి, మన శోధనలు మరియు శ్రమలలో ఆయనను విశ్వసిస్తే, మనం విజయం సాధిస్తాము మరియు దేవుడు మహిమపరచబడతాడు.

ఈ వచన భాగంలో, "దేవుణ్ణి ప్రేమించేవారికి" అనేది యేసును ప్రభువుగా మరియు రక్షకునిగా స్వీకరించిన వారిని సూచిస్తుంది, ఈ జీవితంలో దేవుని ఉద్దేశ్యం పాపం యొక్క శక్తి నుండి మనలను విడిపించడమే అనే అవగాహనను కలిగి ఉంటుంది, ఇది పాపం యొక్క శక్తి నుండి మనలను విడిపించడమే. చెడు కంటే నీతిని ఎన్నుకోగలడు, దేవునికి మహిమ.

> మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తునుగూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనుపరచుచు ఆయనయందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము (2 కొరింథీ 2:14).

మీరు మీ జీవితంలోని శ్రమలు మరియు సవాళ్లతో దేవుణ్ణి విశ్వసించడానికి సిద్ధంగా ఉన్నారా? అవును / కాదు

ఈ శ్రమల ద్వారా మీ జీవితాన్ని మార్చడానికి దేవుణ్ణి అనుమతించడానికి మీరు సిద్ధంగా ఉన్నారా? అవును / కాదు

మీ జీవితంలో ఈ శ్రమలు మరియు శోధనలు ద్వారా మీరు పని చేస్తున్నప్పుడు మీరు దేవుణ్ణి విశ్వసించడానికి సిద్ధంగా ఉన్నారా? అవును / కాదు

> దేవుడు మీ నుండి చీకటిని తొలగించలేని సమయాలు ఉన్నాయి, అయితే ఆయనను విశ్వసించండి అని యేసు చెప్పడు. దేవుడు దయలేని స్నేహితుడిలా కనిపిస్తాడు, అయితే ఆయన అలా కాదు, ఆయన అసహజ తండ్రిలా కనిపిస్తాడు, అయితే ఆయన కాదు. ఆయన అన్యాయమైన న్యాయమూర్తిలా కనిపిస్తాడు, అయితే ఆయన కాదు. అన్ని విషయాల వెనుక దేవుని మనస్సు యొక్క తలంపులో బలంగా మరియు ఎదుగుతూ ఉండండి. దేవుని చిత్తం వెనుక ఉంటే తప్ప ఏదైనా నిర్దిష్టంగా ఏమీ జరగదు, కాబట్టి మీరు ఆయన మీద సంపూర్ణ విశ్వాసంతో విశ్రాంతి తీసుకోవచ్చు. - ఓస్వాల్డ్ ఛాంబర్స్, మై అట్మోస్ట్ ఫర్ హిజ్ హైయెస్ట్

## క్షమించకపోవడం యొక్క ఖరీదు

రుణమాఫీ చేసినప్పుడు, చెల్లించే హక్కు ఇచ్చివేయబడుతుంది. క్షమించడం అనే పదానికి అక్షరార్థంగా "విడచిపెట్టడం" అని అర్థం. ఎవరైనా నన్ను గాయపరిచినట్లయితే మరియు నేను వారిని క్షమించినట్లయితే, కోపంగా మరియు పగతో ఉండడానికి నేను స్వేచ్ఛను విడిచివేస్తాను. ఇది భావోద్వేగ మరియు మానసిక సమస్యలకు దారితీసే అనేక బలమైన కోటలను విచ్ఛిన్నం చేస్తుంది. ఒకరిని క్షమించడం అంటే మన శ్రమలను దేవునికి ఇవ్వడం, వాటిని ఆయన మన నుండి తీసివేయనియ్యడం. ఈ విధంగా మనం కలిగి ఉన్న ఏవైనా కోపంతో కూడిన ఆలోచనలను వదిలివేస్తాము మరియు ప్రతీకార చర్యలను తొలగిస్తాము.

దేవుడు మనలను క్షమిస్తూ ఉన్నప్పుడు, మనం చేసిన తప్పిదానికి క్షమాపణ ఇస్తాం. దేవుడు మనలను క్షమించిన విధముగా మనం ఇతరులను క్షమించమని ఆజ్ఞాపించాడు. క్షమాపణ అనే పదం లాటిన్, పెర్డోనారే నుండి వచ్చింది, దీని అర్థం "స్వేచ్ఛగా మంజూరు చేయడం". నిజమైన క్షమాపణ అనర్హమైనది, అర్హత లేనిది మరియు ఉచితం. ఏది న్యాయమో లేదా నిష్పక్షపాతమైనదో నిర్ణయించుకోవడం మన స్థానం కాదు-మనం క్షమించమని పిలువబడతాము. గ్రంథంలో, మరచి పోవడమంటే "ఒకరి శక్తి నుండి వదలడం" అని అర్థం.

మనము క్షమాపణ ఇవ్వడానికి నిరాకరించినప్పుడు, చెల్లించాల్సిన మూల్యం ఉంటుంది. క్షమించకపోవడం, మరొక వ్యక్తి మనకు అన్యాయం చేశాడని మనం విశ్వసించినప్పుడు నేరాలను వదులుకోవడానికి ఇష్టపడకపోవడం ప్రతికూల భావోద్వేగ స్థితికి దారితీస్తుంది. అత్యంత సాధారణమైనది ఆగ్రహం, అంటే "మళ్లీ అనుభూతి చెందడం". పగ గత శ్రమలను అంటిపెట్టుకుని ఉంటుంది, వాటిని పదే పదే తిరిగి జీవింపచేస్తుంది. పొట్టును తీయడం వంటి ఆగ్రహం మన మానసిక గాయాలను స్వస్థత చేయకుండా నిషేధిస్తుంది.

> మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు, చేదైన వేరు ఏదైనను మొలిచి కలవరపరచుటవలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు జాగ్రత్తగా చూచుకొనుడి. (హెబ్రీయులకు 12:15)

చేదు అనేది మానవ హృదయంలో ఒక లోతైన వేరు వంటిది, అది వృద్ధి చెందుతుంది మరియు ఫలాలను ఇస్తుంది. అయితే, ఈ చేదు పండు ఇతరులను పోషించే బదులు, మనల్ని మరియు ఇతరులను అపవిత్రం చేస్తుంది.

అనేక మందివ్యక్తులు క్షమాపణ, పగ లేదా చేదును కలిగి ఉండడాన్ని తక్షణమే అంగీకరించరు, ఎందుకంటే వారు గాయపడిన తరువాత తార్కిక భావోద్వేగ ప్రతిస్పందనగా మాత్రమే గుర్తిస్తారు. వారు తమ పరిస్థితిని సమర్థవంతంగా చూస్తారు మరియు వారి ఫిర్యాదులను వినడానికి లేదా వారితో సానుభూతి చూపడానికి ఇతరులను కోరుకుంటారు. ఒక వ్యక్తి జీవితంలో వారి హృదయంలో పగ అనే చేదు చెట్టు పెరుగుతోందనడానికి కాదనలేని సాక్ష్యాలు ఉంటాయని ఎఫెసీయులు బోధిస్తున్నారు.

> సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. (ఎఫెసీయులకు 4:31)

**వీటిలో ఏవైనా మీ జీవితంలో సాధారణమా?**

- అహంకారం
- స్వనీతి
- స్వీయ జాలి
- భావోద్వేగ ఆటంకాలు
- ఆందోళన, ఉద్రిక్తత లేదా ఒత్తిడి
- ఆరోగ్య సమస్యలు
- ఆహార విషయంలో అవకతవకలు
- ఆత్మవిశ్వాసం యొక్క అనారోగ్య భావన
- సంబంధాల మీద నమ్మకం లేకపోవడం
- వివాహంలో సాన్నిహిత్యం లేకపోవడం
- లైంగికంగా సరిగా ఉండకపోవడం
- ఇతరుల మీద తీర్పు చెప్పడం లేదా విమర్శించడం
- అతి సున్నితమైన మరియు సులభంగా మనస్తాపం చెందడము
- సమాధానం లేదా ఆనందం లేకపోవడం
- యేసు నుండి దూరం అవుతున్నట్లు అనిపించడం
- భర్తగా నడిపించడానికి భయపడడం
- భార్యగా అనుసరించడానికి భయపడడం

**వాస్తవ అంశం**

*ఉగ్రత* – ప్రతీకారం తీర్చుకోవాలనే బలమైన, ప్రతీకార కోపం లేదా ఆగ్రహం.
*కోపం* – చిరాకు మరియు జీవిత సవాళ్లకు నిరాశతో ప్రతిస్పందించడం ద్వారా గుర్తించబడిన మానసిక స్థితి.
*చెడుగా మాట్లాడటం* – అనుచితమైన మాటలు, ఒకరిపై మాటలతో దుర్భాషలాడడం, గొడవ, అపవాదు, చెడు నివేదికల ద్వారా ఒకరి ప్రతిష్టను దెబ్బతీయడం, తిట్టడం, అవమానించడం, పరువు తీయడం.
*దుర్బుద్ధి* – ద్వేషపూరిత భావాలు మనం మన హృదయాలలో పెంచుకుంటాము. మరొకరు బాధపడటం చూడాలని లేదా ఆ వ్యక్తి నుండి మనల్ని మనం వేరు చేసుకోవాలని కోరిక, సమాధాన పరచబడడం కోసం పని చేయకూడదనుకోవడం

**ఎందుకు క్షమించాలి?**

క్షమించకపోవడం వల్ల కలిగే మానసిక మరియు సామాజిక వినాశనంతో పాటు, క్షమించడానికి మనము రుణపడి ఉంటాము.

**దానిని దేవుడు ఆజ్ఞాపిస్తున్నాడు**

దేవునికి విధేయత ఐచ్ఛికం కాదు. ఆయన ఆజ్ఞలను మనం ఎప్పుడు పాటించాలో మరియు ఎప్పుడు పాటించకూడదో నిర్ణయించుకోవడం ఫలించని, అసమర్థమైన మరియు ఆత్మీయముగా బంజరు జీవితానికి దారి తీస్తుంది.

> మీరైతే ఎట్టి వారిని గూర్చియైనను నిరాశ చేసికొనక మీ శత్రువులను ప్రేమించుడి, మేలుచేయుడి, అప్పు ఇయ్యుడి. అప్పుడు మీ ఫలము గొప్పదైయుండును, మీరు సర్వోన్నతుని కుమారులైయుందురు. ఆయన, కృతజ్ఞత లేనివారి యెడలను దుష్టుల యెడలను ఉపకారియై యున్నాడు. కాబట్టి మీ తండ్రి కనికరము గలవాడై యున్నట్టు మీరును కని కరముగలవారై యుండుడి (లూకా 6:35–36).

> మీకు ఒకని మీద విరోధమేమైనను కలిగియున్నయెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. (మార్కు 11:25)

## క్షమించడంలో, మనము యేసు యొక్క ప్రతిరూపాన్ని కలిగి ఉంటాము

క్రైస్తవులుగా, క్రీస్తు పేరును కోల్పోయిన లోకానికి తీసుకువెళ్లడానికి మనం పిలువబడ్డాము. క్రైస్తవుడు అనే పదానికి "చిన్న క్రీస్తు" అని అర్థం. క్రీస్తు క్షమాపణను ప్రదర్శించాడు, ఈ భూమి మీదకి వచ్చాడు, దోషులకు క్షమాపణను స్థాపించడానికి మరణించాడు మరియు క్షమాపణ ప్రకటించడానికి సంఘమును నియమించాడు. ఆయన ప్రతిరూపాన్ని ధరించాలంటే ఆయన మనల్ని క్షమించిన విధముగా మనం ఇతరులను క్షమించడానికి సిద్ధంగా ఉండాలి.

> యేసు – "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని" చెప్పెను. (లూకా 23:34)

> ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచు కొన బద్ధుడైయున్నాడు (1 యోహాను 2:6).

## క్షమాపణ బాధను, నిందలు మరియు బలమైన కోటల చక్రాన్ని విచ్ఛిన్నం చేస్తుంది

క్షమాపణ బాధించే వ్యక్తికి స్వస్థత చేకూరుస్తుంది మరియు చేదు విషానికి విరుగుడుగా పనిచేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, ఇది నిందలు మరియు న్యాయం యొక్క అన్ని సమస్యలను పరిష్కరించదు అయితే తరచుగా వాటిని పూర్తిగా విస్మరిస్తుంది. బాధ మరియు పగ దేవునికి మిగిలిపోతుంది, అయితే విధేయతతో క్షమాపణను అందించడం స్వేచ్ఛను తెస్తుంది మరియు సంబంధాన్ని తిరిగి ప్రారంభించేలా చేస్తుంది.

ఈ సత్యం ఆదికాండము 37-45లో కనుగొనబడిన యోసేపు జీవితంలో ప్రదర్శించబడింది. తన సోదరులచే ద్రోహం చేయబడి, బానిసత్వానికి అమ్మబడ్డాడు, అతడు తన జీవితంలో చేదు వేరును పట్టుకోవడానికి నిరాకరించాడు. విడిపోయిన సంవత్సరాల తరువాత, కుటుంబం తిరిగి కలిసినప్పుడు, యోసేపు క్షమాపణ ద్వారా తన జీవితంలో దేవుడు చేసిన స్వస్థత కార్యమును తన కుమారుల పేర్లతో నిరూపించాడు.

అప్పుడు యోసేపు – దేవుడు నా సమస్త బాధను నా తండ్రియింటి వారినందరిని నేను మరచిపోవున విధముగా చేసెనని చెప్పి తన జ్యేష్ఠకుమారునికి మనష్షే అనగా, మరచుట. అను పేరు పెట్టెను. తరువాత అతడు – నాకు బాధ కలిగిన దేశమందు దేవుడు నన్ను అభివృద్ధి పొందించెనని చెప్పి, రెండవవానికి ఎఫ్రాయిము అభివృద్ధి లేక, ఫలము. అను పేరు పెట్టెను. (ఆది 41:51-52).

ఈ వచన భాగంలో, మర్చిపోవడం అంటే గుర్తుంచుకోవడం మానేయడం కాదు. దీని అర్థం "వదిలివేయడం," లేదా బాధలు ప్రస్తుత జీవితాన్ని నియంత్రించనివ్వడం మానేయడం. యోసేపు ఫలవంతం అనేది దేవుని సార్వభౌమాధికారం మీద నమ్మకం ఉంచడం మరియు ఇతరులను క్షమించడం వంటివాటికి నేరుగా సంబంధించినది. తన బాధను మళ్లీ మళ్లీ అనుభూతి చెందడం (ఆగ్రహం) గుణించకుండా, యోసేపు తన జీవితంలోని అన్ని సంఘటనల పర్యవేక్షకుడిగా దేవుణ్ణి విశ్వసించడాన్ని ఎంచుకున్నాడు.

క్షమించకపోవడం గతంలో మనల్ని బంధిస్తుంది మరియు ఫలవంతమైన జీవితానికి పనిచేసేశక్తి అంతటిని మూసివేస్తుంది.

యోసేపు ఐగుప్తులో గడిపిన సంవత్సరాలలో , తన స్వంత సహోదరులచే పగిలిన హృదయాన్ని స్వస్థపరచడానికి దేవుణ్ణి అనుమతించాడు. తరువాత, అవకాశం లభించినప్పుడు, అతడు తన సహోదరులకు ప్రేమ, క్షమాపణ మరియు కృపతో కూడిన చర్యల ద్వారా తన స్వస్థతను ప్రదర్శించాడు.

> అయినను నేనిక్కడికి వచ్చు విధముగా మీరు నన్ను అమ్మివేసినందుకు దుఃఖపడకుడి, అది మీకు సంతాపము పుట్టింపనియ్యకుడి. ప్రాణరక్షణ కోసము దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను. ... మరియు గొప్ప విడుదల ద్వారా మిమ్మల్ని సజీవంగా ఉంచుటకు .... అతడు తన సహోదరులందరిని ముద్దు పెట్టుకొని వారిమీదపడి యేడ్చిన తరువాత అతని సహోదరులు అతనితో మాటలాడిరి (ఆది 45:5,6,15).

నిందలు వేయలేదు మరియు వివరణ కోరలేదు, కరుణ మరియు క్షమాపణ యొక్క స్వరం మాత్రమే. యోసేపు మరియు అతని సహోదరులు తిరిగి కలుసుకోవడానికి మరియు కొత్త సంబంధాన్ని ప్రారంభించడానికి మార్గం సుగమం చేయబడింది.

## క్షమాపణ నేరస్థుడిలోని అపరాధ భావన పట్టును సడలిస్తుంది.

> క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారముద్వారా అత్యధికమైన తన కృపామహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచు నిమిత్తము... (ఎఫెసీ 2:6).

క్షమాపణ ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛను తెస్తుంది. దేవుడు యోసేపును విడిపించాడు, అయితే యోసేపు వారిని క్షమించకపోతే అతని సహోదరులు తమ దుఃఖాన్ని సమాధికి తీసుకొని వెళ్ళే వారు. క్రీస్తులో దేవుడు మనలను క్షమించినందున మనం క్షమిస్తాము. అదే క్షమాపణ, అది అనర్హమైనది మరియు పొందలేనిది, మనం ఇతరులకు రుణపడి ఉంటాము. ఇది అపరాధం అని మనకు తెలిసిన అణచివేత భారాన్ని ఉపశమనం చేస్తుంది.

యేసు పాపులకు దయ మరియు క్షమాపణను అందించకపోతే, మనమందరం అపరాధ భావనలో ఎప్పటికీ కలిగి యుండేవారం. ఆయన మన వైపుకు మొదటి కదలికను చేసాడు, అది మనం ఆయనతో సమాధాన పడడాన్ని సాధ్యం చేసింది.

## సమాధానపరచబడడం

సమాధానపరచబడడం అనేది శత్రుత్వాన్ని తొలగించడం, వైరం యొక్క పరిష్కారం. పునరుద్దరించబడుతున్న పక్షాలు గతంలో ఒకదానికొకటి శత్రుత్వం లేదా వేరుగా ఉన్నాయని ఇది సూచిస్తుంది. ఏదైనా విజయవంతమైన సమాధానము కోపం మరియు అలజడి కంటే దయ మరియు సమాధానంతో కూడి ఉంటుంది.

**వాస్తవ అంశం**

సమాధానపరచబడడం – సరియైన సంబంధాన్ని పునరుద్ధరించడం, స్థిరపరచడం లేదా వ్యత్యాసాలను పరిష్కరించడం

> సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి (ఎఫెసీ 4:31–32).

సమాధాన పరచబడడం అనేది మన జీవితాలలో కుటుంబ సభ్యులు మరియు ఇతర విశ్వాసుల కోసం వెదకాలి. మన తక్షణ కుటుంబ అమరిక వెలుపల ఉన్న మన అన్ని సంబంధాలలో, గౌరవప్రదమైన సరిహద్దులు మరియు ఆరోగ్యకరమైన సంబంధాన్ని కొనసాగించడం ముఖ్యమైనవి.

అయితే మానసికంగా లేదా శారీరకంగా దుర్వినియోగం చేసే తల్లిదండ్రులు లేదా మాజీ జీవిత భాగస్వామి లేదా మిమ్మల్ని లేదా ప్రియమైన వారిని బాధపెట్టే యాదృచ్ఛిక వ్యక్తి (అత్యాచారం చేసేవాడు, త్రాగుబోతు గాయపరిచే వ్యక్తి) వంటి సమాధానము అవసరం లేని, సాధ్యం కాని లేదా అవసరం లేని కొన్ని సందర్భాలు లేదా పరిస్థితులు ఉన్నాయి. లేదా ప్రియమైన వ్యక్తిని చంపిన, మిమ్మల్ని మాటలతో బాధపెట్టిన పాత ఉపాధ్యాయుడు లేదా శిక్షకుడు మొదలగువారు).

అన్ని చేదులను విడిచిపెట్టి, దయతో, సున్నిత హృదయంతో మరియు క్షమించమని లేఖనం మనకు నిర్దేశిస్తుంది.

మనం చేదును ఏవిధంగా దూరంగా ఉంచాలి?

____________________________________________

____________________________________________

____________________________________________

మనం బాధపెట్టిన వారితో ఏ విధంగా సమాధానపడాలి?

మనం ఇతరులకు కలిగించిన బాధను ఏ విధంగా బాగుచేయాలి?

మనల్ని బాధపెట్టిన వ్యక్తిని ఏ విధంగా క్షమించాలి?

చేసిన ఒక తప్పు గురించి మన స్వంత భావాలను ఏ విధంగా మార్చుకోవచ్చు?

**నీవు క్షమించబడవలసిన యెడల**

చిత్తం యొక్క చర్యగా, మీరు నాలుగు పనులు చేయాలి.

